ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

19-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 169, పేజీలు : 10+4 వెల : 6.50


## కుమారుడి ఫీజు కోసం తల్లి ఆత్మహత్య

5లో

## కేరళ మాజీ సీఎం ఊమెన్ చాందీ కన్నుమూత

26 పార్టీలతో సమైక్య కూటమి ఆవిర్భావం

పలువురు సిఎంలు, పార్టీ అధినేతలు సహా బెంగళూరు సమావేశానికి 50 మంది ప్రతినిధులు హాజరు

తదుపరి భేటీ ముంబయిలో..

వచ్చే సమావేశంలో ప్రధాని అభ్యర్థి ప్రకటన?

# విరిసిన 'ఇండియా'

11 మందితో సమన్వయ కమిటీ ఏర్పాటు

'ఇండియా'కు ఎప్పుడూ విజయమే: రాహుల్

ఎన్‌డిఎ ఇండియాను సవాల్ చేయగలదా?: మమత

విపక్షాలను చూసి బెదురుతున్న మోడీ: ఖర్గే




**బెంగళూరు, జులై 18:** సార్వత్రిక ఎన్నికల్లో బీజెపికి గుణపాఠం చెప్పేందుకు ఏకంకావాలని పిలుపునిస్తూ బెంగళూరులో సమావేశం అయిన విపక్ష కూటమికి ఇండియా అన్న పేరును ఖరారుచేసారు. భారతజాతీయప్రజాస్వామ్య సమ్మిళిత కూటమి (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూసివ్ అలయెన్స్) అన్న పేరు వచ్చే విధంగా ఇండియా అన్న పేరును ఖరారుచేయడంతో ఇపుడు కూటమికి మరింత ఉత్తేజం వచ్చినట్లయింది. మొత్తం 26 పార్టీలకు చెందిన ≫2

**లోక్‌సభ ఎన్నికలకు అధికార, విపక్ష కూటములు శంఖారావం చేశాయి. 26 పార్టీలు ఒకచోట చేరి 'ఇండియా'గా ఏర్పడ్డాయి. అదే సమయంలో ఎన్డీయేలోకి జనసేన, అజిత్ ఎన్సీపి, షిండే శివసేనవంటి పార్టీలు చేరడంతో అధికార కూటమి మరింత బలపడింది. బిజెపి నాయకత్వంలో ఎన్డీయేను అధికారం నుంచి తొలగించాలన్నదే 'ఇండియా' లక్ష్యం కాగా, నిరంతరం దేశాభివృద్ధే తమ లక్ష్యమంటూ ప్రధాని మోడీ ఎన్డీయే సమావేశంలో ప్రకటించారు. అధికార కూటమికి దీటుగా విపక్ష కూటమి ఏర్పడడంతో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోరు హోరాహోరీగా సాగే అవకాశం ఉంది.**

కుట్రలతో వచ్చిన కూటములన్నీ కాలగర్భంలో కలిసాయి

2024లో ఎన్డీఏ ఓటుబ్యాంకు 50%పైగా ఉండాలన్నదే లక్ష్యంగా కదలాలి

దేశాభివృద్ధి ఏకైక అజెండా

# మెరిసిన ఎన్‌డిఎ

అవినీతి, కుటుంబ పాలన, బంధుప్రీతి విపక్షాల లక్ష్యం

కూటమిలోకి జనసేన, షిండే సేన, అజిత్ ఎన్సీపిలు కూడా..

పేదరికాన్ని పారద్రోలాలంటే ఎన్డీయేకు మాత్రమే సాధ్యం

ఎన్డీయే కూటమి పక్షాల సమావేశంలో ప్రధాని మోడీ

దాదాపు 38 పార్టీలు హాజరు

**న్యూఢిల్లీ,జులై 18:** ప్రతికూల దృక్పథాలతో ఏర్పడిన కూటములు భారత చరిత్రలో మనుగడ సాధించిన దాఖలాలు ఎక్కడా లేవని ప్రధాని నరేంద్రమోడీపేర్కొన్నారు. ఇలాంటిప్రతికూల ఆలోచనలతో వచ్చిన కూటములు నిరంతరం విఫలం అయ్యాయన్నారు. బెంగళూరులో 26 విపక్ష పార్టీల సమావేశం పూర్తయిన వెనువెంటనే ఢిల్లీలో అందుకు ధీటుగా ఏర్పాటయిన జాతీయ ప్రజాస్వామ్యకూటమి(ఎన్డీయే) సమావేశంలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. బంధుప్రీతి, కుటుంబ పాలన, వంశపారంపర్య పాలనా వ్యవస్థలపై ఏర్పడిన పార్టీలపునాదులు కదిలిపోయాయని, భారత రాజకీయాల్లో అదే రుజువయిందని ప్రధానిపేర్కొన్నారు. ఈ వైఖరులు, ధోరణులు దేశానికి ≫2

## దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలి

బెంగళూరు భేటీలో 'ఇండియా' తీర్మానం

6లో

## కుటుంబ రాజకీయాలే విపక్ష కూటమి

ఎన్డీయే పక్షాల భేటీలో ప్రధాని మోడీ

## సిఎం జగన్ చెంతకు రామచంద్రాపురం పంచాయతీ



సీఎం జగన్‌తో ఎంపి పిల్లి సుభాష్ చంద్రబోస్

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా రామచంద్రాపురం నియోజకవర్గంలో అధికార వైకాంగ్రెస్ వర్గాల నడుమ చోటు చేసుకున్న అధిపత్య పోరు.పార్టీ అధిష్టానం దృష్టి తెలియకుండా ఏ వర్గానికి ఆ వర్గానికి ప్రత్యేకంగా శిబిరాలు, సమావేశాల నిర్వహణ వ్యవహారం సీఎం జగన్ దృష్టిలో పడింది.ఈ పంచాయతీ సీఎం జగన్ వద్దకు చేరింది.మాజీ మంత్రి,ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను తన కార్యాలయానికి పిలిపించారు.ఆయన ఈ సందర్భంలో వర్గపోరు తాను కారణం కాదని ఇందుకు బాధ్యుడు సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్‌వేణుగోపాల్(వేణు) అని పిల్లి సుభాష్ చంద్రబోస్ సీఎం జగన్‌కు తెలిపారు.తన అనుచరుడు శివాజీపై మంత్రి అనుచరుడు దాడిపై సీఎం జగన్‌కు పిల్లి సుభాష్ చంద్రబోస్ వివరించారు.రామచంద్రాపురం నియోజకవర్గంలో వర్గ విబేధాలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి.ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ వర్గీయులు ఇటీవల ద్రాక్షారామలో సమావేశమయా ్యరు.బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుపై తమ అసమ్మతిని తెలిపారు.బోస్ తనయుడు సూర్య ప్రకాశ్‌కు కాకుండా వేణుగు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఆయనను ఓడించి తీరతామని హెచ్చరించారు.ఈ ఘటనకు అనుసరణగా మంత్రి సమక్షంలోనే నిన్న ఆయన అనుచరుడు ఉదయ్, మున్సిపల్ చైర ్మన్ శివాజీపై దాడికి పాల్పడ్డారు. రామచంద్రాపురం పట్టణ పరిధిలోని ముచ్చుమిల్లి సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి వేణు పాల్గొన్నారు. కార్యక్రమం జరుగుతుండగానే మున్సిపల్ వైస్‌చైర్మన్ కోలమూరి శివాజీతో మంత్రి కీలకఅనుచరుడు జుత్తు ఉదయ్ కాంత్ వ్వాగ్వాదానికి దిగారు.వారి మధ్య వ్యవహారం ముదిరి శివాజీ కాలర్‌ను ఉదయ్‌కాంత్ నిలదీసాడు.మంత్రి నివారించే ప్రయత్నం చేసినా ఉదయ్‌కిరణ్ వెనక్కి తగ్గలేదు.ఇది జరిగిన కొద్ది సేపటికి శివాజీ అవమానంతో గామీక్సిన్ నీటిలో కలిపి తాగాడు.అతన్ని కార్య కర్తలు ఆస్పత్రికి తరలించారు.ఈ పరిణామాల నడుమ సీఎంజగన్ మాజీమంత్రి పిల్లిని పిలిపించి, వివరాలు ≫2

# ప్రతి పేదకుటుంబానికి అండ

కులమత రహితంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు

'జగనన్న తోడు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సిఎం జగన్

లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.560.73కోట్లు జమ




మంగళవారం జగనన్నతోడు పథకం లబ్ధిదారులకు చెల్లిస్తున్న వడ్డీ మొత్తానికి సంబంధించిన భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ.జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కుల,మత రహితంగా ప్రతి కుటుంబం బాగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.చిరు వ్యాపారులపై వడ్డీ భారం పడకుండా వాళ్ళకాళ్ళపై వారు నిలబడేందుకే జగనన్న తోడు కార్యక్రమం తీసుకొచ్చామని జగన్ అన్నారు. రాష్ట్రవ్యాప_ంగా నాలుగేళ్ళుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఇప్పటి వరకు15,87,492 మంది లబ్దిదారులకు అందించిన వడ్డీలేని రుణాలు రూ.2,995,79 కోట్లు ఇచ్చామన్నారు.జగనన్నతోడు ద్వారా ఇప్పటి వరకు రుణాలు ఇచ్చిన వారిలో 13,29,011 రుణాలు చెల్లించి పలు మార్లు రుణం పొందిన వారు 13,29,011 మంది అన్నారు. సకాలంలో రుణాలు చెల్లించిన వారికి వడ్డీని విడుదల చేస్తున్నామన్నారు. ఏడాదిలో రెండు సార్లు ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించామన్నారు.మంగళవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో జగనన్నతోడుపై వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జిల్లా మంత్రులు, శాసనసభ్యులు,కలెక్టర్లు,ఎస్పీ,ఇతర ఉన్నతాధికారులు,లబ్దిదారులతో సమీక్షను నిర్వహించారు.అనంతరం వరుసగా నాలుగవ ఎడాది తొలి విడతగా 5,10,412మంది లబ్దిదారుల బ్యాంకుఖాతాల్లో రూ. 549.70కోట్లు వడ్డీలేని రుణాల మొత్తాన్ని జగనన్న తోడు కింద వారి,వారి ఖాతాల్లో జమచేసారు.ఇందులో రూ.11.03 కోట్లు వడ్డీ రీఎంబర్సు మొత్తంఉంది.మొత్తంగాలబ్దిదారులఖాతాలకు రూ. 560,73 కోట్లు జమఅయింది. జగనన్నతోడు లబ్దిదారులకు అందించేందుకు నిర్దేశించిన భారీ మొత్తానికి సంబంధించిన నకలు చెక్కును సీఎం జగన్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన చిరు వ్యాపారులు,తోపుడు బండ్ల వ్యాపారులు, కళాకారులు, సాంప్రదాయక చేతి వృత్తుల వారికి రూ.10వేలు వడ్డీలేని రుణం అందిస్తున్నామన్నారు.రుణం తీర్చిన తరువాత లబ్దిదారులు,వారి అభ్యర్ధన మేరకు బ్యాంకుల నుంచి తిరిగి రూ.10వేలు వడ్డీలేని రుణం అందిస్తారన్నారు.గడువు మీరిన జగనన్నతోడు రుణాలకు ప్రభుత్వం ద్వారా వడ్డీ జమ సాధ్యం కాదన్నారు.అందువలన లబ్దిదారులు తీసుకున్న రుణాలు చెల్లించాలన్నారు.ఈ విషయంపై లబ్దిదారులకు అధికారులు,గ్రామసచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు అవగాహన కలిగించాలన్నారు.తీసుకున్న రుణానికి ప్రతినెలవాయిదామొత్తం(ఈఎంఐ) ని చెల్లించాలన్నారు.ఇప్పటి వరకు జరిగిపోయింది,జరిగిపోయిందని,ఇక రుణాల గడువు మీరకూడదన్నారు,బ్యాంకులు దీనిపై సందేహాల నివృత్తికి,సహాయానికి సంబంధించి జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయవచ్చని,నేడు మనం వడ్డీ రీఎంబమర్సుమెంటు కింద,రూ.11,03 కోట్లు ఇస్తున్నాం,సకాలంలో రుణాలు చెల్లించిన 15.31లక్షలలబ్దిదారులకు ఇప్పటి వరకు మనప్రభుత్వం తిరిగి చెల్లిం చిన వడ్డీ రూ.74.69కోట్లు అన్నారు.ఏడాదికి ఆ ఏడాది ≫2

## 'సురక్ష' సృష్టించిన రికార్డు: సిఎం జగన్

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు అవసరమైన కీలక సేవలను అందించే దిశలో జగనన్న సురక్ష సత్ఫలితాలను సాధిస్తుంది. మంగళవారం నాటికి ఈ కార్యక్రమం చారిత్రక ఘట్టాన్ని సృష్టించినందుకు సీఎం జగన్ అధికారులకు అభినందనలు తెలిపారు. ప్రజలకు రోజులు తరబడి యత్నించిన లభించని అనేక ధృవీకరఫణ పత్రాలను జగనన్న సురక్ష శిబిరాల ద్వారా ఉచితంగా అందిస్తున్నారు.దీనికి ముందు గ్రామ వాలంటీర్లు దగ్గర నుంచి సచివాలయ సిబ్బంది అవసరమైన సమాచారాన్ని తీసుకుంటున్నారు.వాటిని నిర్దిష్ట వ్యవధి పరిష్కరించి ధృవపత్రాలను అందజేస్తున్నారు.ఈ నేపథ్యంలో నేటికి 9725 సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించి 50లక్షల మందికి అవసరమైన ధ్రువ పత్రాలతో సాధికార కల్పించారని సీఎం జగన్ అధికారులు నివేదికలను అనుసరించి సీఎంవో కార్యాలయం ద్వారా విడుదలైన ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. మొత్తం 1.13 కోట్లకుపైగా కుటుంబాలు సర్వే చెయబడ్డామని తెలిపారు.కేవలం 17 రోజుల వ్యవధిలో ఈ రికార్డు సాధించారు. ప్రతి పౌరుడికి సంక్షేమం పట్ల వైఎస్సార్సీ ప్రభుత్వానికి ఉన్న తిరుగులేని నిబద్ధతకు ఈ ఘన విజయం నిదర్శనమని తెలిపారు.ఈ అద్భుత ≫2

## బిజెపి, జనసేన, టిడిపి

# కలిసే పోటీ



### జగన్ సర్కార్‌ను అంతం చేయడమే లక్ష్యం: పవన్ కల్యాణ్

**విజయవాడ,జూలై18, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వాన్ని అంతం చేయడమే తమ పార్టీలక్ష్యమని జనసేన పార్టీ(జెఎస్పీ) అధినేత పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు.ఈ క్రమంలో తాము వైకాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీలకుండా ప్రయత్నంచేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ,బిజెపి, తెలుగుదేశంపార్టీ కలిసి పనిచేస్తాయని వెల్లడించారు. ఏన్డీఏ సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చిన పవన మంగళవారం మీడియాతో మాట్లాడారు.జగన్ ప్రభుత్వాన్నిఅందరు కలిసి సాగనంపాల్సిన అవసరం ఉందన్నారు.తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదన్నారు.ఎన్నికల ఫలితాలను బట్టి సీఎం ఎవరనే విషయం నిర్ణయిస్తామన్నారు.

తమకు నిలిచే వారు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వం తుడిచి పెట్టుకుని పోతుందన్నారు. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతుందన్నారు.1న ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. డేటాచోర్యం జరుగుతుందన్నారు.రోజుకి రూ.160 ఇచ్చిపెట్టుకున్న ప్రైవేటువ్యక్తుల ద్వారా ప్రజల డేటా అంతా చోర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆధార్,వేలిముద్రలు, ఐరిష్ డేటా అంతా తెలంగాణలో నిక్షిప్తం చేస్తున్నారన్నారు. ప్రజావ్యతిరేకతను ఎదురించే వారుకావాలని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారన్నారు.అందుకే జనసేనకు ఏపీలో మంచి మద్దతు లభిస్తోం దన్నారు.రాష్ట్రంలో ప్రజలు తీవ్ర నిరాశ నిస్పృహతో ఉన్నారన్నారు. మీడియాలో వాస్తవాలను ప్రజలకు తెలియజేయడంలేదన్నారు.జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్న వాస్తవపరిస్థితులను తెలియజేసే రీతిలో మీడియా లేదన్నారు. మీడియాలో వచ్చేకథనాలకు వాస్తవ పరిస్థితులకు పొంతనలేదన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించే పరిస్థితి లేదన్నారు.తనకు అనుకూల రీతిలో ఉన్న వారికిమాత్రమే 10శాతం వడ్డీతో రుణాలు తీసుకొచ్చి రాష్ట్ర సొమ్ము నుధారదత్తం చేస్తున్నారన్నారు.తమకు బిజెపికి సత్సంబందాలున్నాయన్నారు. తమ మధ్యమైత్రి ఉందన్నారు.కలిసి ఎన్నికలో ముందుకు వెళ్తామన్నారు.ఎన్‌డీఏ విధానాల పట్ల తమకు నమ్మకం ఉందన్నారు.అందుకే తమను ఈ సమావేశానికి ఎన్‌డిఏ ఆహ్వానించిందన్నారు.

టీడీపీ కూడా తమతోకలిసి పనిచేసే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయన్నారు. తాను అన్ని అంశాల్లోను అవగాహనతోనే మాట్లాడుతున్నానన్నారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో జగన్‌ను సీఎంను కానివ్వనన్నారు. తాను కుల రాజకీయాలు చేయడం లేదన్నారు. తనతోనే సామాన్యులంతా ఉన్నారన్నారు.

## కేంద్రంపై ఒబిసిల సమరశంఖం


ఆగస్టు 7న తిరుపతిలో జాతీయ ఒబిసి మహాసభ

మండల్ కమిషన్ నివేదికను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్



మంగళవారం గుంటూరులో మీడియా సమావేశంలో కేసన తదితరులు

**అమరావతి,జూలై 18, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలోకి రావటానికి బిసిల మద్దతు కోరే రాజకీయ పార్టీలు వారి గెలుపు అనంతరం బిసిలను పట్టించుకోకుండా ఏరుదాటి తెప్పతగలేశారనే చందంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం బిసిలపై కపట ప్రేమ చూపిస్తోందని ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఆయన గుంటూరులో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయా ప్రభుత్వాలు అనుసరిస్తున్న బిసి వ్యతిరేక విధానాలను తాము ఖండిస్తున్నామని అన్నారు. బిసిల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 7న మండల్ డే సందర్భంగా తిరుపతి పట్టణంలో జాతీయ ఓబిసి మహాసభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు జాతీయ బిసి నాయకులు పాల్గొంటారని తెలిపారు.దశాబ్దంకొకసారి దేశవ్యాప్తంగా జనగణనలో కులజనగణన జర ≫2



మంగళవారం లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న సీఎం జగన్

# ప్రతి పేదకుటుంబానికి అండ

>> రుణాల మొత్తాన్ని ఒక్కొక్కరికి రూ.10వేల నుండి రూ.11వేలకు, రూ.11వేల నుంచి రూ.12వేలకు, రూ.12వేల నుండి రూ.13వేలకు పెంచుతూ బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ రోజు గొప్ప కార్యక్రమానికి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.చిరువ్యాపారులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు,వారు ఆత్మగౌరవంతో నిర్యయంగా మనకు సేవలు అందిస్తున్నారన్నారు.చిరువ్యాపారులకు రుణాలను అందించడంతో పాటుగా వారికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు వివరించారు.చిరువ్యాపారులకు పారదర్శక వ్యవస్థగా గుర్తించి బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు మంజూరు చేసే విధంగా ఒప్పించామన్నారు.ఈ రుణాలకు వడ్డీ బారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని సీఎం జగన్ స్పష్టం చేసారు.పల్లెల్లో, పట్టణాల్లో, వీధివీధికి చిన్న చిన్న విక్రయ సేవలు అందిస్తున్న వారి కోసమే జగనన్న తోడు పథకం ప్రారంభించినట్లు పేర్కొన్నారు."పాదయాత్రలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ అవస్థలు పడుతున్నవారిని దగ్గరగా గమనించానన్నారు. టిఫిన్ అమ్ముకునేవారు, కూరగాయలు అమ్ముకునేవారు తెల్లవారుజామున 4 గంటలకే సేవలు అందిస్తారు. ఎండకు, వానకు, చలికి తట్టుకుని కూరగాయలు, పూలు అమ్మేవాళ్లు ఆత్మగౌరవంతో అమూల్యమైన సేవలు అందిస్తున్న వారికి ఈ స్కీం. మోపెడ్లపై దుస్తులు, సామాన్లు తిప్పుకొని అమ్ముకునేవారు గాని, బుట్టలపై టిఫిన్లు అమ్ముకునే వారి సేవలు లేకపోతే అనేకమందికి గ్రామాల్లో, పట్టణాల్లో కడుపునిండని పరిస్థితి ఉంటుందన్నారు, ఇంటి ముందుకే వస్తువులు, సరుకులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. వారి బతుకు బండే కాదు, మన ఆర్థిక వ్యవస్థ కూడా నడవదన్నారు. అందుకే వీరిని మహనీయులుగా చూడాలన్నారు. ఈ రోజు ఈ కార్యక్రమంలో భాగంగా జగనన్న తోడు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు, గతంలో వీరి చెయ్యి పట్టుకుని నడిపించే పరిస్థితి లేదు. వార్డుల్లో, గ్రామ సచివాలయాల్లో వాలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు వీరికి తోడుగా నిలబడుతున్నారన్నారు.బ్యాంకులు దాదాపుగా 10 లక్షల మందికి రూ.1000 కోట్లు ఇస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం 60 నుంచి 100 కోట్ల రూపాయలు వడ్డీ కింద ఏడాదికి చెల్లిస్తుంది. వడ్డీలకే 1000 కోట్లు చెల్లిస్తుందన్నారు, చిరు వ్యాపారులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పు తీసుకొచ్చి వారికి తోడుగా నిలిచే కార్యక్రమం చేసిందన్నారు,కొండపల్లి, ఏటికొప్పాక, బొబ్బిలి వీణ, బుడి తత్తడి, కళంకారి, ఇతర హస్త కళలలో ఉన్నవారికి కూడా రూ.10వేలు చొప్పున వడ్డీలేని రుణాలు ఇస్తున్నారన్నారు,. గడువులోగా తిరిగి చెల్లిస్తే బ్యాంకులకు, చిన్నవ్యాపారులకు, హస్తకళాకారులకు ప్రతి మూడు నెలలకోసారి లబ్దిదారుల ఖాతాల్లో వడ్డీని ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.ఒక్కసారి చెల్లించిన వారు తిరిగి వడ్డీలేని రుణాలు పొందడానికి అర్హులు అవుతారన్నారు. ఏడాదిలోగా కట్టేసిన వారికి తిరిగి వడ్డీలేని రుణాలు వస్తాయి. ఇది నిరంతరం ప్రక్రియగా కొనసాగుతుంది" లబ్దిదారుల జాబితాను ఇదివరకే ప్రకటించామన్నారు.
జగనన్న తోడుకు సంబంధించి సమస్యలు ఉంటే 1902టోల్‌ఫ్రీ నెంబరు కాల్ చేయాలన్నారు.ఈ పథకంను మహా యజ్ఞంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం వలన 80శాతం మహిళలకు ప్రయోజనం జరుగుతుందన్నారు.తన ఎసీ ,ఎస్టీ.బీసీ, మైనార్టీ వర్గాలకు మంచి జరుగుతుందన్నారు.జగనన్నతోడు కార్యక్రమంలో అంతర్భాగంగా తోపుడు బండ్లపైన,రోడ్లపక్కన స్థలాలపై వ్యాపారాలు చేసుకునేవారు సీఎం జగన్‌ను ఆయన కార్యాలయ ప్రాంగణంలోనే కలుసుకున్నారు,

# విరిసిన 'ఇండియా'

>> అధినేతలు, మాజీ సిఎంలు, ప్రస్తుత ముఖ్యమంత్రులు పార్టీ చీఫ్‌లు ఈసమావేశంలో పాల్గొన్నారు. సుమారు 50 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో కూటమి పేరును ఖరారుచేయడంద్వారా తొలి అడుగు పడింది. సార్వత్రిక ఎన్నికలేకాదు ఇక రానున్న ఎన్నికల నుంచి కూడా ఎన్‌డిఎ, ఇండియాలమధ్యనే ప్రధానపోటీ ఉంటుందని కూటమి నేతలుప్రకటించారు. ఇక జరిగే పోరాటం ఎన్డీయే, ఇండియా, నరేంద్ర మోడీ ఇండియాలమధ్యనే ఉంటుందని, ఆయన సిద్ధాంతాలపై ఇండియా పోరాటంచేస్తుందని, ఇండియా నిరంతరం అన్ని పోరాటాల్లోను విజయం సాధిస్తుందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. మాకుమేం ఈ సమావేశంలో ప్రశ్నించుకుని పునరాలోచన చేసుకున్నామని, ప్రస్తుతం జరిగే పోటీ ప్రతిపక్షం, బిజెపి మధ్య కాదని, దేశంలో రెండు విభిన్న ఆలోచనలపైనే జరుగుతున్నదన్నారు. ఇపుడు నిర్వహించేపోరాటం దేశంకోసం మా వాణిని బలంగా వినిపిస్తామని, అందువల్లనే ఇండియా అన్న పేరును ఖరారు చేసినట్లు రాహుల్ వెల్లడించారు. ఈసందర్భంగా టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ చక్‌దే ఇండియా అంటూ ట్వీట్‌చేసారు. ఎన్‌డిఎ నువ్వు ఇండియాను సవాల్‌చేయగలవా, బిజెపి నువ్వు ఇండియాను సవాల్‌చేయగలవా అంటూ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ట్వీట్‌చేసారు. రెండురోజులపాటు విస్తృతస్థాయి చర్చల అనంతరంరే ఇండియా' పేరును ఖరారుచేసారు. వామపక్ష పార్టీలు అలయన్స్ అన్న పదాన్ని ఫ్రంట్‌గా మార్చాలనిసూచించాయి. కొన్ని పార్టీలయితే ఎన్‌డిఎ పదాలు రాకుండా చూడాలని సూచించాయి. శివసేన యుబిటి చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే ఒకపేరును సూచించారు. ఈపేరులో ప్రతిపక్షం అన్న అర్థం కూడా స్ఫురణకు రాదు. రాహుల్‌గాంధీ చివరకు ఇండియా పేరును సూచించారు. ఆయన సృజనాత్మకతకు అందరూ జేజేలు పలికారు. ఎన్సీపీ నాయకుడు జితేంద్ర అహ్వాద్ రాహుల్ కూటమిపేరును సూచించారని ట్వీట్‌చేసారు. సమావేశం అనంతరం ఎఐసిసి అధ్యక్షుడు మల్లి ఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తోందని, రాజ్యాంగాన్ని కాలరాస్తోందని, సిబిఐ, ఇడి, విజిలెన్స్ వంటి అన్ని స్వతంత్ర సంస్థలను తన చెప్పుచేతల్లో ఉంచుకుని ప్రతిపక్ష నేతలపై ప్రయోగిస్తోందని ఆరోపించారు. ప్రస్తుతంప్రమాదకరపరిస్థితిలోప్రజాస్వామ్యం ఉందని, ఈపరిస్థితినుంచి భారత్‌ను రక్షించేందుకే అందరునేతలు ఒక్కటయ్యామని అన్నారు. ప్రస్తుతం దేశప్రజలను ఎలా రక్షించాలి, దేశాన్ని ఎలా కాపాడుకోవాలన్నదే మాముందున్న తక్షణ కర్తవ్యమని ఖర్గే అన్నారు. ఎవరు ఈ కూటమికి సారథ్యం వహిస్తారన్న అంశంపై ఖర్గే స్పందిస్తూ 11 మందితో సమన్వయకమిటీ ఏర్పాటుచేస్తున్నామని, ముంబయిలో జరిగే ఈసమావేశంలో 11 మంది బృందం ఇచ్చే సిఫారసుల ఆధారంగానే ఇండియా చీఫ్ ఎవరన్నది నిర్ణయిస్తామని ఇండియాకు కన్వీనర్‌ను కూడా నిర్ణయిస్తామని ఇకపై జరిగేవన్నీ చిన్నసమావేశాలే అయినా కీలక సమావేశాలుగా ఉంటాయన్నారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీ మాట్లాడుతూ మంగళవారం నాటి సమావేశం ఫలవంతంగాను, నిర్మాణాత్మకంగా జరిగిందని, ముంబయిలో జరిగే సమావేశంలో కనీస ఉమ్మడి ప్రణాళికపైచర్చలుంటాయన్నారు. మొదటిరోజు విందు సమావేశంజరిగింద.ఇ కొన్ని అంశాలు మాత్రమే చర్చించగా రెండోరోజు సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం అయి సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది. బిజెపి నిర్వహించేఎన్డీయే సమావేశంపై ఖర్గే మాట్లాడుతూ అంతకుముందు ఎప్పుడూ ఖాతరు చేసేవారుకాదని, ఎప్పుడూ విపక్షం అంటే బెదురే ఉండేది కాదని, ఇపుడు ఎన్డీయే ముక్కలు చెక్కలయింది, ఇపుడు ప్రధాని వారందరినీ ఒక్కటిచేసేందుకు తాపత్రయ పడుతున్నారని, దీన్నిబట్టిచూస్తే విపక్షాలంటే ప్రధానికి భయం పట్టుకుందని తెలుస్తోందని అన్నారు. ఎన్డీయే సమావేశానికి హాజరయిన పార్టీలపై స్పందిస్తూ ఆ పార్టీలు ఎక్కడున్నాయో కూడా తెలియదని, రిజిస్టరు అయ్యాయా అన్నది కూడా ఎవ్వరికీ తెలియదని, భారత్‌లో అనేక పార్టీలు కొనసాగుతున్నాయన్న అంశం ఇపుడే ఎన్డీయే భేటీతో తెలిసిందని ఎద్దేవాచేసారు.



మంగళవారం బెంగళూరులో విపక్షకూటమి సమావేశానికి హాజరైన నేతలతో ముచ్చటిస్తున్న రాహుల్, సోనియా గాంధీ



మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ సమావేశానికి హాజరైన నేతలకు అభివాదం చేస్తున్న పిఎం మోడీ

# మెరిసిన ఎన్‌డిఎ

>> ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని వెల్లడించారు. సంకీర్ణ రాజకీయాలకు భారత్‌లో సుదీర్ఘ చరిత్ర ఉందని, అయితే అభివృద్ధి, అధికారపక్షంపై ప్రతికూలత ఆధారంగా ఏర్పడినవి విజయవంతం కాలేదని ప్రధాని పదేపదే విపక్ష కూటమి సదస్సును ఆసరాగాచేసుకుని ప్రసంగించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూలదోసేందుకు కాంగ్రెస్ పార్టీ సంకీర్ణాలను సాకుగా తీసుకున్నదన్నారు. 1990 కాలంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో అస్థిరతను పెంపొందించేందుకే సంకీర్ణఆలను తెచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పడిచోట కూడా కాంగ్రెస్ కుట్రలుచేసిందని, ప్రాంతీయ సంకీర్ణాలతోప్రభుత్వాలను కూల్చివేసిందన్నారు. ఆసమయంలోనే 1998లో ఎన్‌డిఎ ఆవిర్భవించిందని మోడీ స్పష్టంచేసారు. అధికారనుంచి ఎవరినో బహిష్కరించేందుకు లేదా సస్పెండ్‌చేసేందుకు ఎన్డీయే ఆవిర్భవించలేదని, దేశంలో సుస్థిర పాలన అందించే లక్ష్యంతోనే ఏర్పడిందన్నారు. ఏఒక్కరికోసంమో ప్రతిపక్షంగా ఎన్డీయే రాలేదన్నారు. ఎన్డీయే ఆవిర్భావానికి లాల్‌కృష్ణ అధ్వాని, బాలాసాహెబ్, అటల్‌బిహారీ వాజ్‌పేయి వంటివారి అవిరళ కృషివల్లనే ఆవిర్భవించిందన్నారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, రాజ్యాంగ ఉల్లంఘనలకు తావులేని రీతిలో ఎన్‌డిఎ వ్యవహరిస్తున్నదన్నారు. ఎనీఢ్డయేపరంగా నిరంతరం నిర్మాణాత్మక పాలనా వ్యవస్థలపైనే ఆధారపడిందని అన్నారు. ప్రజల సాధికారతకే ఎన్డీయే ముందు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కొన్ని తప్పులు జరిగి ఉండవచ్చని, అయితే ఎన్డీయే పరంగా ఏనాడూ చెడు సకల్పం, దురాలోచనలతో లేదని ఆయన స్పష్టంచేసారు. ఇపుడు ఇంత హడావిడిగా ప్రతిపక్షాలన్నీ ఒకేచోట చేరడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు. దేశంలో పేదరికం నిర్మూలించే లక్ష్యంతోనే ఎన్డీయే పనిచేస్తోందన్నారు. ఏ ఒక్క రాజకీయ పార్టీని కూడా చిన్నపార్టీగా పరిగణించలేమని చెప్పిన మోడీ అన్నివర్గాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకువెళ్లిందన్నారు. 2014 ముందువరకూ వంశపారంపర్యపాలన, అవినీతిపాలనతో దేశం ఎంతో నష్టపోయిందన్నారు. ప్రతి ఒక్క పార్టీకి కూడా సొంత దురాశ పెరిగిపోయిందని అందువల్లనే ఇపుడు కూటమి కడుతున్నాయన్నారు. ఎన్డీయే ఫోకస్ మొత్తం దేశం అభివృద్ధిపైనే ఉందని ఆదిశగానే ముందుకు కదిలామన్నారు. ఎన్డీయే పాలనలోనే కోట్లాదిమంది భారతీయులు పేదరికంనుంచి విముక్తిపొందారని అన్నారు. విపక్షాల తప్పులను ప్రశ్నిస్తే మమ్మల్ని విమర్శిస్తారని మోడీ విపక్ష కూటమిని ధనుమాడారు. 2024 ఎన్నికల్లో ఎన్డీయే ఓటుబ్యాంకు వాటా 50శాతానికి పైబడి ఉండాలన్నదిశగా ముందుకు కదలాలని అన్నారు. ఎన్డీయే ఇప్పటికీ నవీనభారతావని అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. దేశంలో సుస్థిరపాలన అందించేందుకే తమకూటమి ఏర్పడిందన్నారు.ముందు దేశం అని, దేశభద్రత ముఖ్యమని, ప్రగతికి తొలిప్రాధాన్యం అని, ప్రజల సాధికారతకే ముందు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

అభివృద్ధికారక రాజకీయాలకే ఎన్డీయే కట్టుబడి ఉందనిసానుకూల రాజకీయాలు ఎన్డీయే అజెండా అని ఆయన అన్నారు. ప్రభుత్వాలను వ్యతిరేకించేందుకు తాము ఎప్పుడూ కూడా విదేశీ సహకారం తీసుకోలేదని దేశ అభివృ ద్ధికి ఎన్నడూ ప్రతిబంధకంకాలేదన్నారు. సుమారు 38కిపైగా రాజకీయ పార్టీలనుంచి హాజరయిన ప్రతినిధులతో జరిగిన ఎన్డీయే కూటమికి సుమారు వందమందివరకూ ప్రతినిధులు హాజరయ్యారు. ఈకూటమిలో ఈసారి జనసేన, ఏక్‌నాథ్‌షిండేవర్గం శివసేన, అజిత్‌పవార్ వర్గంఎన్సీపీలు హాజరుకావడంతోపాటు రామ్‌విలాస్‌పాశ్వాన్ ఎల్జేపి, ఎస్‌బిఎస్‌పి వంటి పార్టీలు కూడావచ్చాయి. బీహార్ మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝీ కూడా హాజరయ్యారు. సమావేశానికి బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే,తమిళనాడు మాజీ సిఎంఎఐఎడిఎంకెనేత పళనిస్వామి, నాగాలాండ్ సిఎం నైఫ్యూరియోతదితరులు ప్రధాని మోడీకి స్వాగతం పలికారు.

## విస్తృతంగా సేంద్రీయ ఎరువులు ఇండియన్ బయోగ్యాస్ అసోసియేషన్

**హైదరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:** సేంద్రీయ ఎరువులను విస్తృతంగా పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ఇండియన్ బయోగ్యాస్ అసోసియేషన్ (ఐబిఎ) తెలిపింది. ఇందుకు అనుగుణంగా సేంద్రీయ ఎరువుల ఉత్పత్తిని పెంచేందుకు ఇప్పటికే కేంద్రం 1,51 కోట్ల రూపాయల విలువైన మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ (ఎండీఏ) పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొంది. ఈ మేరకు అసోసియేషన్ ఒక ప్రకటనలో ఈ మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ పథకం వల్ల బయో ఫెర్టిలైజర్ల ఉత్పత్తి సంవత్సరానికి 9.6 మిలియన్ మెట్రిక్ టన్నులు పెరుగుతుందని తెలిపింది. రసాయనిక ఎరువుల దిగుమతి 96 లక్షల టన్నులు తగ్గుతుందని వెల్లడించింది. ఈ విధంగా రసాయనిక ఎరువుల దిగుమతి తగ్గడం వల్ల 11 వేల కోట్ల రూపాయల మేర ప్రయోజనాలు కలుగుతాయని తెలియచేసింది. బయో ఫెర్టిలైజర్లను వినియోగించడం వల్ల పంటల దిగుబడి 10 నుండి 25 శాతం పెరురుగుతుందని స్పష్టం చేసింది. అంతే కాకుండా బయోఫెర్టిలైజర్‌కు 1,500 రూపాయల వరకూ రైతులకు ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ప్రధానంగా భూసార పునరుద్ధరణ, పోషణ, మెరుగుదల కోసం కీలకమైన సంస్కరణలు, విధానాలను అమలు చేయడం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని వివరించింది

## 'సురక్ష' సృష్టించిన రికార్డు: సిఎం జగన్

>> మైన విజయాన్ని జరుపుకోడంలో మాతో చేరండి, జగనన్న సురక్షణ క్యాంపెయిన్ గురించి విస్తృత ప్రచారం చేయాలని సీఎం జగన్ కోరారు.ఇది జీవితాలను మారుస్తుంది, అందరికి ఉజ్వల భవిష్యతును భద్రపరుస్తుంది.సీఎం జగన్ో ం జగనన్న సురక్ష" విజయానికి సూచనగా ప్రభుత్వం హ్యాష్ ట్యాగ్‌లను షేర్ చేసింది. సీఎంవో కార్యాలయం,సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి అందిన వివరాలను అనుసరించి 1,13,00,567 కుటుంబాలను సర్వే చేసి, 50,42,154 సమస్యలను పరిష్కరించారు.అనేక అవసర ధ్రువీకరణ పత్రాలు అందించారు.వీటిలో కుల,ఆదాయ ధృవీకరణాలతో పాటు కీలక పత్రాలు అందించారు.9,720 శిబిరాలను నిర్వహించారు. వ్యక్తిగత ప్రజా వినతులను సైతం సంతృపి_ స్ద_యిలో పరిష్కరించడమే లక్ష్యంగా అని ్న గ్రామ/వార్డు సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురక్ష శిబిరాల్లో నిర్వహణ ఖర్చుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్లు విడుదల చేసింది,ప్రభుత్వ ఆఫీసుల్లో అవసరం పడే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల జారీతో పాటు సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారు ఒక్కరు మిగిలిపోకూడదనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపిస్తోంది. వలంటీర్ల ద్వారా ఇంటింటా జల్లెడపడుతూ సర్వే నిర్వహింప చేస్తోంది.ఆయా సమస్యలకు సంబందించిన సమస్యలు పరిష్కారం చేస్తోంది.ఈ సందర ్భంగా గ్రామ స్థాయిలో సచివాలయాల క్యాంపుల నిర్వహణకు రూ.15వేలు,వార్డు సచివాలయాల క్యాంపుల నిర్వహణకు రూ.25 వేలు కేటాయించారు. వీటికి తోడు అదనంగా ప్రతి జిల్లాకు అదనంగా రూ.మూడు లక్షలు చొప్పున కలెక్టర్లుకు విడుదల చేసారు.ఈ క్రమంలో జగనన్న సచివాలయాల క్యాంపులు లక్ష్యాలను సాధించి ముందుకు అడుగులు వేస్తున్నాయి.

## రామచంద్రాపురం పంచాయతీ

>>తెలుసుకున్నారు.మంత్రివేణుకు సీఎం జగన్ ఫోన్లో మాట్లాడంటున్నారు.ఈ వ్యవహారాన్ని ఆపాలని బోస్, వేణులకు సీఎంజగన్ ఆదేశాలు జారీచేసారు.ఎవ్వరు ఎక్కడ నిలబడాలనేది తాను చూసుకుం టానన్నారు. చిన్న.చిన్నవిషయాలకు బజారున పడటం ఎంతవరకు సమంజసమని సీఎం ప్రశ్నించినట్లు సమాచారం!

## కేంద్రంపై ఒబిసిల సమరశంఖం

>> గాలని బిసి సామాజిక వర్గం డిమాండ్ చేస్తున్నప్పటికీ దాన్ని పట్టించుకోకపోవటం గర్హనీయమని అన్నారు.. దశాబ్దం క్రితం ప్రతిపక్షంలో ఉన్న బిజెపి అధికారం చేపడితే 2021లో జనాభా లెక్కల సేకరణలో భాగంగా కుల జనగణన చేపడతామని అప్పట్లో బిజెపి నాయకులు పార్లమెంట్ సాక్షిగా హామీనిచ్చారని కేసన గుర్తుచేశారు.. కానీ ఆ దిశగా బిజెపి నాయకత్వం అడుగులు వేసిన దాఖలాలు లేకపోవటం శోచనీయమని అన్నారు. గతకొన్నేళ్లుగా ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోజాతీయ ఒబిసి నాయకులు అనేక పరా ్యయాలు నిరసనర్యాలీలు, మహా ధర్నాలతో పాటు పార్లమెంట్ ముట్టడి తదితర కార్యక్రమాలు చేపట్టినప్పటికీ నేడు అధికారంలో ఉన్న బిజెపి గతంలో తాము ఇచ్చిన హామీని విస్మరించటం బిసి సామాజిక వర్గాల వారిని మోసం చేయటంమే అని అన్నారు. జనాభా లెక్కల సేకరణలో భాగంగా బిసి కుల జనగణన కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని అందుకోసం జాతీయస్థాయిలోప్రధానిమోడీ నేతృత్వంలో అఃలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారను. అదేవిధంగా కే ంద్రంలో ఓబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు, మండల కమిషన్ నివేదికను వెలికి తీసి, అందులోని మిగిలిన అంశాలను పూర్తిగా అమలు చేస్తారని ఆశపడినా ఆయావర్గానికి నిరాశే మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలోని కలిసి వచ్చే పార్టీలన్నింటినీ కలుపుకుని బృహత్తర ఉద్యమం చేపట్టామని రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలతోపాటు అందుకోసం 26 పార్టీలు మద్దతు నిచ్చాయని తెలిపారు. ఇందులోకోసం భారీగా జనసమీకరణ చేస్తున్నట్టు వెల్లడించారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్రఉపాధ్యక్షుడు మల్లె ఈశ్వర్‌రావు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, రాష్ట్ర బిసి నాయకులు మట్లపూడి పూర్ణచంద్ర తదితరులు ప్రసంగించారు.

### వారం - వర్జ్యం

**19-7-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పునర్వసు
విదియ రా.01-52; పుష్యమి ఉ.06-46
వర్జ్యం రా.08-58 ల 10-44
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

### వార్తాఫలం

**మేషం:** తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఉంటాయి. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**తుల:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనస్సు:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**మకరం:** మొండి బకాయిలు వసూలవుతాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**మీనం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆదాయానికి తగిన ఖర్చులు ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:18/07/23

| DAY - SINGAM SERIES Dr No:196 | DAY - KUIL SERIES Dr No:196 |
|---|---|
| 1st Prize Rs.100000/- 364597 | 1st Prize Rs.100000/- 152739 |
| 2nd Prize Rs.7000/- 70973 | 2nd Prize Rs.7000/- 79152 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01902 11466 12286 30686 43022 | 02065 03858 05374 13072 13078 |
| 49547 77459 79498 81042 98437 | 22355 23618 27191 27497 53116 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0875 0982 2161 2923 3268 6431 6442 | 1635 1652 2730 3071 3624 5618 5773 |
| 8112 8914 9100 | 5929 6169 7436 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0658 0699 1354 2223 3053 5701 5743 | 0513 1324 1747 2183 3661 4460 5500 |
| 5925 6176 6653 | 8412 9054 9636 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0178 1493 3079 4699 6103 7200 8430 | 0260 1951 3734 4726 6174 7845 8813 |
| 0188 1559 3359 4708 6114 7301 8640 | 0501 1953 3764 4773 6194 7919 8883 |
| 0205 1684 3381 4886 6172 7329 8678 | 0602 1963 3826 4885 6226 8088 8941 |
| 0215 1721 3401 5036 6210 7399 8734 | 0687 2021 3861 5175 6411 8145 9107 |
| 0228 1904 3526 5117 6249 7485 8896 | 0775 2094 3886 5222 6453 8153 9316 |
| 0377 1921 3576 5206 6399 7540 9067 | 0821 2120 3939 5229 6614 8162 9523 |
| 0497 2141 3673 5221 6404 7608 9117 | 0840 2160 4018 5243 6768 8239 9628 |
| 0952 2232 3928 5233 6602 7617 9249 | 0875 2315 4080 5340 6798 8329 9688 |
| 0961 2358 3989 5320 6606 7825 9363 | 0879 2416 4128 5459 7125 8372 9784 |
| 1205 2438 4086 5367 6661 8072 9824 | 0895 2598 4145 5639 7284 8627 9940 |
| 1279 2458 4324 5538 6677 8093 | 1032 3019 4459 5659 7423 8673 |
| 1308 2467 4428 5586 6752 8180 | 1266 3027 4477 5800 7532 8693 |
| 1326 2495 4491 5601 6973 8196 | 1286 3094 4564 5877 7590 8745 |
| 1408 2567 4622 5659 6979 8271 | 1830 3125 4577 5908 7732 8773 |
| 1482 2599 4686 6024 7027 8392 | 1846 3716 4636 6037 7802 8779 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:18/07/23

| DAY - ROSA SERIES Dr No:196 | DAY - DEAR SERIES Dr No:196 |
|---|---|
| 1st Prize Rs.100000/- 234708 | 1st Prize Rs.100000/- 893992 |
| 2nd Prize Rs.7000/- 21095 | 2nd Prize Rs.7000/- 28331 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07574 20203 23947 29120 36710 | 14059 15338 22251 48863 52759 |
| 40296 54037 63523 93035 94039 | 69394 87640 89942 92189 98079 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0354 1191 1213 2057 4223 5366 5462 | 1303 2726 3910 4658 5282 7133 7675 |
| 6341 7342 9390 | 7750 8192 8714 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1292 1324 1823 1983 2905 4617 5310 | 0015 1495 4506 4619 6371 6676 7484 |
| 5880 8285 8894 | 8037 8128 9731 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 0882 2832 4199 5932 7777 9174 | 0175 1695 3133 4696 5398 6631 8365 |
| 0061 1031 2899 4366 6051 7806 9291 | 0272 1714 3273 4725 5407 6768 8646 |
| 0114 1305 2915 4420 6374 7949 9351 | 0354 1773 3348 4731 5555 6819 8659 |
| 0288 1392 2989 4450 6556 8149 9412 | 0390 1935 3548 4739 5579 6840 8665 |
| 0378 1466 3078 4534 6564 8154 9424 | 0547 2322 3692 4825 5625 6901 8860 |
| 0383 1514 3291 4608 6672 8355 9439 | 0572 2384 4049 4868 5668 7068 8933 |
| 0468 1535 3307 4640 6704 8386 9444 | 0622 2405 4051 4909 5673 7279 8948 |
| 0469 1729 3384 4816 6791 8392 9473 | 0712 2744 4114 4925 5681 7366 9377 |
| 0470 1832 3522 4838 6830 8461 9624 | 1026 2770 4189 5038 6029 7534 9757 |
| 0571 1877 3546 5093 7182 8661 9803 | 1188 2844 4321 5055 6112 7772 9794 |
| 0713 1882 3567 5156 7190 8711 | 1273 2969 4327 5189 6171 7825 |
| 0745 2001 3760 5197 7200 8751 | 1279 3017 4447 5206 6222 8036 |
| 0756 2314 3983 5274 7311 8803 | 1286 3046 4555 5260 6224 8051 |
| 0776 2464 4052 5625 7657 8804 | 1431 3048 4564 5305 6436 8056 |
| 0812 2775 4197 5630 7750 9131 | 1639 3075 4670 5384 6437 8171 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:18/07/23

| DAY - THANGAM SERIES Dr No:196 | DAY - VAIRAM SERIES Dr No:55 |
|---|---|
| 1st Prize Rs.100000/- 339523 | 1st Prize Rs.50000/- 177885 |
| 2nd Prize Rs.7000/- 77541 | 2nd Prize Rs.7000/- 99713 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01915 05896 28685 42605 63052 | 12792 26769 33853 34315 36816 |
| 65589 69403 80278 89046 99793 | 50168 52970 57698 93262 95871 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0139 0423 0458 3334 4008 4585 4627 | 1905 2253 2942 4125 5079 5397 7074 |
| 7830 8237 8814 | 7694 9136 9715 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0154 1065 2494 2880 4703 4856 4917 | 1086 1893 2081 5914 6691 7592 8725 |
| 5904 6309 6492 | 8796 8816 9064 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1144 2552 4496 5825 7058 8946 | 0083 1202 2936 4303 5778 7911 8931 |
| 0204 1197 2686 4736 6019 7140 8993 | 0092 1214 3140 4327 5835 8034 9316 |
| 0276 1270 3158 4879 6099 7197 9053 | 0117 1512 3286 4416 5981 8155 9351 |
| 0400 1368 3240 4884 6228 7272 9136 | 0147 1590 3313 4443 6029 8270 9605 |
| 0405 1456 3537 4919 6230 7567 9154 | 0211 1636 3407 4636 6309 8391 9606 |
| 0523 1541 3566 4961 6375 7581 9217 | 0243 1790 3596 4697 6493 8452 9629 |
| 0629 1660 3579 5062 6398 7724 9355 | 0315 1792 3601 4852 6621 8453 9701 |
| 0630 1688 3636 5175 6554 7771 9564 | 0323 2007 3670 4974 6705 8534 9861 |
| 0648 1694 3692 5240 6600 7800 9591 | 0384 2018 3860 4986 6733 8642 9900 |
| 0678 1736 3834 5311 6646 7974 9599 | 0412 2181 3877 5083 6827 8716 9901 |
| 0698 1745 3897 5371 6733 8347 | 0414 2342 3937 5181 6965 8724 |
| 0878 1747 4118 5437 6760 8481 | 0517 2649 3940 5339 7180 8750 |
| 1006 2153 4310 5512 6856 8634 | 0558 2684 4004 5369 7383 8823 |
| 1024 2244 4341 5716 6880 8879 | 1071 2696 4094 5408 7437 8842 |
| 1081 2403 4381 5802 6995 8887 | 1138 2917 4239 5686 7857 8909 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:18/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:196 | DAY - MANI SERIES Dr No:55 |
|---|---|
| 1st Prize Rs.50000/- 425319 | 1st Prize Rs.50000/- 279854 |
| 2nd Prize Rs.7000/- 05677 | 2nd Prize Rs.7000/- 41864 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17375 25668 35500 44648 63363 | 04665 11241 18969 47682 53793 |
| 78611 79846 82173 82448 92645 | 60778 70354 81740 89007 89028 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0174 1439 4040 4637 4808 5176 6485 | 0064 0417 2418 4662 4899 6050 6171 |
| 8122 8568 8586 | 8147 8451 9610 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1306 1995 2306 3194 3491 5883 7669 | 2066 4007 4394 5730 6118 6741 6988 |
| 8362 8975 9909 | 7641 7878 9404 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1824 2960 4556 5917 7493 9014 | 0144 1722 3397 5530 6911 8296 9378 |
| 0177 1836 2988 4557 6151 7632 9027 | 0197 1982 3536 5576 7255 8334 9390 |
| 0379 1914 3323 4591 6225 7633 9231 | 0233 2004 3544 5843 7278 8593 9564 |
| 0384 2030 3374 4682 6239 7790 9268 | 0256 2046 3580 5854 7457 8797 9566 |
| 0426 2197 3419 4760 6306 7794 9329 | 0286 2079 3688 5867 7473 8884 9631 |
| 0579 2210 3481 5022 6361 7821 9442 | 0363 2090 3931 6080 7480 8888 9686 |
| 0621 2337 3668 5045 6605 7867 9471 | 0493 2153 4031 6133 7542 9021 9742 |
| 0748 2353 3672 5051 6646 7878 9736 | 0737 2311 4097 6137 7600 9060 9777 |
| 0938 2355 3985 5084 6662 7960 9752 | 1076 2639 4421 6419 7605 9107 9800 |
| 1025 2647 3999 5224 6739 8113 9866 | 1327 2660 4550 6527 7662 9123 9985 |
| 1118 2653 4220 5306 6787 8207 | 1378 2920 4761 6545 7670 9150 |
| 1147 2661 4284 5367 6799 8405 | 1440 3151 5128 6606 7690 9168 |
| 1162 2755 4314 5403 7101 8468 | 1494 3171 5230 6820 7825 9195 |
| 1699 2913 4339 5565 7322 8625 | 1583 3177 5457 6867 7830 9215 |
| 1801 2937 4520 5580 7469 9002 | 1627 3235 5489 6868 8199 9290 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:18/07/23

| DAY - KUMARAN SERIES Dr No:196 | DAY - VISHNU SERIES Dr No:196 |
|---|---|
| 1st Prize Rs.50000/- 756576 | 1st Prize Rs.50000/- 643577 |
| 2nd Prize Rs.7000/- 25320 | 2nd Prize Rs.7000/- 38440 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00035 06080 13453 23971 32994 | 01909 12243 23819 34489 36372 |
| 38691 56735 72616 78298 99103 | 40826 46561 64497 85712 89199 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0223 1709 3910 4334 5354 5664 6101 | 2091 2100 2108 2605 3952 5419 8035 |
| 9105 9552 9620 | 8773 9064 9264 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0486 3136 4592 6327 7201 7337 8108 | 0375 0614 0871 1895 2909 4114 5057 |
| 8766 8859 9328 | 5544 6279 8667 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0084 1204 2319 3994 5612 7255 8919 | 0052 1195 2470 4444 5754 6944 8833 |
| 0104 1224 2468 4024 5622 7456 8920 | 0345 1203 2720 4633 5815 7069 8962 |
| 0197 1334 2504 4063 5651 7551 9165 | 0368 1445 2730 4637 5904 7070 9081 |
| 0286 1359 2566 4350 5740 7557 9224 | 0462 1543 2949 4732 6035 7276 9287 |
| 0302 1389 2800 4460 5743 7715 9228 | 0508 1545 2968 4756 6040 7311 9293 |
| 0333 1477 2864 4536 5746 7721 9247 | 0572 1613 3087 4956 6060 7543 9298 |
| 0415 1487 3025 4666 5873 7848 9358 | 0590 1616 3269 4965 6296 7663 9323 |
| 0424 1538 3063 4842 6055 7863 9414 | 0632 1737 3329 5102 6344 7691 9693 |
| 0450 1548 3161 4931 6058 7892 9798 | 0882 1748 3343 5119 6423 7849 9708 |
| 0619 1778 3446 5126 6328 8308 9891 | 0916 1840 3420 5165 6443 7884 9718 |
| 0703 1998 3530 5132 6639 8336 | 0960 2003 3529 5212 6497 7976 |
| 0946 2032 3572 5223 6783 8544 | 0967 2292 3629 5456 6514 8190 |
| 0948 2099 3715 5355 7018 8767 | 1014 2353 3767 5510 6743 8288 |
| 0958 2164 3736 5393 7057 8884 | 1172 2364 3933 5521 6760 8306 |
| 1000 2235 3894 5480 7149 8898 | 1178 2426 4354 5724 6925 8762 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:18/07/23

| SWARNALAXMI SERIES Dr No:196 | DAY - LION SERIES Dr No:55 |
|---|---|
| 1st Prize Rs.50000/- 532815 | 1st Prize Rs.50000/- 929219 |
| 2nd Prize Rs.7000/- 65284 | 2nd Prize Rs.7000/- 53160 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19456 21323 32246 43926 54101 | 18217 29644 31253 42235 53600 |
| 54618 65704 76821 87345 98537 | 64827 75197 75495 86672 97487 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0195 2090 3845 5535 6422 6679 7981 | 0067 2283 3662 6497 6665 7005 8046 |
| 8354 8505 9012 | 8363 8979 9739 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0919 3364 3771 7265 7654 7791 8854 | 0230 2976 4131 5171 5489 5508 5827 |
| 9063 9656 9812 | 7953 9715 9933 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0077 1768 3076 5180 6638 7772 9004 | 0241 2256 3076 4520 6480 7209 9099 |
| 0109 1840 3153 5225 6796 7903 9055 | 0257 2355 3086 4612 6574 7295 9103 |
| 0400 1864 3278 5312 6853 7938 9084 | 0427 2396 3299 4737 6658 7306 9130 |
| 0584 1871 3327 5417 6907 8130 9330 | 0528 2399 3340 4934 6719 7495 9132 |
| 0589 1875 3414 5450 6970 8183 9358 | 0547 2430 3344 4941 6721 7696 9350 |
| 0693 2013 3697 5463 7138 8225 9558 | 0829 2479 3380 5083 6753 8030 9405 |
| 0909 2072 3754 5478 7234 8239 9892 | 0888 2500 3633 5377 6774 8056 9545 |
| 1125 2188 3795 5798 7251 8241 9893 | 0945 2505 3675 5560 6776 8133 9747 |
| 1215 2254 3818 5817 7441 8366 9930 | 1039 2568 3748 5655 6806 8269 9791 |
| 1568 2477 4071 6032 7470 8408 9939 | 1044 2739 3783 5750 6839 8346 9807 |
| 1617 2506 4631 6148 7542 8450 | 1061 2810 4087 5833 6855 8368 |
| 1651 2510 4856 6222 7571 8754 | 1081 2844 4157 5866 6900 8565 |
| 1658 2619 5049 6375 7602 8849 | 1248 2878 4209 6114 6916 8589 |
| 1695 2844 5167 6458 7611 8900 | 1523 2916 4299 6164 6978 8590 |
| 1766 2848 5177 6567 7735 8970 | 2234 2964 4381 6473 7034 8928 |

# మూడునెలల్లో రికార్డుస్థాయి హుండీ ఆదాయం
# వెంకన్న ఒక్కరోజు రాబడి రూ.5.40కోట్లు

**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కుల వాడు.. అనాధరక్షకుడు.. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, కానుకల రూపంలో భక్తులు సమర్పించుకుంటున్న హుండీ ఆదాయం రోజురోజుకూ రెట్టింపవుతోంది. ఇప్పటికే ప్రతినెలా 110కోట్ల రూపాయలు ఆదాయం తగ్గకుండా చేకూరుతున్న హుండీ ఆదాయం గత మూడునెలల్లో సోమవారం ఒక్కరోజూ పరకామణి లెక్కింపులో 5.40కోట్ల రూపాయలు చేకూరింది. ఆదివారం రోజు ఏడుకొండలవాడిని 86,170మంది భక్తులు దర్శించుకోగా కానుకల రూపంలో హుండీకి సమర్పించిన నగదు,నగలు లెక్కింపు సోమవారం చేపట్టారు. ఈ లెక్కింపుల్లో అనూహ్యంగా 5.40కోట్ల రూపాయలు చేకూరింది. గత మూడునెలల కాలంలో హుండీ ఆదాయం 5.20కోట్లు దాటడం విశేషం. గత ఐదునెలల కాలంలో దేశవిదేశాల నుంచి వచ్చి తమ మొక్కుబడుల్లో భాగంగా పలు రకాలుగా ఇష్టదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరుని దర్శించుకున్న భక్తుల సంఖ్య అంతకంతకూ రెట్టింపయ్యారు. 2023జనవరి నెలలో 20.78లక్షలమంది భక్తులకు వెంకన్న దర్శనం చేయించగా కానుకల రూపంలో హుండీ ఆదాయం 123.07కోట్లు రూపాయలు లభించింది. ఫిబ్రవరి మాసంలో 28రోజులకుగాను 18.42లక్షలమంది భక్తులు గోవిందుని దర్శనం చేసుకోగా 114.29కోట్లు రూపాయలు హుండీ ఆదాయం చేకూరింది.

ఇక మార్చినెలలో 20.57లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా వీరిద్వారా హుండీ ఆదాయం120.29 కోట్లు రూపాయలు, ఏప్రిల్ నెలలో20.95లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా 114.12కోట్లు హుండీ ఆదాయం, మేనెలకు సంబంధించి 23.38లక్షలమంది భక్తులకు వెంకన్న దర్శనం చేయించగా 109.99కోట్లు రూపాయలు కానుకల రూపంలో ఆదాయం చేకూరింది. ఇక తాజాగా జూన్‌నెలలో 23లక్షలమంది భక్తులు పలు రకాల దర్శనాల ద్వారా ఆలయంలోనికి చేరుకుని శ్రీనివాసుడిని దర్శించుకుని కానుకల రూపంలో హుండీకి సమర్పించిన ఆదాయం 116.14కోట్లు రూపాయలు లభించింది. ఇలా భక్తులు తమ మొక్కుబడుల చెల్లింపుల్లో తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుంటున్న సంఖ్య రెట్టింపవుతోంది. తాజాగా జులైనెలకు సంబంధించి గత 17రోజుల్లో స్వామివారిని దర్శించుకున్నభక్తుల సంఖ్య దాదాపు 13లక్షలమంది వరకు ఉండగా ,వడ్డీకాసులవానికి కానుకల రూపంలో హుండీకి సమర్పించిన ఆదాయం సోమవారం నాటికి 71.22కోట్లు రూపాయలు దాటింది. ఈ లెక్కన మరో 13రోజులకు సరాసరి మరో 70నుండి 80కోట్లురూపాయల వరకు హుండీ ఆదాయం లభించే సూచనలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు హుండీ ఆదాయం కూడా భారీగానే చేకూరుతోంది. ఏడుకొండలస్వామి ఆదాయం ఏ నెలకు ఆనెల రికార్డులు సృష్టిస్తోంది. గత ఏడాది జులై నెల ఆదాయం 139.45కోట్లు రూపాయలు ఒక్క హుండీ ఆదాయం చేకూరడం విశేషం.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
స్పెషల్ కలెక్టరువారి కార్యాలయము(భూసేకరణ) ఒంగోలు
ప్రకాశంజిల్లా భూసేకరణ ప్రకటన

ఆర్.సి.నెం.సి/53/2023 ది: 03.07.2023

ఫారం నెం.6(ఎ)

(2013 వ సంవత్సరము 30 వ చట్టము వలన భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టంలోని సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి.

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను ప్రజాహిత ఉపయోగార్థం అనగా కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్ట్ క్రింద నాగులుప్పలపాడు మండలం కండ్లగుంట గ్రామము నందు ఎడమ ప్రధాన కాలువ పైన Tail Channal for Super Passage @ Km.21.463 నిర్మాణము నిమిత్తము భూమి కావలయునని శ్రీ స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్, ఒంగోలు వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున, భూసేకరణ చట్టం 2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1)న నిభంధనలను సరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు జారీ చేయడమైనది.

పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ –12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయరు ప్రాజెక్ట్ వారికి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణకై సెక్షన్ క్రింది ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11 (4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి శ్రీ ప్రత్యేక కల్లెక్టరు/ భూసేకరణ అధికారి వారి ముందస్తు అనుమతి లేనిదే, ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము /కొనుగోలు (క్రయ విక్రయాలు) ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పైచట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంభందించిన వ్యక్తి /వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించిన తేది నుండి 60 (అరువది) దినములులోగా శ్రీ స్పెషల్ కలెక్టర్, (భూసేకరణ) , పి.యస్.వి.పి. ఒంగోలు/ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), ఆర్ & ఆర్ యూనిట్ ఒంగోలు అధికారి వారి ఎదుట అభ్యంతరములు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం మండలము : నాగులుప్పలపాడు గ్రామము : కండ్లగుంట

Tail Channal for Super Passage @ Km.21.463 Left Main Canal

| క్రమ సంఖ్య | సర్వే నెం. | మొత్తం విస్తీర్ణము ఎ. సెంట్లు | కాలువ క్రింద తీసుకున్న విస్తీర్ణము ఎ.సెంట్లు | భూస్థితి | సంబంధించిన ఆసామి పేరు మరియు చిరునామ | హద్దులు: ఉత్తరం సర్వే నెం. స.డి.నెం | హద్దులు: దక్షిణం సర్వే నెం. స.డి.నెం | హద్దులు: తూర్పు సర్వే నెం. స.డి.నెం | హద్దులు: పడమర సర్వే నెం. స.డి.నెం | చెట్టు మరియు కట్టడములు వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 33/ 8బి | 1.63 | 0.09 | ఇనాం మెట్ట | పల్లెర్ల అంజిరెడ్డి తండ్రి చెంచిరెడ్డి | 32 | 33/ 10బి | 36 | 33/ 2బి | |
| 2 | 33/ 10బి | 1.63 | 0.08 | ఇనాం మెట్ట | గుదిబండ్ల విజయలక్ష్మి భర్త రమణారెడ్డి | 33/ 8బి | ప్రాసంగులపాడు గ్రామ పొలిమేర | 34 | 33/ 2బి | |
| 3 | 34/ 1 | 0.63 | 0.08 | ఇనాం మెట్ట | కోట్ల సుబ్బారెడ్డి తండ్రి పెరిరెడ్డి | 36 | ప్రాసంగులపాడు గ్రామ పొలిమేర | 34/ 2 | 33 | |
| 4 | 34/ 2 | 0.57 | 0.08 | ఇనాం మెట్ట | పల్లెర వెంకటసుబ్బమ్మ భర్త వెంకటేశ్వరరెడ్డి | 36 | ప్రాసంగులపాడు గ్రామ పొలిమేర | 34/ 3 | 34/ 1 | |
| | 34/ 3 | 0.57 | 0.07 | ఇనాం మెట్ట | | 36 | ప్రాసంగులపాడు గ్రామ పొలిమేర | 34/ 4 | 34/ 2 | |
| 5 | 34/ 4 | 0.57 | 0.06 | ఇనాం మెట్ట | రాచపూడి పోతురాజు తండ్రి లక్ష్మయ్య | 36 | ప్రాసంగులపాడు గ్రామ పొలిమేర | 34/ 5 | 34/ 3 | |
| 6 | 34/ 5 | 0.59 | 0.06 | ఇనాం మెట్ట | కోట్ల సుబ్బారెడ్డి తండ్రి పేరిరెడ్డి | 36 | ప్రాసంగులపాడు గ్రామ పొలిమేర | 34/ 6 | 34/ 4 | |
| | 34/ 6 | 0.58 | 0.05 | ఇనాం మెట్ట | | 36 | ప్రాసంగులపాడు గ్రామ పొలిమేర | 35 | 34/ 5 | |
| 7 | 35/1 | 0.21 | 0.02 | ఇనాం మెట్ట | రాచపూడి శేషయ్య తండ్రి దస్తగిరి | 36 | 35/ 2 | 35/ 9 | 34 | |
| 8 | 36/5 | 0.52 | 0.07 | మెట్ట | పల్లెర్ల కోటిరెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి | 36/ 4 | 36/ 16 | 39 | 36/ 6 | |
| 9 | 36/6 | 0.51 | 0.08 | మెట్ట | పల్లెర్ల సుబ్బారెడ్డి తండ్రి కోటిరెడ్డి | 37 | 36/ 15 | 36/ 5 | 36/ 7 | |
| 10 | 36/7 | 0.93 | 0.02 | మెట్ట | ఈమని భారతమ్మ భర్త చింపిరయ్య | 37 | 36/ 15 | 36/ 6 | 36/ 9 | |
| 11 | 36/ 12 | 0.39 | 0.02 | మెట్ట | పల్లెర్ల వెంకటేశ్వరరెడ్డి తండ్రి అంజిరెడ్డి | 36/ 10,15 | 34 | 36/ 13 | 36/ 11 | |
| 12 | 36/ 13 | 0.39 | 0.09 | మెట్ట | పల్లెర్ల వేణుగోపాలరెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డి | 36/ 15 | 34, 35 | 36/ 14 | 36/ 12 | |
| 13 | 36/ 14 | 0.63 | 0.11 | మెట్ట | కొమ్మారెడ్డి అంజిలిదేవి భర్త అనంతరెడ్డి | 36/ 15 | 35 | 36/ 17 | 36/ 13 | |
| 14 | 36/ 15 | 1.71 | 0.25 | మెట్ట | పల్లెర్ల విజయలక్ష్మీ తండ్రి బాపనరెడ్డి | 36/ 7,6 | 36/12 13,14 | 36/ 16 | 36/ 10 | |
| 15 | 36/ 16 | 0.58 | 0.10 | మెట్ట | పల్లెర్ల అంజిరెడ్డి తండ్రి చెంచురెడ్డి | 36/ 5,6 | 36/ 17 | 39 | 36/ 15 | |
| | మొత్తం | | 1.33 | | | | | | | |

సం॥ శ్రీ కె.చెన్నయ్య స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ),ఎఫ్.ఎ.సి, పి.ఎస్.వెలిగొండ ప్రాజెక్ట్, ఒంగోలు


## తొలిదశలోనే కేన్సర్ గుర్తింపునకు గ్రామగ్రామాన స్క్రీనింగ్ టెస్టులు

### అన్ని రకాల కేన్సర్లకు స్విమ్స్‌లో అత్యుత్తమ-చికిత్స

**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యహబ్‌గా రూపుదిద్దు కుంటున్న తిరుపతినగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్న బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ (క్యాన్సర్ ఆస్పత్రి) లో అన్ని రకాల క్యాన్సర్లకు అత్యుత్తమ వైద్యచికిత్సలు అందించే ఏర్పాట్లుచేస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వెల్లడించారు. ముఖ్యంగాతొలిదశలోనే క్యాన్సర్‌వ్యాధి గుర్తింపుకు గ్రామగ్రామాల్లో స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించేలా వైద్యశిబిరాలు నిర్వహిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వ్యాధికి సంబంధించి ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలోని మహిళలు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నప్పటికీ దాన్ని గుర్తిం చలేక స్క్రీనింగ్ పరీక్షలకు రావడానికి ఇష్టపడటం లేదన్నారు. అలాంటి వారికి అవగాహన కల్పించేలా సిహెచ్‌ఓలు, వాలంటీర్లు కృషి చేయాలన్నారు. మంగళవారం తిరుపతి స్విమ్స్ విశ్వవిద్యా లయం అనుబంధంగా ఉన్న పద్మావతి మహిళ వైద్యకళాశాలలో క్యాన్సర్ అవగాహన,స్క్రీనింగ్ పరీక్షలపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 22వతేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని టిటిడి ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి, టిటిడి జెఇఒ, స్విమ్స్ డైరెక్టర్ సదాభార్గవి, పద్మావతి మహిళ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చరణ్ బిసింగ్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ప్రత్యేక అధికారి డాక్టర్ జయచంద్రారెడ్డి ,తిరుపతి జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీహరితో కలసి ఇఒ ధర్మారెడ్డి ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.క్యాన్సర్‌కు అత్యుత్తమ వైద్యచికిత్సలు అందించేందుక అత్యాధునిక వైద్య వ్యవస్థను అందుబాటులోకి తెచ్చే ఏర్పాట్లు జరుగుతు న్నాయన్నారు. క్యాన్సర్ వల్ల దేశంలో ప్రతి సంవత్సరం 7లక్షల మంది చనిపోతున్నారన్నారు. క్యాన్సర్ ను తొలిదశలోనే గుర్తించడం, సరైన చికిత్స అందించడం ఈ సమస్యను అధిగమిం చడానికి మార్గాలన్నారు. నేటి పరిస్థితుల్లో మానవాళి తీసుకుం టున్న ఆహారం, జీవన విధానంలో అనేక మార్పులు చోటుచేసు కోవడం కూడా క్యాన్సర్ వ్యాధి అంతకంతకు పెరగడానికి ఒక కారణమని చెప్పారు. మానవులు రోగాల బారిన పడకుండా ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఏ రకమైన జీవనవిధానం అల వర్చుకోవాలనే విషయాలు పతంజలి యోగ శాస్త్రంలో వివరించారన్నారు.యోగా ద్వారా మెదడును బలోపేతం చేసుకుంటే శరీరాన్ని నియంత్రించుకోవచ్చన్నారు. ప్రాణాయామం, యోగా కు సంబంధించి ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఆచార్యుల చేత మరో శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి జెఇఒ సదాభార్గవి, పలువురు వైద్యులు పాల్గొని తమతమ సలహాలు, సూచనలు చేశారు.

## దేశం సుభిక్షంగా, రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా ఉండాలి

### రాజ్యసభ సభ్యుడు వి.లక్ష్మణ్

**శ్రీకాళహస్తి,జూలై 18 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రాహుకాల సమయంలో భారతీయజనతాపార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు వి.లక్ష్మణ్ కుటుంబసభ్యులతో కలసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.వారికి రాష్ట్ర మీడియా ప్రతినిధి,శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ' దేశం సుభిక్షంగా ఉండాలని అలాగే రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ప్రశాంతంగా ఉండాలని' ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని మోకరిల్లి మొక్కుకున్నట్లు వివరించారు.

**9యేళ్ళ పాలనలో విప్లవాత్మక నిర్ణయాలు:** భారత దేశాన్ని 9 యేళ్ళ పాటు సమర్ధవంతంగా పరిపాలించిన ప్రధాని నరేంద్రమోడీ పాలనలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నా రన్నారు.దాంతో ప్రపంచదేశాల్లో భారత ఖ్యాతి మిక్కిలి ఇనుమడింపజేసారని లక్ష్మణ్ వివరిం చారు.ఇక భారత దేశంలోని రాష్ట్రాలను అభివృద్ధి పరచుటకు నిధులు కేటాయించటంలో సహాకరించటం అభినందనీయం అన్నారు. పార్టీలతో ప్రమేయం లేకుండా భారతదేశం ఒకే కుటుంబం ఒకే ప్రాంతం అని అభివృద్ధి పరుస్తున్నారని వివరించారు.గత పాలన కుంభకోణాల మయం కాగా 9ఏళ్ళ మోదీ పాలన జవాబుదారి తనంతో సాగిందన్నారు. నేడు ప్రపంచ దేశాల్లో భారత దేశం నిర్ణయం శిరోధార్యంగా మారిందని వివరించారు.ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా నిధులు విడుదల చేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు.కానీ రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలు కూడా గుర్తిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు కేంద్రానికి, నిరుపేదలకుగూడు సదుపాయం కేంద్రందే.పోలవరానికి నిధులు కేంద్రం విడుదల చేస్తుంది. కానీ ఏం జరుగుతుంది? కేంద్రపథకాలకు రాష్ట్రం తన స్టిక్కర్లను అంటించుకొని పబ్బం గడుపుకకుంటుందన్నారు.అమరావతి రాజధానికి కేంద్రం కట్టుబడి ఉందని అయితే రాష్ట్ర పాలకులు ఎందుకో యూ టర్న్ తీసుకొని రాజధాని లేని రాష్ట్రంగా మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేసారు.రాబోవు ఎన్నికల్లో బిజెపి తాము చేసిన అభివృద్ధి అమలుచేస్తున్న సంక్షేమపథకాలను జనాలకు వివరిస్తూ ఓట్లు అడుగుతామన్నారు. ప్రాంతీలయ పార్టీ లకు అవకాశం కల్పించారు.ఒక్క సారి జాతీయ బిజెపికి అవకాశం ఇవ్వమని కోరనున్నట్లు డాక్టర్ వి.లక్ష్మణ్ వివరించారు.ఈ మేరకు వరాలిచ్చే వాయులింగేశ్వరుని మొక్కుకున్నానని తెలిపారు.

**సన్మానం:** రాజ్యసభ సభ్యుడు డాక్టర్ వి.లక్ష్మణ్ శ్రీకాళహస్తికి వచ్చిన సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో సన్మానం ఏర్పాటు చేసారు. లక్ష్మణ్‌ను దుశ్శాలువతో సత్కరించారు



డాక్టర్ వి.లక్ష్మణ్‌ను సత్కరిస్తున్న కోలా ఆనంద్



## జాబిలి కక్ష్యకు చేరువవుతున్న చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), జూలై 18 ప్రభాతవార్త:** భారతఅంతరిక్ష పరిశోధనసంస్థ శ్రీహరికోటనుంచి ఈ నెల 14న ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం జాబిలి కక్ష్యకు మరింత చేరువఅవుతోంది. మంగళవారం మధ్యాహ్నం ఈఉపగ్రహం కక్ష్యను శాస్త్రవేత్తలు భూకేంద్రాలనుంచి మూడోసారి పెంచారు. చంద్రయాన్-3కి సంబంధించి ఇప్పటికే రెండుఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేశారు. తాజాగా మూడోసారి జరిగిన రైజింగ్ ఆపరేషన్ విజయవంతం కావడంతో ప్రస్తుతం భూమికి దగ్గరదూరం 224,భూమికి ఎక్కువదూరం 51,568కిలోమీటర్ల కక్ష్యలో పరిభ్రమిస్తోంది.ఉపగ్రహ కక్ష్యపెంపు కార్యక్రమాల అనంతరం చంద్రయాన్-3 భూమిచుట్టూ తిరగడం పూర్తిచేసి చంద్రునికక్ష్యకు వెళుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. బెంగళూరులోని ఇస్రోప్రధాన కార్యాలయం సమీపంలో ఉన్న ఇస్ట్రాక్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు ఈఉపగ్రహాన్ని నియంత్రిస్తున్నారు.అంతాసజావుగా జరిగితే ఆగస్టు 23నసాయంత్రం చంద్రయాన్-3లోని ల్యాండర్ జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది.

## అమరావతి అభివృద్ధి పేరిట చంద్రబాబు అక్రమాలు

### డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ



**విజయవాడ,జూలై18,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అభివృద్ధి పేరిట చంద్రబాబు చేసిన మోసాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని ఉపముఖ్యమంత్రి కొట్టుసత్యనారాయణ వ్యాఖ్యానించారు. సింగపూర్‌లో ఆయన వ్యాపార భాగస్వామిపై అనేక ఆరోపణలున్నాయన్నారు.ఆకేసుల్లో చంద్రబాబు అరెస్ట్ అయ్యే అవకాశాలు లేకపోలేదన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కలిసి సీఎం జగన్‌ను అభాసుపాలు చేసేందుకు ప్రయత్నించి ప్రజల ఛీత్కారాన్ని ఎదురుకొంటున్నారన్నారు. పవన్‌కల్యాణ్ తన జనసేన పార్టీ కార్యకర్తలు సుశిక్షితులు,క్రమశిక్షణ కలవారని బురీడీ కబుర్లు చెబుతున్నారన్నారు. వందేమాతరం గీతం విన్పిస్తే నిలబడితారని చెప్పారన్నారు.సాయంత్రం అయ్యేసరికి ఏ సెంటర్లో చూసినా జనసేన కార్యకర్తలు ఎలా ఉంటారో గమనించాలన్నారు. పవన్ చెప్పేదొకటని, రోజురోజుకు ఆయన గ్రాఫ్ పడిపోతుందన్నారు,వలంటీర్ల మీద ఎవ్వరు మాట్లాడించారు. ఎలా మాట్లాడించారు అని ప్రశ్నించారు.అతని గ్రాఫ్ ఇమేజ్‌ను తగ్గించడంలో ఓ పథకం ప్రకారం జరుగుతోందన్నారు.జగన్ నాయకత్వంలో సంక్షేమపాలన జరుగుతోందన్నారు.జగన్ పాలనను అడ్డుకునేందుకు ఒక రాక్షస మూకగా తయారవుతుందన్నారు. 2024ధర్మం గెలవబోతుందన్నారు.దీంతో రాష్ట్రంలో చాలా మంది లెక్కలు సరి అవుతుందన్నారు.

## యువకుడి ఆచూకీ తెలపండి



**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లానుండి కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన ఓ యువకుడు నాలుగురోజుల క్రిందట స్వామి వారి దర్శనానంతరం తప్పిపోయాడు. మతిస్థిమితం లేని ఈ యువకుడు ఆ చూకీ తెలిస్తే తిరుమలలోని 1టౌన్ పోలీసులకు 0877-2289027, 9440796771 నంబర్‌కు తెలియజేయాలని తిరుమల పోలీసులు కోరారు. శ్రీకాకుళంజిల్లా సరుబుజ్జిలి గోసాపాడుకు చెందిన కంచరాజ కామరాజు(19) కుటుంబంతో ఈనెల 13న తిరుపతికి వచ్చారు. శ్రీవారి మెట్టు మార్గంలో కాలినడకన తిరుమలకు 14వతేదీ చేరారు. స్వామి వారిని దర్శించుకుని ఆలయం వెలుపలకు వచ్చారు. అన్నప్రసాద భవనంలో అన్న ప్రసాదం స్వీకరించి వెలుపల నిద్రించారు. ఆ తరువాత యువకుడు ఎటు వెళ్లాడో కనబడలేదు. దీనిపై కుటుంబసభ్యులు తిరుమల పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు.

## 30న నారాయణగిరి పాదాలకు ఛత్రస్థాపనం

**తిరుమల,జులై 18ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలగిరుల్లో అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి తొలుత కాలుమోపిన సందర్భంగా పాదాలకు ఛత్రస్థాపనం చేపడతారు. ప్రతి ఏడాది శ్రావణ శుద్ద ద్వాదశిరోజు ఈ కార్యక్రమం ఆగమోక్తంగా నిర్వహిస్తారు. సాధారణంగా శ్రావణమాసంలో గాలులు ఎక్కువగా వీస్తాయి. నారాయణగిరి శిఖరం ఎక్కువ ఎత్తులో ఉండటంతో మరింత ఎక్కువగా గాలులు వీస్తాయి. గాలుల నుంచి ఉపశమనం కోసం వాయుదేవుని ప్రార్థిస్తూ ఇక్కడ గొడుగును ప్రతిష్టిస్తారు. కొన్ని వందల సంవత్సరాల క్రిందట నుంచి శ్రీవారి పాదాలకు తిరుమంజనానికి ఆలయంలోని బంగారుబావినుండి తీర్థాన్ని తీసుకుని ఆలయ అర్చకులు ఆ రోజు నారాయణగిరికి చేరుకుంటారు. అక్కడ మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా వేదోక్తంగా శ్రీవారి పాదాలకు ప్రత్యేక అభిషేకాలు చేసి అనంతరం ఛత్రస్థాపన చేస్తారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ జరుగుతుంది.



## జగ్గయ్యపేటలో విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**జగ్గయ్యపేట, జూలై 18, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని చెరువుబజార్‌లో మంగళవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఉప్పుతోళ్ళ మణికంఠ (17) మృతి చెందాడు. పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు తెలిపిన వివరాల ప్రకారం తలిదండ్రులు మృతి చెందగా అమ్మమ్మ వద్ద ఉంటూ తాపీ పనిచేస్తూ మణికంఠ జీవిస్తున్నాడు. మంగళవారం ఉదయం అదే చెరువు బజార్‌లోని బత్తుల రాంబాబు ఇంటిలో పనిచేస్తుండగా వెలుగు కోసం ట్యూబ్‌లైట్ ఏర్పాటు చేసుకుంటుండగా కరెంటు ప్రసరించి షాక్ తగిలింది. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. అప్పటికే మణికంఠ ప్రాణం విడిచినట్లు వైద్యాధికారులు ధృవీకరించారు. దీంతో సిఆర్‌పిసి సెక్షన్ 174 ప్రకారం మృతుని అమ్మమ్మ ఓర్సు చినతిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వేర్వేరుగా ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి యువకుని పార్థివ శరీరాన్ని చూసి కుటుంబ సభ్యులు, బంధువులను పరామర్శించి తమ సంతాపం, సానుభూతి తెలిపారు. విప్ ఉదయభాను మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, నిపుణులు లేకుండా విద్యుత్ పనులు చేయకూడదని సూచించారు.


CSB Bank PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 27th July 2023 at 12 noon. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 17-07-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | NIDADAVOLU | ANALA PAVAN KUMAR | 7466883 | 2 | 86784.06 | 22.9 |
| 2 | NIDADAVOLU | TALARI R V V PRASAD | 7358463 | 1 | 238518.78 | 60.4 |
| 3 | NIDADAVOLU | VARANASI BABURAO | 7589482 | 2 | 147253.93 | 34.7 |
| 4 | ELURU | BATHULA RAMYA SRI | 7612123 | 1 | 164472.62 | 46.2 |
| 5 | TADEPALLIGUDEM | KOLLURI LAKSHMAN SAI | 7610580 | 1 | 63955.67 | 15 |
| 6 | TADEPALLIGUDEM | KONALA NAGA SURYA NARAYANA MURTHY | 7551738 | 1 | 99064.83 | 23.2 |
| 7 | TANUKU | CHENNURI GANGA VARDHANI | 7613070 | 1 | 22942.4 | 10.1 |
| 8 | TANUKU | UPPU CHAMANTHI | 7495169 | 1 | 55214.71 | 12.9 |
| 9 | DEVARAPALLI | AKULA VENKATESWARARAO | 7572383 | 4 | 503643.78 | 113.5 |
| 10 | DEVARAPALLI | CHIDIPI SYAMBABU | 7613892 | 1 | 55545.08 | 13 |
| 11 | DEVARAPALLI | LINGALA SRINIVAS | 7612871 | 1 | 19911.65 | 4.7 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

WEST GODAVARI | 19July 2023

వార్త

మాటకేగాని
మౌనానికి సాక్షులుండరు.

-ఆల్డస్ హక్స్‌లీ

# నిరాశానిస్పృహల్లో యువత!

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు' అంటూ స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి ఉపన్యాసాలిస్తూ దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం వెచ్చించినా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువతీయువకుల్లో రోజురోజుకు నిరుత్సాహం, నిస్పృహలు పెరిగిపోతున్నాయి. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత విద్యను అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలికి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో కూలికి వెళ్లినా అలవాటులేని ఆ పని చేయలేక లక్షలాది మంది యువకులు ఇబ్బందులు పడుతున్నారు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే తపన ఉంది. సంఘంలో తమకో స్థానం సంపాదించుకోవాలనే కోరిక ఉంది. అయినా ఏ ఆధారంలేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసి మెరికల్లాంటి యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో తాము చదువుకున్నామనేది వారికి కూడాతెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్లుతున్నవారిలో మనదేశం అగ్రస్థానంలో ఉంది. ఇలా వీరంతా ఎందుకు వెళ్లుతున్నారనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావనేది తెలిసిందే. ఇక నిరక్షరాస్యులైన యువతీయువకుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. అంతోఇంతో చదువుకున్నా అది జీవనానికి ఏమాత్రం ఉపయోగపడడం లేదనే బాధపడే వారిసంఖ్య కోట్లల్లోనే ఉండొచ్చు. భారత్‌లో గ్రామీణ ప్రాంతంలో నిపుణత లేని వారు, నిరక్షరాస్యులు, నిరుద్యోగులు అంతకంతకు పెరిగిపోతున్నారు. మానవ వనరుల సద్వినియోగానికి సరైన ప్రణాళిక రూపొందించకపోవడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఎంతో కీలకమైన ముఖ్యమైన ఈ సమస్యపై ఎందుకోఏమో ప్రభుత్వాలు అంతగా శ్రద్ధచూపలేకపోతున్నాయి. అయితే గ్రామీణ భారతంలో లక్షలాది మంది నిపుణత లేని శ్రామికులకు మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి పథకాల ద్వారా ఉపాధి కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నా అవి పూర్తిగా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాయి. వ్యవసాయరంగంలో ఉపాధి కోల్పోతున్నవారి సంఖ్య గణనీయంగా పెరిగిపోవడం ఆందోళనకరం. కోట్లాదిమంది శ్రామికులు వ్యవసాయరంగాన్ని వదిలివేస్తున్నారు. దీంతో ఆ రంగానికి అవసరమైన కూలీల సంఖ్య కూడా మరోకపక్క తగ్గిపోతున్నది. ఉపాధి హామీ పథకం ఏ మేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపింది, చూపుతున్నది. కూలీల రేట్లతోపాటు ఇతర పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు, ట్రాక్టర్ కిరాయిలతోసహా అన్ని పెరగడంతో వ్యవసాయం గిట్టుబాటు కాకుండాపోయింది. ఫలితంగా లక్షలాదిమంది వ్యవసాయానికి తిలోదకాలిచ్చి నగరాల బాటపడుతున్నారు. మరోకపక్క స్వయం ఉపాధి పథకాల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతూ యువజన అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ఎంతగా చెప్తున్నా నిరాశానిస్పృహల నుంచి యువత బయటపడలేకపోతున్నది. అటు గ్రామాల్లో యువత, ఇటు నగరాల్లోని యువత కుల,మత,వర్గ, బేధాలని లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోకాక వాస్తవాల్లోకి వస్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వస్తాయి. అవి పాలకులకు తెలియనివి కావు. శాంతిభద్రత సమస్యల దృష్ట్యాఅయినా యువజన సంక్షేమం కోసంచేస్తున్న కార్యక్రమాల్లో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం లాంటివి నిరోధించడంలో పాలకపెద్దలు విఫలమవుతున్నారు. అందుకే ఆ ఫలితాలు, ఆపథకాలు నిజమైన లబ్ధిదారుల చెంతకు చేరక డబ్బు, పలుకుబడి ఉన్న వారికో, లేక రాజకీయ నాయకుల అండదండలున్న వారికో చేరడంతో యువజనుల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. దీనికితోడు రుణాలు ఇప్పిస్తామని, ఉద్యోగాలు కల్పిస్తామంటూ యువతను మోసం చేసేవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా యేటా లక్షలాది మంది యువజనులు ఇలా ఆర్థికంగా మోసపోతున్నారు. పాలకులు చర్యలు తీసుకుంటున్నా మోసం చేసినవారిని జైళ్లకు పంపుతున్నా ఇవి మాత్రం ఆగడం లేదు. ఇదంతా ఆ లేత మనస్సులపై చెరగని ముద్రవేస్తున్నాయి. సమాజంపై ప్రేమ, అభిమానం, నమ్మకం ఉన్న యువకులే పగ,ద్వేషంతో రగిలిపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. జీవనోపాధికి అవసరమైన అవకాశాలు కల్పించాలి.

# జీవన ప్రమాణాలస్థాయి పెంచడమే అభివృద్ధి!

*గత రెండు దశాబ్దాల కాలంగా దేశంలో విచిత్రమైన రాజకీయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాజకీయ వాతావరణం అభివృద్ధిపై తీవ్రమైన ప్రభావం చూపెడుతున్నది. ఎన్నికలు ముగిసిన తర్వాత సమసిపోవలసిన రాజకీయాలు రాబోయేకాలం కోసం, రాజకీయ భవిష్యత్తుకోసం అధికారమే పరమావధిగా సాగుతున్నాయి. రాజకీయాల్లో ఒకప్పటి విలువలు, స్నేహపూరిత వాతావరణం వర్తమానంలో మచ్చుకైనా కానరావడంలేదు. యువశక్తికి దేశాభివృద్ధిలో కీలకభాగస్వామ్యం కల్పించాలి. దేశ ప్రజల తలసరిఆదాయం వాస్తవంగా ఉన్నతస్థితికి తీసుకురావాలి. నాణ్యమైన జీవన*



సుంకవల్లి సత్తిరాజు


భారతదేశం ప్రకృతి సిద్ధమైన వనరులకు పుట్టినిల్లు. సహజ సంపదతోపాటు మానవ వనరులు కూడా విరివిగా ఉండడంతో దేశ ఆర్థికాభివృద్ధికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు భారత్‌లో ఉన్నాయి. యువతరం దేశానికి అత్యంత విలువైన సంపద. నదులు, అడువులు, వ్యవసాయ భూములతోపాటు భూగర్భజల, ఖనిజ వనరులతో భారతదేశం సిరిసంపదలతో తులతూగే పరిస్థితులున్నాయి. అయితే మనం ఆశించిన కలలు కేవలం కల్లలుగానే మిగిలిపోతున్నాయి. దీనికి గల కారణాలు విశ్లేషించుకుని దేశాభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందించుకుని కనీసం రాబోవు తరాలకైనా పేదరికం లేని భారతదేశాన్ని అందించాలి. భారతదేశ ఆర్థిక స్థితిగతులను విశ్లేషణచేసే ముందు స్వాతంత్ర్యానికి ముందు-స్వాతంత్ర్యం తర్వాత భారతదేశం' అనే అంశం ఆధారంగా దేశ ఆర్థిక అభివృద్ధిని అంచనా వేయాలి. స్వాతంత్ర్యం వచ్చే నాటికి 34 కోట్ల జనాభా గల భారతదేశం నేడు 142 కోట్లకు పెరిగి, జనాభాలో ప్రపంచంలో ప్రథమ స్థానం ఆక్రమించింది. అయితే మనం ఆశించిన స్థాయిలో ప్రజల జీవన ప్రమాణాలు ఇంకా పెరగలేదు. ప్రపంచంలో ఐదవ ఆర్థికవ్యవస్థగా భారతదేశం ఎదిగినట్టు గణాంకాలు చెబుతున్నాయి. అమెరికా, చైనా, జపాన్, జర్మనీల తర్వాత భారత్ ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా రూపాంతరం చెందింది. మరోవైపు ప్రపంచ బ్యాంకు భారత జిడిపి వృద్ధిని 6.6 శాతం నుండి 6.3 శాతానికి పరిమితం చేయడం గమనార్హం. జిడిపి పెరుగుదల కోసం ప్రభుత్వాలు తీవ్ర శ్రమ చేయాలి. అభివృద్ధి అంకెల్లో కాకుండా ప్రజల జీవన ప్రమాణాల స్థాయిలోను, ప్రజల వాస్తవ తలసరి ఆదాయంలోను అగుపించాలి. ఏదిఏమైనప్పటికీ భారతదేశంలో పెరిగిన జనాభాకు కావలసిన కనీస అవసరాలు తీర్చడం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల భుజస్కంధాలపై ఉంది. ప్రభుత్వాలు ప్రజల సంపద ప్రజలకు ఖర్చు చేయడం ప్రభుత్వాల విధి. స్వాతంత్ర్యం వచ్చిన రోజుల్లో భారతదేశంలో ప్రజలకు కనీసం కొద్దిపాటి వారికి కూడా ఉద్యోగావకాశాలు కల్పించడం గగనకుసుమంలా ఉండేది. నిరక్షరాస్యత, నిరుద్యోగం, పేదరికం, ఆహార సమస్యతో దేశ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండేది. స్వాతంత్ర్యం తర్వాత దేశంలో పరిస్థితులు చాలా వరకుమారిపోయాయి. విద్యారంగం కొంత పుంతలు తొక్కింది. అక్షరాస్యత పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరగడంతో దేశం ఆహారసమస్యను అధిగమించింది. విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. ఉపాధికి అనేక మార్గాలు ఏర్పడ్డాయి. అరకొరగా ఉన్న ఆర్థిక పరిస్థితుల మధ్య కూడా నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించి అభివృద్ధికి బాటలు వేయడం జరిగింది. స్వాతంత్ర్యానంతరం అధికారంలోకి వచ్చిన ప్రతి కేంద్ర ప్రభుత్వం తమ ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి పరితపిస్తూనే ఉన్నాయి. ఇందులో ఏ ఒక్కరినీ తప్పుపట్టలేం. ఒక మొదటి అడుగు అనేక అడుగులకు మార్గం వేసి నిర్దేశిత గమ్యానికి నిచ్చెన వేస్తుంది. అయితే ఒక్కోసారి కొన్ని తప్పటడుగులు పడుతూనే ఉంటాయి. అవి తప్పుటడుగులుగా మారి ప్రగతిని కుంటుపడేలా చేస్తాయి. ఏ ప్రభుత్వానికి అయినా ఇది సహజం. గెలుపోటములు కూడా ప్రజల ఆలోచనలను ప్రతిబింబిస్తాయి. ప్రతి రాజకీయపార్టీ అపజయాల నుండి పాఠాలు నేర్చుకుని విజయాలుగా మలచుకుని తిరిగి అధికారంలోకి వచ్చిన సందర్భాలెన్నో ఉన్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా దేశ అభివృద్ధి ముఖ్యం. దేశం ముందున్నసవాళ్లను సమస్యలను అధిగమించడానికి కేంద్రం, రాష్ట్రాలు కలసి పనిచేయాలి. అయితే రానురాను అలాంటి భావన అడుగంటుతున్నది. రాజకీయ లక్ష్యాలకోసం జరిగే పోరాటంలో ప్రజలు పరాజితులవుతున్నారు. రాజకీయ వైరం అభివృద్ధికి శరాఘాతంలా మారుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి పరిణామాలు దేశాభివృద్ధికి అవరోధం కలిగిస్తాయి. దేశంలో ఫెడరల్ వ్యవస్థ మనుగడలో ఉంది. రాష్ట్రాలు చెల్లించే పన్నులతో కేంద్రం వివిధ రాష్ట్రాలకు నిధులు కేటాయిస్తూ దేశ భద్రత దృష్ట్యా కొన్ని విశిష్ట అధికారాలను రాజ్యాంగబద్ధంగా తన వద్ద కేంద్రీకరించుకోవడం జరిగింది. ఒక్కోసారి ఈ అపరిమితమైన అధికారాలు రాష్ట్రాలకు శాపంగా మారుతున్న సందర్భాలున్నాయి. కొన్ని రాష్ట్రాలు నిధుల కొరతతో అలమటిస్తూ అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయి. రాష్ట్రాలు అభివృద్ధి చెందకపోతే దేశం కూడా అభివృద్ధి సాధించలేదు. అందుకే ఫెడరల్ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి. సమాఖ్యస్ఫూర్తి దెబ్బతినకుండా కేంద్ర, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలుండాలి. తమకు నచ్చిన ప్రభుత్వాల పట్ల ఒక విధంగా, తమకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాల పట్ల మరోవిధంగా ప్రవర్తించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. కేంద్రంలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడుతున్నాయో, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే పద్ధతిలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడుతున్న మాట వాస్తవం. రాష్ట్రాల పట్ల సవతి తల్లి ప్రేమ చూపడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం, గవర్నర్ల వ్యవస్థను దుర్వినియోగం చేయడం సరికాదని సమాఖ్య స్ఫూర్తిని కాపాడడం కోసం అప్పట్లో ఎన్టీరామారావు ఎంతో కృషి చేశారు. కేంద్రాన్ని మిథ్యగా పేర్కొన్నారు. ప్రజలు చెల్లించే పన్నులతో నడుస్తున్న ప్రభుత్వాలు ప్రజలకుజవాబుదారీ తనంతో కూడిన బాధ్యతను నిర్వర్తించాలి. ఇటీవలికాలంలో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలను చులకనగా చూస్తున్నదని, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుండి అధిక పన్నులు రాబడుతూ ఈ రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏ ప్రభుత్వం అభివృద్ధికి దోహదం చేసినా అలాంటి ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసిన వారందరినీ పార్టీలకతీతంగా ప్రశంసించడం మన కనీసకర్తవ్యం. దురదృష్టవశాత్తు వర్తమానంలో అలాంటి పరిస్థితులు కానరావడం లేదు. విమర్శలు, ప్రతివిమర్శలతో గత చరిత్రను, గత పాలకుల గొప్పతనాన్ని చెరిపేసే తీవ్రమైన రాజకీయ విరోధాలు, వైరుధ్య వాతావరణం నెలకొనడం క్షంతవ్యం కాదు. రాజకీయ సైద్ధాంతిక విబేధాల వలన దేశ అభివృద్ధి కుంటుపడకూడదు. దేశ అభివృద్ధిలో అన్ని రాజకీయ పక్షాలు కీలక భూమిక పోషించాలి. హుందాగా రాజకీయాలు నడిపే క్రమశిక్షణ, సంస్కారవంతమైన వాతావరణం నెలకొల్పడానికి నిస్వార్థమైన మేధావి వర్గం కృషి చేయాలి. అయితే రాజకీయ భావజాలం, సైద్ధాంతిక వైరుధ్యాల వలన ఒక రాజకీయపార్టీపై మరొక రాజకీయ పార్టీ, ఒక వ్యక్తిపై మరో వ్యక్తి దుమ్మెత్తిపోసుకుంటున్న నేపథ్యంలో నేటి రాజకీయ వ్యవస్థను సమూల ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచంతోపాటు భారతదేశం కూడా భవిష్యత్తులో అనేక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. ఏ ఒక్క దేశం అన్ని రంగాల్లో స్వయం స్వావలంబన సాధించలేదు. కొన్ని దేశాలు ఎన్ని వనరులున్నా ఏదోఒక విషయంలో వెనుకబడే ఉన్నాయి. అది అగ్రరాజ్యమైనా, అభివృద్ధి చెందుతున్న దేశమైనా, పేద దేశమైనా, ఆయిల్ నిక్షేపాలు అధికంగా ఉన్న దేశాలు కూడా కేవలం చమురు ద్వారా భవిష్యత్తులో ప్రజల అవసరాలు తీర్చే పరిస్థితులు ఉండకపోవచ్చు. రాబోయే పరిణామాలను ఊహించి ప్రతీ ఒక్కదేశం వైజ్ఞానిక, సాంకేతిక రంగాలతోపాటు ప్రజలకు నిత్యావసరమైన ఆహారాన్ని సమకూర్చుకోవడంలో విశేష కృషి చేయాలి. పంటలకు అనుకూలంగా లేని భూములపై పరిశోధనలు జరగాలి. భారతదేశం కూడా భవిష్య అవసరాల దృష్ట్యా శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష రంగాలతోపాటు ఆహార భద్రతకు వీలుకల్పించే వ్యవసాయాన్ని ఇతోధికంగా ప్రోత్సహించాలి. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక సంక్షోభ పరిస్థితులు నేపథ్యంలో వ్యవసాయానికి వ్యవసాయ ఆధారిత రంగాలకు పెద్దపీట వేయాలి. వాతావరణంలో ఏర్పడుతున్న మార్పుల దృష్ట్యా పటిష్టమైన జలప్రణాళికలు సిద్ధంచేయాలి. ఒకవైపు అధికవర్షాలు, మరోవైపు వర్షాభావపరిస్థితులు నెలకొంటున్నాయి. అంతరించిపోతున్న జలవనరులపై ప్రత్యేక దృష్టిసారించాలి. దేశంలోని నదులను అనుసంధానించి వ్యవసాయంతోపాటు విద్యుత్, పారిశ్రామిక రంగాలను, ఇతర ప్రాధాన్యతగల రంగాలను అభివృద్ధి చేయాలి. దేశ జడిపిలో వ్యవసాయరంగం వాటా 19 శాతమే అయినప్పటికీ, వ్యవసాయం మీద ఆధారపడి అనధికారికంగా 50 నుంచి 60శాతం మంది ప్రజలు జీవిస్తున్న విషయం విదితమే. దేశ ప్రజల తలసరి ఆదాయం 1.97 లక్షలకు పెరిగినట్లు అంచనా. వాస్తవ పరిస్థితులు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 1.33 లక్షల కోట్లు కేటాయిస్తే వర్తమానంలో ఈ మొత్తాన్ని 1.25లక్షల కోట్లకు కుదించడం వ్యవసాయరంగ ప్రాధాన్యతను తగ్గించినట్లుగానే భావించాలి. దేశ అభివృద్ధిలో అన్ని రంగాలు కీలకమే. ఏ రంగాన్ని చిన్నచూపు చూడడం తగదు. ఇక ఇంధన రంగంలో భారతదేశం సముచిత నిర్ణయాలు తీసుకోవాలి. సౌరశక్తిని వినియోగంలోకి తీసుకురావాలి. పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి సారించాలి. రాజకీయాలు అభివృద్ధికి ఆటంకంకారాదు. దేశహితమే అన్ని రాజకీయపక్షాల అంతిమ లక్ష్యం కావాలి. గత రెండు దశాబ్దాల కాలంగా దేశంలో విచిత్రమైన రాజకీయ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రాజకీయ వాతావరణం అభివృద్ధిపై తీవ్రమైన ప్రభావం చూపెడుతున్నది. ఎన్నికలు ముగిసిన తర్వాత సమసిపోవలసిన రాజకీయాలు రాబోయే కాలం కోసం, రాజకీయ భవిష్యత్తు కోసం అధికారమే పరమావధిగా సాగుతున్నాయి. రాజకీయాల్లో ఒకప్పటి విలువలు, స్నేహపూరిత వాతావరణం వర్తమానంలో మచ్చుకైనా కానరావడం లేదు. యువశక్తికి దేశాభివృద్ధిలో కీలక భాగస్వామ్యం కల్పించాలి. దేశ ప్రజల తలసరి ఆదాయం వాస్తవంగా ఉన్నతస్థితికి తీసుకురావాలి. నాణ్యమైన జీవన ప్రమాణాలు నెలకొల్పాలి. ●

> ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

> మంచి ధానుష్కుడు వదిలిన బాణం ఒకర్ని చంపుతుంది. కాని అరాచక రూపంలో ఉన్న మేధావి ఆలోచన దేశాన్నంతటిని నాశనం చేస్తుంది.



చాణక్యుడు

# కులవృత్తులకు పూర్వవైభవం కల్పించలేరా?

దండ్రు కుమారస్వామి

కుల వృత్తులకు పూర్వవైభవం కల్పించాలనే లక్ష్యంగా సిఎం కెసిఆర్ అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ఉమ్మడి పాలనలో దశాబ్దాలుగా నిరాదరణకు గురైన కులవృత్తులకు తెలంగాణ సర్కార్ చర్యలతో ఓ వెలుగు వెలుగుతున్నాయి. స్వరాష్ట్రంలో బిసి కులస్తులు ఆర్థిక స్వావలంబన సాధించేలా కెసిఆర్‌సర్కారు బిసిల సంక్షేమానికి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించడం శుభపరిణామం. చరిత్రలో ఎక్కడా లేని విధంగా గొల్ల కురుమలకు సబ్సిడీలో గొర్రెల పంపిణీ, మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ వంటి ఎన్నోబృహత్తర సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వం తాజాగా మరో కొత్త పథకంతో కుల వృత్తులకు మరింత ఆదరణ తెచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బిసిల ఆర్థిక స్వావలంబనకు అద్భుత అవకాశం బిసి కులవృత్తిదారులు. చేతి వృత్తిదారులకు రూ. లక్ష ఆర్థికసాయం అందించేందుకు రూ. 500 కోట్లు ఇంత పెద్ద మొత్తం కేటాయించడంతో నిరాధారణతో, నిరాశానిస్పృహతో కొనఊపిరితో, కొట్టుమిట్టాడుతున్న కులవృత్తులకు తిరిగి ప్రాణం పోసినట్లు అవుతుంది. కులవృత్తులపై ఆధారపడే కుటుంబాలు ఇకపై వలస కూలీలుగా మారకుండా ఉన్న ఊరిలోనే స్వశక్తితో గర్వంగా తలెత్తుకుని బతుకుతారు. ఈ యేడాది బడ్జెట్‌లో రూ.300 కోట్లను కేటాయించిన ప్రభుత్వం అదనంగా మరో రూ.200కోట్లు కేటాయించింది. రూ.లక్ష ఆర్థికసాయం బిసి కులవృత్తిదారులు, చేతివృత్తిదారుల అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుంది. తెలంగాణలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో కులవృత్తులకు తగిన గుర్తింపు ఇస్తూ గౌరవాన్ని పెంచుతున్నారు. కెసిఆర్ తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలోని యువత ప్రభుత్వఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమ కులవృత్తులను ఆశ్రయిస్తున్నారు. స్వశక్తితో ఎదిగేందుకు రూ. లక్ష ఆర్థిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుంది. తాజాగా ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్ష ఆర్థిక సహాయం కులవృత్తులు చేపట్టిన యువకులకు ఎంతో బాసటగా నిలుస్తుంది. కెసిఆర్ బిసిల ఆర్థిక, సామాజిక అభ్యున్నతే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను పథకాలను అమలుచేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక అవకాశాలను కల్పిస్తున్నారు. కులవృత్తులనే జీవనోపాధిగా చేసుకుని బతుకుతున్న గ్రామాలలోని యువతకు రూ.లక్ష ఆర్థిక సహాయం ఎంతగానో తోడ్పాటును అందిస్తుంది. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నారు. యువత తమలోని ప్రతిభకు పదునుపెట్టి మరింత ఉన్నత స్థితికి చేరేందుకు ఇది ఒక సువర్ణ అవకాశం. ఈ ఆర్థిక చేయూతతో బిసి యువత ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమాజంలో గర్వంగా జీవించాలి. సిఎం కెసిఆర్ తీసుకుంటున్న నిర్ణయాలతో తెలంగాణలో కుల వృత్తులకు తిరిగి పూర్వవైభవం దిశగా అడుగులు వేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో గతపాలకుల నిర్లక్ష్య ధోరణితో కుల వృత్తులు కుంటుపడ్డాయి. కులవృత్తుల మీద ఆధారపడ్డ వారు దుర్భర జీవితాన్ని గడిపారు. జీవనోపాధి కష్టమై పొట్ట చేతపట్టి వలస వెళ్లారు. కనుమరుగైన కులవృత్తులకు బిఆర్ఎస్ ప్రభుత్వం జీవనంపోస్తూ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుంది. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు రూ. లక్ష ఆర్థికసాయం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం. ఇది కులవృత్తిదారులకు ఎంతో లబ్ధి కలిగిస్తుంది. అంపశయ్యపై ఉన్నటువంటి కులవృత్తులకు కెసిఆర్ తిరిగి పునరుజ్జీవం కల్పించడం, బిసిల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ సర్కార్ నిర్ణయాలు తీసుకోవడం శుభపరిణామం. ●

# ప్రజావాక్కు



## ప్లాస్టిక్‌ని పూర్తిగా నిషేధించాలి

విధ్వంసకర అభివృద్ధి ఈ ధరిత్రికి ఎంతో చేటు తెచ్చిపెడుతోంది అనడానికి విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం ఒక మంచి ఉదాహరణ. ఇష్టానుసారంగా వాడే పలుచని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులుపర్యావరణానికి చాలా హానికరం. ఇవి నీరు, భూమి, వాయుకాలుష్యానికి దోహదకారిగా పనిచేస్తున్నాయి. ప్రతిరోజు ఇంట్లో వాడే చెత్త, చెదారం, తిని మిగిలిపోయిన పదార్థాలు ప్లాస్టిక్ సంచుల్లో మూటగట్టి పారవేయడం ఒక అలవాటుగా మారింది. దీనివల్ల మురికికాలువల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. మూగజీవులు తమ ఆకలి తీర్చుకొనేందుకు మూటగట్టిన ప్లాస్టిక్ సంచులను తినడంవల్ల వాటి జీర్ణకోశంచెడిపోయి మరణిస్తున్నాయి. పర్యావరణ కాలుష్యంతో పాటుప్రాణాంతక వ్యాధులకు కారకమవుతున్నప్లాస్టిక్ వినియోగంఏమాత్రం తగ్గడంలేదు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి ప్రత్యామ్నాయపద్ధతులద్వారా అవసరాలను తీర్చుకోవాలని, ప్రాణాంతకంగా మారుతున్న ప్లాస్టిక్ భూతంతో రాబోయే రోజుల్లో పర్యావరణం మరింత దెబ్బతింటుందని పర్యావరణ వేత్తలు, మేధావులు చేస్తున్న హెచ్చరికలను ప్రజలు పట్టించుకోవడం లేదు. నిషేధిత ప్లాస్టిక్‌పై మరింత కఠినంగా వ్యవహరించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సాగునీటి వ్యవస్థను మెరుగుపరచాలి

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలువల వరకు గేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలోఉన్నాయి. అధిక వర్షాలకు ముందుగానే మరమ్మతు, నిర్వహణ పనులు మొదలు పెట్టాలి.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ప్రశ్నించేవారే లేరా?

ప్రజావ్యతిరేక నిర్ణయాల గురించి ప్రశ్నిస్తుంటే తిట్టడమనుకోకూడదు. కాని ప్రధాని మోడీ అలానే అనుకుంటున్నారు. తానే మీ చేసినా ఎవరూ అగడకూడదంటున్నారు. తననెవరూ ఏమీ అనకూడదంటున్నారు. అటుగుతుంటే తిడుతున్నారని వాపోతున్నారు. ఇదెక్కడి చోద్యం. మనం ఉన్నది ప్రజాస్వామ్య దేశంలోనేనా! లేక ఇతర దేశాల్లో ఉన్నామా?

-రాశి, హైదరాబాద్

## పెండింగ్‌లో బిల్లులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరేరకమైన సప్లిమెంటరీ బిల్లులు, జిపిఎఫ్, టిఎస్‌జిఎల్, సరెండర్‌లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్యఅవసరాలకోసం, గృహ నిర్మాణం కొరకు పిల్లల చదువుకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జిపిఎఫ్, టిఎస్‌జిఎల్ఐ నుండి లోన్లు తీసుకోవాలనుకున్నా నెలల తరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్ము అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్‌కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## నకిలీ వైద్యుల ఆటకట్టించాలి

వైద్యులు అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్య కమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారి పేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదు తేదీ, వైద్య విద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈ వెబ్‌సైట్‌ని ప్రతీ ఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీ చేయడం హర్షణీయం. ఇది దేశ ప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీ వైద్యులను, ఆస్పత్రులను గుర్తించడం సులభమవుతుంది. ప్రజలకు మరిన్ని నాణ్యమైన వైద్య సేవలు లభ్యమవుతాయి.

-డి.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

## ప్రజాధనం వృధా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడంవలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు. పాలకులతీరుమారాలి. ప్రజల ఉపయోగపడేపథకాలు చేపట్టాలి.

- కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

# తీరు మారని తెలంగాణ కాంగ్రెస్!

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఎలక్షన్ల తర్వాత కొత్త ఉత్సాహంతో పనిచేస్తుందని జనాల్లోకి వెళ్లింది. కానీ జరుగుతున్నటువంటి పరిణామాలు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ అందులో ఉన్నటువంటి ముఖ్య నాయకుల మధ్య ఐక్యత సమన్వయ లోపంలాంటి అంశాలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తాయని తెలుస్తుంది. కర్ణాటక ఇచ్చినటువంటి తీర్పుతో తెలంగాణలో కూడా అదేస్ఫూర్తితో కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందని కార్యకర్తలు ఆశిస్తున్నారు. అందులో భాగంగా ప్రధానమైనటువంటి కీలక హామీలు, పలు రకాల డిక్లరేషన్లను కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తుంది. ఇంకా కొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నాయి. అయితే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఐక్యత పూర్తిగా లేదనే చెప్పవచ్చు. ఎందుకంటే తెలంగాణ అధ్యక్షుని స్థానంలో ఉన్నటువంటి వ్యక్తిఏదైనా స్టేట్‌మెంట్ ఇస్తే దానికి ప్రతిగా వెంటనే ఆ పార్టీ రాష్ట్రనాయకులు స్పందిస్తున్నారు. అలాసంపాదించడంలో ఎటువంటి సంకోచం లేకుండా బాహాటంగానే అధ్యక్షుని మాటలను తిరస్కరిస్తూ వాళ్ల అభిప్రాయాన్ని స్వేచ్ఛగా ప్రకటిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో పార్టీలైన్‌కు లోబడి రాష్ట్ర నాయకులు పనిచేయట్లేదని చెప్పాలి. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి, గ్రూపు రాజకీయాలు ఇవన్నీ కొన్ని సంవత్సరాల నుంచి ఉందని చెప్పుకోవచ్చు. కొన్ని నెలలోవచ్చే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటక లాగా విజయాన్ని సాధించాలని ధీమాతో ఉన్నప్పటికీ కాంగ్రెస్‌పార్టీలో ఉన్నటువంటి పలు అంతర్గత సమస్యలు కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తల్లో ఉన్నటువంటి జోష్ రాష్ట్రనాయకుల్లో, ద్వితీయ శ్రేణి నాయకుల్లో అంతగా కనపడడం లేదు. ఎందుకంటేకొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు కేడర్ బలంగా ఉన్నప్పటికీ కూడా అక్కడ ఉండేటువంటి నాయకత్వం పటిష్టంగాలేకపోవడం కూడా కాంగ్రెస్‌కి ప్రధాన సమస్య. ముఖ్యంగా యువ నాయకులపై సీనియర్ నాయకుల ఆధిపత్యం గాని, డామినేషన్ ఇంకా తగ్గలేదు. ఇది కూడా ఒక సమస్యగా చెప్పవచ్చు. 2018ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పలు పార్టీలతో కూటమిగా ఏర్పడి చివరి నిమిషంలో అభ్యర్థుల ఎంపికలో విఫలమైందని చెప్పుకోవచ్చు. చాలా తక్కువ సమయంలోనే అభ్యర్థులను ప్రకటించడం పూర్తిస్థాయిలో ప్రచారం చేసుకోలేకపోవడం అదేవిధంగా కూటమిలోఉన్నటువంటి పొత్తులకు అనుకూలంగా బలమైన అసెంబ్లీ స్థానాల్లో పెద్దగా ప్రభావం లేని అభ్యర్థులను నిలబెట్టడం లాంటి అంశాలు కాంగ్రెస్‌పార్టీ అపజయానికి కారణాలుగా పేర్కొనవచ్చు. అయితే ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీఅభ్యర్థుల ఎంపికలు గాని, నియోజకవర్గాల ఫోకస్‌పై పెద్దగా దృష్టి పెట్టడం లేదా? లేకపోతే గత ఎన్నికల్లో మాదిరిగానే చివరి నిమిషంలో అభ్యర్థులను ఎంపిక చేద్దామని ఉన్నారా అనే విషయం అర్థంకావడం లేదు. కానీ గత ఎన్నికల మాదిరిగా అభ్యర్థులను తక్కువ సమయంలో ప్రకటిస్తే మళ్లీ కాంగ్రెస్ 2018 ఫలితాలని చూడవలసి వస్తుంది. ఈ విషయంలో అధికార పార్టీ చాలా ముందస్తుగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు పార్టీ సంబంధించినటువంటి ఇన్‌డైరెక్ట్‌గా ప్రచారం కూడా చేసుకుంటుంది. మరోపక్క బిజెపి కూడా పలు కార్యక్రమాల ద్వారా ప్రజల్లో వెళ్లాలని తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఏదిఏమైనా కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమాతో మాజీ మంత్రులు, లోక్‌సభ మాజీ నాయకులు, రాష్ట్రస్థాయి వివిధ పార్టీలకు సంబంధించిన బలమైన లీడర్లు కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నప్పటికీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాళ్లని పూర్తిస్థాయిలో మనస్ఫూర్తిగా అంగీకరించట్లేదా లేకపోతే వారికి పోటీ వస్తున్నారనే అయోమయంలో ఉన్నారా అనే సందేహాలు వస్తున్నాయి. గ్రూపు రాజకీయాలు, ఐక్యంగా ఉండేలా, పార్టీలైన్ దాటి మాట్లాడకుండా ఉండడం లాంటి చిన్న పనులు చేస్తే కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లను సాధించడానికి ఆస్కారం ఉంటుంది. అయితే టికాంగ్రెస్ పార్టీలో జరుగుతున్నటువంటి పరిణామాల దృశ్య కాంగ్రెస్ పార్టీకి శత్రువు కాంగ్రెస్ పార్టీనా అనే భావన కలుగుతుంది. అదే విధంగా కాంగ్రెస్‌పార్టీలో ఉన్నటువంటి రాష్ట్ర నాయకులు మేమంటే మేము ముఖ్యమంత్రి అభ్యర్థి అని పలువేదికల ద్వారా పలు ఇంటర్వ్యూలలో లేకపోతే అనధికార చర్చాగోష్టుల్లో ప్రకటించుకుంటున్నారు. కానీ అలా ప్రకటించుకునే రాష్ట్రస్థాయి నేతలు కూడా నేడు అసెంబ్లీ ఎన్నికల్లో లేదా లోక్‌సభ ఎన్నికల్లో కూడా గెలవలేని స్థానంలో ఉన్నారని ప్రజలవాదన. అయితే ఈ గ్రూపు రాజకీయాలు ఐక్యత లాంటిఅంశాలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి చాలాఅవసరం. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రిపై వ్యవసాయంపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా బయట, కాంగ్రెస్‌లో అంతర్గత దుమారానికి దారి తీశాయని తెలుస్తుంది. కర్ణాటకలో ప్రవేశపెట్టిన అటువంటి ఐదు గ్యారంటీలు, ఇక్కడ ప్రకటించేటువంటి హామీలు, డిక్లరేషన్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయవు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి అంతర్గత కుమ్ములాట, గ్రూపు రాజకీయాలు విచ్చలవిడిగా పార్టీలైన్ దాటి ఆరోపణలు చేసుకునేటువంటి పద్ధతి ఎప్పుడైతే మారుతుందో అప్పుడు మాత్రమే కాంగ్రెస్‌పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంటుంది. లేకపోతే మళ్లీ గత ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ పార్టీ చవి చూస్తుంది. ఏదిఏమైనప్పటికీ కూడా ఈసారి వచ్చే ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి చాలా ముఖ్యమైనవిగా పేర్కొనవచ్చు. ఎందుకంటే ఈసారి గనుక కాంగ్రెస్‌పార్టీ గెలిచి అధికారంలోకి రాకపోతే ఇప్పుడుఉన్నటువంటి యువతకు కాంగ్రెస్‌పార్టీ ఒకప్పుడు అధికారంలో ఉన్నదని చెప్పుకోవడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. కర్ణాటకలో అక్కడి కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలే కాకుండా వారి ఐక్యతకూడా కర్ణాటకలో కాంగ్రెస్‌పార్టీ విజయానికి ఒక కారణంగా దోహదపడింది. కాబట్టి తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కూడా అదే ఐక్యతతో అదే రకమైనటువంటి స్ఫూర్తితో పనిచేస్తేతప్ప, ఎక్కువ సీట్లని గెలవలేరు. అదేవిధంగా ఎంతసేపు రాష్ట్ర నాయకుల గొడవలు, అసమ్మతి, గ్రూపు రాజకీయాలు తప్ప కార్యకర్తలను, గ్రామాల్లో ఉన్న నాయకులని పట్టించుకోవడం లేదని, యువ నాయకులని పూర్తిస్థాయిలో తయారు చేయడంలో కాంగ్రెప్‌పార్టీ ఫోకస్ చేయట్లే దని విమర్శలు వస్తున్నాయి. ●



ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మూడేళ్ల చిన్నారి చేతిలో పేలిన తుపాకి యేడాది వయసున్న చెల్లి మృతి

**వాషింగ్టన్, జులై 18:** అమెరికాలోని కాలి ఫోర్నియాలో దారుణం చోటు చేసుకుంది. సోమ వారం ఓ చిన్నారి పొరపాటున తన సోదరిని చంపుకుంది. ఇంట్లో గన్‌తో ఆటలాడుతూ పొరపాటున ట్రిగ్గర్ నొక్కింది. దీంతో అక్కడే ఆడు కుంటున్న చెల్లి తలలో నుంచి బుల్లెట్ దూసు కెళ్లింది. రక్తపుమడుగులో పడిపోయిన సోదరిని చూసి ఎమర్జెన్సీకి ఫోన్ చేసింది. దీంతో ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. బుల్లెట్ గాయంతో రక్తపు మడుగులో పడి ఉన్న యేడాది చిన్నారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే పాప అప్పటికే చనిపోయిందని వైద్యులు ప్రకటించారు. కాలి ఫోర్నియాలోని శాన్ డియాగో కౌంటీ ఫాల్ బ్రూక్ లో అమెరికా కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.30 గంటలకు ఈ ఘోరం జరిగింది. మూడేళ్ల చిన్నారి తన యేడాది వయసున్న చెల్లితో కలిసి ఆడుకుంటూ తుపాకీ ట్రిగ్గర్ నొక్కింది. దీంతో ఎదురుగా కూర్చున్న పాప తలలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. సమాచారం అందడంతో వెంటనే అక్కడకి చేరుకున్నామని పోలీసులు తెలి పారు. పాప ప్రాణాలు కాపాడేందుకు శాయ శక్తులా ప్రయత్నించామని, అయితే ఆసుపత్రికి తరలించేలోగా చనిపోయిందని వివరించారు. అయితే ఇంట్లో పెద్దవాళ్లు ఏమయ్యారు. చిన్నారి చేతికి గన్ ఎలా వచ్చిందని దర్యాప్తు జరుపు తున్నామని పోలీసులు తెలిపారు.



# కేరళ మాజీ సిఎం ఊమెన్ చాందీ కన్నుమూత

**తిరువనంతపురం, జులై 18:** కేరళ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ దిగ్గజ నేత ఊమన్ చాందీ(79) మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులో చికిత్స పొందుతూ మంగళవారం వేకువ ఝామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆయన తనయుడు చాందీ ఊమెన్ తన ఫేస్‌బుక్ ద్వారా ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఊమన్ చాందీ రెండుసార్లు కేరళకు సిఎంగా పనిచేశారు. కేరళ అసెంబ్లీకి 12 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఏకైక రికార్డు కూడా ఈయన సొంతం. ఆయన పార్థీవ దేహాన్ని తిరువనంతపురానికి ప్రజా సందర్శనార్థం తరలించారు. స్వస్థలం కొట్టాయంలోనే ఆయన అంత్యక్రియలు జరుగనున్నట్లు తెలిసింది. కేరళ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కే. సుధాకరన్‌తో పాటు జాతీయ స్థాయిలోనే కాంగ్రెస్ నేతలు పలువురు ఊమెన్ చాందీ మృతికి సంతాపం ప్రకటించారు. విపక్షాల భేటీ నేపథ్యంలో బెంగళూరులోనే ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు ఉన్నారు. దీంతో అంత్యక్రియలకు హాజరయ్యే అవకాశాలూ కనిపిస్తున్నాయి. 1943 అక్టోబర్ 31వ తేదీన ఊమెన్ చాందీ కొట్టాయం జిల్లా పుతుప్పల్లిలో జన్మించారు. విద్యార్థి దశ నుంచే ఆయన రాజకీయాల్లో అడుగుపెట్టారు. కాంగ్రెస్ యువ విభాగం కేరళ స్టూడెంట్స్, యూనియన్‌లో క్రియాశీలక సభ్యుడిగా వ్యవహరించారు. కొట్టాయం, చంగనసెర్రీలో ఆయన ఉన్నత విద్యను అభ్యసించారు. ఎర్నాకులం ప్రభుత్వ న్యాయ కళాశాలలో న్యాయవిద్యను పూర్తిచేశారు. కెఎస్‌యు ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనంతరం నేరుగా ఆయన ఎమ్మెల్యేగా పుతుప్పల్లి స్థానం నుంచి పోటీ చేసి నెగ్గారు. 1970 నుంచి పుతుప్పల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ఆయనే ఎమ్మెల్యే. 1970, 1977, 1998, 1982, 1987, 1991, 1996, 2001, 2006, 2011, 2016, 2021లో 12 సార్లు ఎమ్మెల్యేగా నెగ్గారు. 2004–2006 మధ్య, ఆపై 2011–16 మధ్య రెండు పర్యాయాలు ఆయన కేరళకు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2006–11 మధ్య కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. సిఎంగానే కాదు, మంత్రిగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గానూ ఆయన పనిచేశారు. కరుణాకరణ్, ఏకే ఆంటోనీ ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో, లేబర్, హోం, ఆర్థిక శాఖ మంత్రిగా ఊమెన్ చాందీ పనిచేశారు. కేరళ అసెంబ్లీకి సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి మాత్రమే కాదు, ఐక్యరాజ్యసమితి నుంచి ప్రజా సేవలకుగానూ అవార్డు అందుకున్న వ్యక్తి కూడా ఊమెన్ చాందీ కావడం విశేషం. చివరి రోజుల్లో ఆయన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్‌గా ఉన్నారు. ఊమెన్ చాందీ భార్య పేరు మరియమ్మా, ముగ్గురు సంతానం ఉన్నారు వీళ్లకు.

**గొప్ప నేతను కోల్పోయాం.. ఊమెన్ చాందీ మృతిపై ప్రధాని సంతాపం**

కేరళ మాజీ సిఎం, కాంగ్రెస్ సీనియర్ నేత ఊమెన్ చాందీ మృతిపై ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం వ్యక్తం చేశారు. ఊమెన్ చాందీ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. కేరళ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన నిరాడంబరమైన వ్యక్తి. ఒక గొప్ప వ్యక్తిని మనం కోల్పోయాం. ఇది చాలా బాధాకరం. మేమిద్దరం ఆయా రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా కొనసాగుతున్న సమయంలో మా మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. ఆ తర్వాత నేను ఢిల్లీకి వెళ్లిపోయాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను' అని ప్రధాని సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గతంలో ఆయనతో దిగిన ఫోటోలను ప్రధాని ట్విట్టర్‌లో షేర్ చేశారు.

# బ్రిజ్‌భూషణ్‌కు మధ్యంతర బెయిల్



**న్యూఢిల్లీ,జులై 18:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకేసులో జాతీయ రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు ఢిల్లీ రౌస్ అవెన్యూకోర్టు మధ్యంతర బెయిల్‌మంజూరు చేసింది. 25 వేల వ్యక్తిగత పూచీకత్తుతో రెండురోజుల బెయిల్ ఇచ్చింది. ఆతడి సన్నిహితుడు సమాఖ్య కార్యదర్శి వినోద్ తోమర్‌కకు కూడా మధ్యంతర బెయిల్ వచ్చింది. బ్రిజ్‌భూషణ్ తమను లైంగికంగా వేధించాడని ఆరోపిస్తూ వినేశ్‌ఫొగట్, సాక్షి మాలిక్‌సహా పలువురు మహిళా రెజ్లర్లు ఆందోళన చేపట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఢిల్లీపోలీసులు ఆతడిపై కేసులునమోదుచేసారు. వినోద్ తోమర్‌పైనా వివిధ సెక్షన్లకింద కేసులుపెట్టారు. వాటిపై దర్యాప్తుచేపట్టి జులై 15న కోర్టులో ఛార్జిషీటు దాఖలుచేసారు. ఈ క్రమంలోనే ఈకేసులో నిందితుడుపై విచారణ జరిపేందుకు తగిన సాక్ష్యాలున్నాయని కోర్టు వెల్లడించింది. జులై 18న కోర్టుముందు హాజరుకావాలని బ్రిజ్‌భూషణ్‌తోపాటు వినోద తోమర్‌కు కూడాకోర్టు సమన్లు జారీచేసింది.

# కుమారుడి ఫీజు కోసం ఆత్మహత్య చేసుకున్న తల్లి!

**చెన్నై, జులై18:** ప్రభుత్వం నుంచి పరిహారం పొందడానికి ఓ మహిళ వేగంగా వస్తున్న బస్సుకు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకుంది. కుమారుడి కాలేజీ ఫీజు కట్టేందుకు డబ్బు అవసరం పడడమే అందుకు కారణం. ఈ ఘటన తమిళనాడులో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సేలం జిల్లాకు చెందిన పాపతి (39) తన కుమార్తె, కుమారుడుతో నివాసముంటోంది. స్థానిక కలెక్టర్ ఆఫీసులో పారిశుద్య కార్మికురాలిగా పనిచేస్తోంది. అతికష్టం మీద కుటుంబాన్ని నెట్టుకొస్తోంది పాపతి. భర్త లేకపోవడంతో 15 ఏళ్లుగా ఒంటరిగా పిల్లల్ని పోషిస్తోంది. పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని వారిని ఉన్నత చదువులు చదివిస్తోంది. కుమార్తె ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. కుమారుడు పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్నాడు. కుమారుడికి కాలేజీ ఫీజు కట్టేందుకు డబ్బు తన దగ్గర లేకపోవడంతో తెలిసిన వారిని సహాయం అడిగినా ఎక్కడా అప్పు పుట్టలేదు. తాను చనిపోతే ప్రభుత్వం కొంత డబ్బును పరిహారంగా కుటుంబానికి పరిహారంగా అందిస్తుందని, కుమారుడిని ప్రభుత్వమే చదివిస్తుందని ఆమెను ఒకరు తప్పుదోవ పట్టించారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పాపతి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. వేగంగా వస్తున్న బస్సుకు ఎదురెళ్లి ఢీకొంది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దీన్ని ముందుగా ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంగా పరిగణించారు. కానీ ఇదంతా అక్కడున్న సిసి కెమెరాల్లో రికార్డు అవడంతో అసలు నిజం బయటకొచ్చింది. తన తల్లిపై వస్తున్న వార్తలను కుమారుడు కొట్టిపారేసాడు. తన ఫీజు కట్టేందుకు తన బంధువులు సాయం చేశారని తెలిపాడు.

# వర్షాకాల సమావేశాలకోసం ప్రభుత్వం నేడు అఖిలపక్ష సమాశం

**న్యూఢిల్లీ, జులై 18:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీ ప్రారంభం అవుతుండటంతో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం బుధవారం నిర్వహించనున్నది. పార్లమెంటు సమావేశాలకు ముందు అన్ని రాజకీయ పక్షాలతోను సమావేశం కావడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే బిల్లులు, చర్చించే అంశాలపై ఈ సమావేశంలో అధికారపక్షం ప్రస్తావనకు తెస్తుంది. సమావేశాలు సజావుగా సాగేందుకువీలుగా ప్రభుత్వం అన్ని విపక్షాల సహకారం కోరడం రివాజు. మణిపూర్ హింసపై నిరసనలు, ఢిల్లీ ఆర్డినెన్స్ ఇతర అంశాలు కాంగ్రెస్ ఆధ్వర్యంలోని విపక్షం ప్రస్తావనకు తీసుకురానున్నది. అదే విధంగా రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్‌థంకర్‌కూడా అన్ని రాజకీయ పక్షాల సమావేశం నిర్వహించనున్నారు. అయితే అనేక మంది నాయకులు అందుబాటులో లేకపోవడంతో సమావేశం వాయిదాపడింది.

# సౌదీ ప్రధానితో భారతీయ కుటుంబం లిఫ్ట్‌లో కలవడంతో ప్రధానితో సెల్ఫీలు

**దుబాయ్, జులై 18:** సాధారణంగా దేశాన్ని పాలించే పాలకులు కట్టుదిట్టమైన భద్రతా సిబ్బంది మధ్య బయటకు వస్తారు. సామాన్య ప్రజలు వారిని కలవాలంటే ఎన్నో అపాయింట్‌మెంట్లు కావాలి. చెకింగ్‌లను దాటుకుని వెళ్లాలి. కానీ ఇవేవీ లేకుండా దుబాయ్‌లో ఓ భారతీయ వ్యాపారవేత్త



కుటుంబానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రధానితో మాట్లాడే అవకాశం లభించింది. దీంతో ఆ కుటుంబం సంభ్రమాశ్చర్యాలకు గురైంది. ముంబయికి చెందిన భారతీయ వ్యాపారవేత్త వెల్త్ రీసెర్చ్ ఏజెన్సీ హురున్ ఇండియా వ్యవ స్థాపకుడు అనాస్ రెహామాన్ జునైద్. అతని కుటుంబం ఇటీవల దుబాయ్‌ను సందర్శించడానికి వెళ్లింది. స్థానిక అట్లాంటిస్ ది రాయల్ హోటల్‌కు వెళ్లారు. అక్కడ 22వ అంతస్తుకు వెళ్లేందుకు ఎలివేటర్ ఎక్కగా ఉన్నట్లుండి యుఎఇ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ అక్కడకు వచ్చారు. సాధారణంగా ప్రధానులు మాల్స్, హోటల్స్‌కు వస్తే అక్కడ సెక్యూరిటీని పెంచుతారు కదా! కానీ అవేమీ లేకుండానే మక్తూమ్ ఓ సామాన్య పౌరుడిలా వచ్చారు. లిఫ్ట్‌లో జునైద్ కుటుంబం ఉన్నా వారిని బయటకు పంపకుండా ప్రధాని కూడా లోపలికి వెళ్లారు. దేశ పాలకుడు తమ పక్కన లిఫ్ట్‌లో ఉండేసరికి జునైద్ కుటుంబం ఆశ్చర్యపోయింది. ఈ ఫొటోలను జునైద్ తన ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ తన ఆనందాన్ని పంచుకున్నాడు. అంత గొప్ప వ్యక్తి మాతో కలిసి లిఫ్ట్‌లో రావడం మా జీవితంలో మరిచిపోలేనిది. ఆయన చాలా నిరాడంబరమైన వ్యక్తి. మాతో సరదాగా మాట్లాడారు. మా పిల్లలతో నేను ఎవరో మీకు తెలుసా? అని అడిగారు. స్నేహపూర్వకంగా దగ్గరకు తీసుకుని ముచ్చటించారు. నా భార్య సెల్ఫీ అడగగానే నో చెప్పకుండా మాతో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చారు. మా కుటుంబ వివరాలు అడిగారు. అసలు ఆయనను కలిసి మాట్లాడిన విషయం ఇప్పటికీ నమ్మలేకపోతున్నాం. ఆయన ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటారని విన్నాం కానీ మేము దాన్ని స్వయంగా చూశాం. ఈ పర్యటన మా జీవితంలో మచిరిపోలేని మధురమైన జ్ఞాపకం అని జునైద్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# యజమాని కోసం పెంపుడు జాగిలం ఎదురుచూపులు

**యానాం, జులై 18:** పెంపుడు జాగిలాలు ఎంత విశ్వాసపాత్రంగా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. విశ్వాసానికి మారుపేరుగా నిలుస్తాయి. యజమానులతో వాటి అనుబంధం ఎంత బలంగా ఉంటుందో ఒక ఘటన రుజువుచేసింది. యానాంలో ఇటీవల ఒక యువతి ఆత్మహత్యకు పాల్పడింది. గోదావరి నది బ్రిడ్జిపైకి వెళ్లిన ఆ యువతి చెప్పులు విడిచి నదిలో దూకి బలవన్మరణానికి పాల్పడింది. ఆ సమయంలో యువతి పెంపుడు కుక్కకూడా అక్కడే ఉంది. అయితే యువతి ఆత్మహత్యకు పాల్పడిందన్న విషయం తెలియని ఆ మూగజీవి ఆ చెప్పులవద్దనే కూర్చుని ఎదురుచూస్తోంది. రాత్రిపగలు ఆశునకం చెప్పులవద్దే కూర్చుని ఉండటం చూసినవారు ఎంతోచలించి పోయారు. గతంలో కూడా ఇలాంటి సంఘ టనలు రెండు జరిగాయి. డబ్బులకోసం,



ఆస్తికోసం కుటుంబసభ్యులే ఒకరినొకరు హత్యచేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో ప్రేమ విశ్వాసమే శ్వాసగా తన యజమానికోసం ఎదురుచూసిన ఆశునకం మానవాళికి ఎన్నో పాఠాలు నేర్పుతోంది. ఈఘటనలో ఆ యువతి విడిచిన చెప్పులదగ్గరే ఉండి జాగిలం అరుస్తుండటంతో స్థానికులు అప్రమత్తం అయ్యారు. పోలీసులతో కలిసి గోదావరిలో గాలింపుచర్యలుచేపట్టి మృతదేహం వెలికితీసారు. యువతి కుటుంబసభ్యులు వచ్చి ఆ శునకాన్ని తీసుకువెళ్లేవరకూ అది అక్కడే ఉండిపోయింది. ఇంతకూ చనిపోయిన యువతిపేరు మందాగికాంచన అని పోలీసులు గుర్తించారు. ఆమె యానాంరేవు రోడ్డులో నివసిస్తోంది. ఏం సమస్యలు వచ్చాయో తెలియదు కానీ ఆమె బాలయోగి వారధిపైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.

# అసోం వరదల్లో లక్షకుపైగా నిరాశ్రయులు 17 జిల్లాల్లో 441 గ్రామాల్లో వరద భీభత్సం

**గువాహతి, జులై 18:** అస్సాం వరదల్లో ఇప్పటివరకూ ఎనిమిది మంది మృతిచెందినట్లు ప్రభుత్వంప్రకటించింది. సోనిత్‌పూర్‌జిల్లాలో వరదనీటిలో మరొక వ్యక్తి కొట్టుకునిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. ఇప్పటివరకూ వరదల కారణంగా లక్ష మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.



అస్సాం రాష్ట్ర ఉపద్రవ నివారణ ప్రాధికార సంస్థ వివరాలప్రకారం ఇప్పటివరకూ 1,11, 258 మంది నిరా శ్రయుల యమ్యారు. బార్‌పేట, బిశ్వనాథ్, బొంగై గాంవ్, చిరాంగ్, దారంగ్, ధేమాజి, దిబ్రూఘర్, గోలా ఘాట్; కామ్‌రూప్, కామ్ రూప్(ఎం), లఖింపూర్, మజౌలి, మోరిగాంవ్, నాగాంవ్, నాల్‌బరి, శివసాగర్,సోనిత్‌పూర్ ప్రాంతాలు ఇప్పటికీ వరదప్రభావానికి గురై ప్రజలు అల్లాడుతున్నారు. గోల్‌ఘాట్ జిల్లా, శివసాగర్, ధెమాజి జిల్లాలు పూర్తిగా దెబ్బతిన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దిఖోవు నది శివసాగర్‌లో ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తోంది. దిసాంగ్, బ్రహ్మపుత్ర నదులు కూడా ప్రమాదస్థాయిని అధిగమించినట్లు ప్రభ్తువం ప్రకటించింది. నాజిరాలో కూడా మృతులు మరింతగా ఉన్నారు. మొత్తం 91,797 పశువులు వరదనీటిలోనే చిక్కుకునిపోయాయి. మౌలికవనరులు దెబ్బతిన్నాయి. రోడ్లు, వంతెనలు, నదీఒడ్డున ఉన్న గట్లు, తొమ్మిదిజిల్లాల్లో దెబ్బతిన్నాయి. మరో ఎనిమిది ప్రాంతాల్లో కోతకు గురయ్యాయి. 441 గ్రామాల్లో వరద ప్రభావం ఎక్కువగా ఉంది. మొత్తం 32 రెవెన్యూసర్కిళ్లు, 17 జిల్లాల్లో ఈ ప్రకృతి విలయం తాండవించింది. మొత్తం 85 పునరావాస శిబిరాలను ఏర్పాటుచేసి 3152 మందిని ఆ శిబిరాలకు తరలించారు.

# జి20 ఆర్థికమంత్రుల సదస్సులో భారత్‌చైనా ఆర్థిక మంత్రుల భేటీ


**గాంధీనగర్,జులై 18:** భారత్‌లో జరగనున్న జి20 సమావేశాల్లో భాగంగా జరిగిన మూడో జి20 ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సమావేశలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చైనా ఆర్థిక మంత్రి లియూకున్‌తో చర్చలుజరిపారు. వివిధ ప్రభుత్వాల ఆర్థికవ్యవస్థలు, ద్రవ్యోల్బణం, వాణిజ్యం,



మంచి వాణిజ్యవాతావరణం, ఆర్థికవృద్ధి,సమగ్ర అభివృద్ధి అంశాలుగా ఆర్థికమంత్రులు సదస్సులో చర్చించారు. జి20 దేశాల సదస్సుకు అధ్యక్షత వహిస్తున్న భారత్‌ను ఈసందర్భంగా చైనా ఆర్థిక మంత్రి ప్రశంసించారు. ఇప్పటికే అనేక ఫలితాలను భారత్ సాధించిందన్నారు. ఇరువురు మంత్రులు జి20 ఆర్థికవిభాగం అజెండా అంశాలను చర్చించారు. అంతర్జాతీయ స్థాయిలోప్రపంచస్థాయి బ్యాంకులను అభివృద్ధిచేయడం, అంతర్జాతీయ స్థాయిలో రుణబలహీనతలు, ఆర్థిక సమ్మిళితంకోసం ప్రపంచ భాగస్వామ్యం వంటి అంశాలను కీలకంగా చర్చించారు. అలాగే ఈ సదస్సులోనే లీకున్ జి20 స్వతంత్ర నిపుణుల బృందం కృషిని ప్రశంసించారు. భారత అధ్యక్షతన జరుగుతున్న జి20 సదస్సులోనే ఈ అంతర్జాతీయ బ్యాంకుల ఏర్పాటుపై కసరత్తులుజరగడం సంతోషకరమని అన్నారు. అలాగేచైనా జి20 గ్రూపులో సుస్థిర ఆర్థిక లక్ష్యాల కార్యనిర్వాహక గ్రూపుకు సహఛైర్మన్‌గా వ్యవహరించడం ముదా వహమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో మూడో జి20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సమావేశంనిర్వహించారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థ, సుస్థిర ఆర్తిక వనరులు, మౌలికవనరులు, అంతర్జాతీయ పన్నుల వ్యవస్థ వాటిపై ఈ సమావేశంలో చర్చించారు.

# జమ్మూకాశ్మీర్‌లో ఆపరేషన్ త్రినేత్ర-2, నలుగురు ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్, జులై 18:** జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ త్రినేత్ర–2 సత్ఫలితాలను ఇస్తోంది. ఇప్పటి వరకు నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు. సోమవారం రాత్రి 11.30 సమయంలో భద్రతా దళాలు సింధార ప్రాంతంలో డ్రోన్లను ఎగురవేసి గస్తీ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదుల కదలికలను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. మంగళవారం ఉదయం వరకు భారీగా కాల్పులు చోటు చేసుకొన్నాయి. ఈ ఆపరేషన్‌ను భారత సైన్యం ప్రత్యేక దళాలు, రాష్ట్రీయ రైఫిల్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టాయి. పూంఛ్‌లోని సురాన్ కోట్ సమీపంలో సింధార, మైదాన గ్రామాల్లో నలుగురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సైన్యం పేర్కొంది. వీరి వద్ద ఎకే–47 తుపాకులు, పలు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకొన్నారరు. వీరు రాజౌరి, పూంఛ్ ప్రాంతాల్లో భారీగా దాడులు చేయడానికి వచ్చినట్లు వెల్లడించారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో విదేశీయులున్నట్లు సైన్యం తెలిపింది. వీరి స్థావరంలో గ్రనేడ్లు కూడా ఉన్నట్లు వెల్లడించింది. తాజాగా ప్రత్యేక దళం, సైన్యం కాలాఝూలా అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టింది. దీంతోపాటు పూంఛ్ ప్రాంతంలో ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు.



# రాహుల్ గాంధీ పిటిషన్ జులై 21న సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ, జులై 18:** మోడీ ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేసిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. దీనిపై జులై 21న విచారణ చేపడుతామని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈ కేసులో సెషన్స్ కోర్టు విధించిన రెండేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ రాహుల్ వేసిన స్టే పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు ఇటీవల కొట్టేసింది. దీంతో ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఈ పరువు నష్టం కేసు నమోదైన విషయం విదితమే. దీనిపై విచారణ చేపట్టిన ట్రయల్ కోర్టు, ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఈ యేడాది మార్చిలో తీర్పు వెలువరించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం, పార్లమెంటు సభ్యులు ఏదైనా కేసులో దోషిగా తేలి, కనీసం రెండేళ్ల శిక్ష పడితే అనర్హత వేటు పడుతుంది.

దీంతో ట్రయల్ కోర్టు తీర్పు వెలువడిన 24 గంటల్లోనే రాహుల్‌పై అనర్హత వేటు వేస్తూ లోక్‌సభ సచివాలయం నిర్ణయం తీసుకుంది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. దీంతో సెషన్స్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆయన గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసులో రాహుల్ గాంధీకి కిందికోర్టు శిక్ష విధించడం సరైనదేనని హైకోర్టు తెలిపింది. కింది కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ రాహుల్ పిటిషన్‌ను కొట్టేసింది.

# అమెరికా రహస్యాలన్నీ రష్యా మిత్రదేశానికి లీక్!

**వాషింగ్టన్, జులై 18:** అమెరికాకు చెందిన సైనిక రహస్యాలు, మ్యాప్‌లు, పాస్‌వర్డ్‌లు ఉన్న లక్షలకొద్దీ ఈ మెయిల్స్ రష్యా మిత్రదేశమైన మాలి చేతికి దక్కాయి. దీనంతటికి ఒక టైపింగ్ తప్పు కారణమైంది. సాధారణంగా అమెరికా సైన్యం తమ బృందాలతో కమ్యూనికేషన్ల కోసం ఎంఐఎల్ అనే ఎక్స్‌టెన్షన్ ఉన్న డొమైన్ వాడుతుంది. కానీ చాలా సందర్భాల్లో అమెరికా సైన్యంలోని మారు మెయిల్ చేసే సమయంలో పొరపాటున ఎంఎల్ అని టైపు చేసేవారు. దీంతో ఆ మెయిల్స్ మొత్తం మాలి డొమైన్‌కు వెళ్లాయి. వీటిల్లో అమెరికా ఆర్మీ చీఫ్ పర్యటనలో బసచేసే హోటల్ గది నంబర్ల వంటివి కూడా



ఉన్నాయి. ఈ విషయాన్ని జోహన్నస్ జుర్బిర్ అనే డచ్ వ్యాపారవేత్త గుర్తించారు. అతడు మాలి డొమైన్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నాడు. దాదాపు పదేళ్ల నుంచి లక్షల సంఖ్యలో మెయిల్స్ వచ్చినట్లు అతడు వివరించాడు. తొలుత తమ డొమైన్‌లో లేని మెయిల్స్ అడ్రస్‌లకు కూడా ఎంఎల్ ఎక్స్‌టెన్షన్‌తో మెయిల్స్ రావడాన్ని గమనించాడు. ఆ తర్వాత ఇవి పొరపాటున వస్తున్నట్లు గమనించాడు. దీంతో ఇటువంటి మెయిల్స్‌ను ఓ చోటకు చేర్చడానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ఈ ఏడాది జనవరి నుంచి ఇటువంటివి 1,17,000 ఈమెయిల్స్ వచ్చాయి. వీటిల్లో అమెరికా సైన్యానికి చెందిన మ్యాప్‌లు, పాస్‌వర్డ్‌లు, సైనికుల మెడికల్ రికార్డులు, స్థావరాల ఫొటోలు, స్థావరాల్లో సిబ్బంది సంఖ్య, నౌకాదళ కదలికలు, నౌకల్లో సిబ్బంది వివరాలు, పన్ను వివరాలు వంటి సున్నితమైన సమాచారం ఉంది. మెయిల్స్ దారి మళ్లుతున్న విషయంపై అతడు చాలాసార్లు అమెరికా ప్రభుత్వాన్ని హెచ్చరించాడు. వీటిల్లో అమెరికా సైనిక సిబ్బంది, సైన్యంతో కలిసి పనిచేసే ట్రావెల్ ఏజెంట్లు, ఇంటెలిజెన్స్ సిబ్బంది, ప్రైవేటు కాంట్రాక్టర్లు, ఇతరులు పంపిన మెయిల్స్ అధికంగా ఉన్నాయి. కొన్నాళ్లక్రితం అమెరికా ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ జేమ్స్ మెక్‌కాన్వేలీ ఇండోనేషియాలో పర్యటించారు. ఆ పర్యటనలో ఆయన బసచేసిన రూమ్ నంబర్ల సంఖ్యలతో సహా ఉన్న ఈ మెయిల్ కూడా దారి మళ్లింది. దీనిలో గ్రాండ్ హయత్ జకార్తలోని రూమ్ కీ కలెక్షన్ కూడా ఉన్నట్లు సమాచారం. మాలి ప్రభుత్వంతో జోహన్నస్ జుర్బిర్ కాంట్రాక్టు సోమవారంతో ముగిసింది. దీంతో మాలి ప్రభుత్వమే నేరుగా ఈ డొమైన్‌ను ఆధీనంలోకి తీసుకొంది. దీంతో దారి మళ్లిన అమెరికా ఈమెయిల్స్ ఆ దేశం సిబ్బంది చూసే అవకాశం ఉంది. ఇప్పటికే రష్యాకు చెందిన వాగ్నర్ గ్రూప్ గతేడాది నుంచి మాలిలోనే ఉంది. ఉక్రెయిన్ యుద్ధానికి అవసరమైన కీలక పరికరాలను రవాణా చేయడానికి దీనిని కీలకమార్గంగా వాడుకొంటోంది. వాస్తవానికి వాగ్నర్ గ్రూప్ ప్రధాన ఆయుధం సైబర్ దాడులే. అలాంటి గ్రూప్ చేతికి ఇవి దక్కితే అమెరికాకు తిప్పలు తప్పవు. మరోవైపు ఈ విషయాన్ని మాలి డొమైన్‌కు వెళుతున్న ఈ మెయిల్స్‌ను బ్లాక్ చేసినట్లు తెలిపారు.

# ఐఆర్సీటిసి టికెట్‌తోపాటే ఇక ప్రమాదబీమా

**న్యూఢిల్లీ, జులై18:** ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ వెబ్‌సైట్ సాయంతో రోజుకు దాదాపు 15 లక్షల మంది ప్రయాణికులు టికెట్లు బుక్ చేసుకుంటూ ఉంటారు. ఇందులో ప్రతి ఒక్కరూ బీమా ప్రయోజనాలకు అర్హులే. కానీ టికెట్ బుక్ చేసుకునే తొందరలో ప్రమాద బీమాను ఎంపిక చేసుకోవటం మర్చిపోతుంటారు. దీంతో ఏదైనా జరగరానిది జరిగినప్పుడు బీమా ప్రయోజాలకు దూరమవుతారు. బాలేశ్వర్ రైలు ఘటననే ఉదాహరణగా తీసుకుంటే ఆ రైల్లోని చాలా మంది ప్రయాణికులు బీమాను ఎంపిక చేసుకోలేదు. దీంతో అందరి ప్రయాణికులకు బీమా సదుపాయాన్ని అందించాలనే ఉద్దేశంతో ఇండియన్ రైల్వే టికెట్ బుకింగ్‌లో చిన్న మార్పు తీసుకొచ్చింది. కేవలం 35 పైసలకే లభించే బీమా సదుపాయాన్ని డిఫాల్ట్ చేసింది. ఐఆర్‌సిటిసితాజా నిర్ణయంతో వెబ్‌సైట్ , యాప్‌లో టికెట్ బుక్ చేసుకునే సమయంలో ట్రావెల్ ఇన్సూరెన్స్ కోసం బీమా ఆప్షన్ పక్కనున్న టిక్ బాక్స్‌ను ప్రత్యేకంగా ఎంచుకొనే పనిలేదు. ఇక నుంచి ఈ ఆప్షన్‌ను ఐఆర్‌టిసిడిఫాల్ట్‌గా ఇస్తోంది. దీంతో టికెట్లు అయిపోతాయేమో అనే తొందరలో బీమా సదుపాయాన్ని ఎంపిక చేసుకోలేదని చింతించాల్సిన పనిలేదు. అయితే ఈ ప్రయోజనాలను వద్దనుకున్న వారు మాత్రం ఆ టిక్ మార్క్‌ను తీసేయవచ్చు. భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ నియమాల ప్రకారం ఏ సంస్థ కూడా బీమాను



డిఫాల్ట్‌గా ఇవ్వరాదు. ఐఆర్‌సిటిసికి మాత్రం వెసులుబాటు ఇచ్చింది. ఈ బీమాను ఎంచుకుంటే ప్రయాణికుడికి రూ.10 లక్షల బీమా సదుపాయం లభిస్తుంది. రైలు ప్రమాదంలో మరణిస్తే లేదా శాశ్వతంగా అంగవైకల్యం ఏర్పడి మరే పని చేయలేని పరిస్థితి ఎదురైతే బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు అందిస్తారు. తీవ్రంగా గాయపడిన అంగవైక్యం ఏర్పడినప్పుడు రూ.7.5 లక్షల వరకు బీమా సొమ్ము పొందవచ్చు. క్షతగాత్రులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2 లక్షల వరకు అందిస్తారు. బీమా పాలసీని ఎంచుకున్న ప్రయాణికులు నామినీ వివరాలను జత చేయాల్సి ఉంటుంది.

నామినీదారు లేదా ప్రయాణికులు ఈ బీమాను క్లైమ్ చేసుకోవాలనుకుంటే సంబంధిత పత్రాలను తీసుకుని దగ్గర్లో ఉన్న బీమా సంస్థను సంప్రదించాలి. ప్రమాదం జరిగిన నాలుగు నెలల్లో బీమా తీసుకున్న వ్యక్తి వీటి ప్రయోజనాలను పొందుతారు. ఒకవేళ నామినీ వివరాలు అందకపోయినా నామినీ వ్యక్తి చనిపోయినా వారసులు ఈ బీమా ప్రయోజనాలు పొందుతారు.

## జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ పరిష్కారంలో

# సత్యసాయి జిల్లాకు ప్రథమ స్థానం

**శ్రీసత్యసాయిజిల్లా, జూలై 18, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష కార్యక్రమాలను శ్రీసత్యసాయి జిల్లా నందు చాలా చక్కగా అమలు చేస్తున్నారని, రాష్ట్ర స్థాయిలో కూడా జిల్లా పనితీరు ప్రథమ స్థానంలో ఉండడం హర్షణీయమని జిల్లా స్పెషల్ ఆఫీసర్, ఏపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు ప్రశంసించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష అమలుపై జిల్లా కలెక్టర్‌తోపాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌ఓ కొండయ్యలతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో క్రింద జిల్లాకు సంబంధించి 2,578 గ్రీవెన్స్‌లు రాగా, 2,280 గ్రీవెన్స్‌లు పరిష్కరించి 88% గ్రీవెన్స్‌లో పరిష్కరించడంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. గ్రీవెన్స్‌లను మరింత ఎక్కువ నాణ్యతగా పరిష్కరించాలని, ప్రజల సంతృప్తి మరింత పెరిగేలా పురోగతి చూపించాలన్నారు. గ్రీవెన్స్‌లు రిజెక్ట్ కాకుండా ప్రత్యేక దృష్టితో పరిశీలించాలని, అత్యున్నతస్థాయికి తీసుకెళ్లిన తన సమస్య పరిష్కారం కాలేదని దరఖాస్తు దారుడు భావించరాదన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులంతా గ్రామాల్లోను, వార్డ్ స్థాయిలో ఈ కార్యక్రమాల అమలుతీరు ఎలా ఉందనేది పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులు ఫీడ్‌బ్యాక్ ఎలా ఉంది ఖచ్చితంగా తెలుసుకోవాలన్నారు. జగనన్న సురక్ష సంతృప్తికర స్థాయిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయా? లేదా? అనేది పరిశీలనచేయడం జరుగుతోందని, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఈ సర్వేలో పూర్తిగా పాల్గొనేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో సీజనకు అనుగుణంగా సమస్యలు వస్తుంటాయని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల పరిధిలో సర్వేనిఉపయోగించుకొని శాఖపరమైన యాక్టివిటీలను చేపట్టాలని, అందులో అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వేలో మన దృష్టికి వచ్చిన వివిధ సర్వేను పరిష్కారానికి కృషి చేయాలని, టెక్నాలజీ వల్ల చాలా విషయాలు వేగంగా జరుగుతున్నాయని, ఈ విషయాల్లోపై ప్రజలకు క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కల్పించాలన్నారు. దీనితో పాటు మరింత విస్తృతంగా ఏం చేయవచ్చో ఆలోచించాలని, గ్రామసభలు పూర్తి కావస్తున్నందున సమాచారాన్ని పూర్తిగా ఆయా శాఖల పనితీరు మెరుగుపరుచుకునేందుకు వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఇంటిని సర్వే చేసి సమాచారాన్ని సేకరిస్తున్నామని, వచ్చే యేడాది పాటు ఏం చేయాలి?ఏ శాఖ పరిధిలో ఎలాంటి యాక్టివిటీలుచేపట్టవచ్చు, ఏ ప్రాంతంలో ఎలాంటి ప్రత్యేక అవసరాలు ఉన్నాయి! గ్రామాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకునేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధమైతే వచ్చే 5 నుండి 10 సంవత్సరాల వరకు అది ఉపయోగపడుతుందని, శ్రీ సత్యసాయి జిల్లా కొత్తగా ఏర్పడిందని, ఎక్కడ ఏ అవసరం ఉంది అనేది ఇంటింటికి వెళ్లినప్పుడు తెలుస్తుందని, ఆ ప్రాంతం హౌస్‌హోల్డ్ అవసరాలు ఏంటి అనేది తెలుసుకుంటే మంచి పరిపాలన అందించవచ్చన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం, గ్రీవెన్స్ అర్జీలు బియాండ్ ఎస్.ఎల్.ఏలో వెళ్ళకుండా గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి అన్ని సచివాలయాల పరిధిలో పెద్దమొత్తంలో పూర్తి చేయడం జరిగిందని, జిల్లాలో 3.08 టోకెన్లు రైజ్ చేసి 90 శాతానిపైగా సర్వీస్ రిక్వెస్ట్ క్రింద నమోదుచేయడం జరిగిందన్నారు. సర్వీస్ రిక్వెస్ట్‌లను నాణ్యతగా, గడువులోపు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నామన్నారు. మంగళవారం 36 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 70 శాతంపైగా జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. మిగిలిన సచివాలయాల్లో కూడా పక్కాగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి కె.వి.ఎన్.చక్రధర్ బాబు




# ఒంగోలులో ఫ్లెక్సీల రగడ

## - కాబోయే ముఖ్యమంత్రి జూనియర్ ఎన్టీఆర్ అంటూ ఫ్లెక్సీల ఏర్పాటు

## - ఇది వైఎస్సార్సీనాయకుల పనే టిడిపి ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్

**ఒంగోలు,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన ఒంగోలు టిడిపి ఫ్లెక్సీల రగడ జరిగింది. సోమవారం అర్ధరాత్రి ఒంగోలులోని పలు ప్రాంతాల్లో కాబోయే ముఖ్యమంత్రి జూనియర్ ఎన్టీఆర్ అంటూ ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. దీంతో రాజకీయంగా చర్చనీయాంశమైంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పేరుతో జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒంగోలులో జూనియర్ ఎన్టీఆర్ పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటుకావడంపై రాజకీయంగా రచ్చ జరుగుతుంది. ఇదిలా ఉండగా మంగళవారం స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వైకాపా నాయకుల తీరును తీవ్రస్థాయిలో తప్పుపట్టారు. ఒంగోలులోని వైకాపాకు చెందిన సాంబశివరావు ప్రమేయంతోనే ఈ ఫ్లెక్సీల ఏర్పాటుజరిగిందని ధ్వజమెత్తారు. అదే విధంగా ఫ్లెక్సీల ఏర్పాటులో వాలెంటీర్ల పాత్ర ఉందని ఆరోపించారు. కొంతమంది పోలీసులు అండ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అండతోనే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

సాంబశివరావు అనే వ్యక్తి బాలినేని ప్రణీత్‌రెడ్డికి ముఖ్య అనుచరుడని ఆయన ఆరోపించారు. ఈ విషయాలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టిసారించి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు. కనిగిరిలో కూడా ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో కానిస్టేబుల్ పాత్ర ఉందన్నారు.

కాగా తెలుగుతమ్ముళ్ళు వాటిని మంగళవారం తొలగించడంతో ఆ విషయం సద్దుమణిగింది.

# గుంతకల్లు-ధర్మవరం రైల్వే గేటు ఆర్‌యుపి పనులు ప్రారంభం

## - రోడ్ మ్యాప్ రూపొందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## - కసాపురం వంతెన విస్తరణ సర్వే ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, జులై 18 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలోపట్టణ నడిబొడ్డున ఉన్న ధర్మవరం గేట్‌తోపాటు, గుంతకల్లు-పత్తికొండ-కోడుమూరు-కర్నూలు రోడ్ మార్గంలోని కసాపురం రైలు వంతెనల వద్ద నిత్యం పెరుగుతున్న రైళ్లు, రోడ్డు ట్రాఫిక్‌లను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ చర్యలకు శ్రీకారం చుట్టాయి. ముందుగా నిర్ణయించిన కార్యక్రమంలోభాగంగా, రైల్వేనిబంధనల మేరకు వీటిపై రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబి)లను నిర్మించాల్సి ఉంది. అయితే నిబంధనలు ప్రకారం కేంద్ర రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం వ్యయాన్ని భరించి వీటి నిర్మాణం చేపట్టేందుకు రైల్వే శాఖ సిద్ధంగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిధుల లేమితో మిన్నకుండిపోయింది. దీతో లెవెల్ క్రాసింగ్ గేట్ల వందశాతం ఎత్తివేత లక్ష్యం పూర్తి కాకపోవడంతో రైల్వే బోర్డు ఒత్తిడి తీవ్రంగా ఉండటంతో రైల్వే భద్రతా నిధులతో, పూర్వపు గుంతకల్లు-ఆలూరు రోడ్డు మార్గంలో గుంతకల్లు-గూళ్లపాలెం రైల్వే స్టేషన్‌ల మధ్య కిలోమీటర్ నెంబర్ 278/5-6 వద్ద గల ప్రత్యేక మ్యాన్డ్ లెవెల్ క్రాసింగ్ గేట్ నెంబర్ 157 మీదుగా ప్రతిరజూ 2018 జూలై నాటికి నిత్యం తిరిగే 01,06,560 వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘ చర్యలు, సమావేశాల అనంతరం, జూన్ 27న స్థానిక ఈద్గా ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సమక్షంలో ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, మున్సిపల్, రైల్వే అధికారులు పాల్గొన్న ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాన్ని నిర్వహించారు. స్థానికుల అభిప్రాయ సేకరణ దరిమిలా తుదకు స్థానిక ధర్మవరం గేట్‌ను ఆర్‌యుబిగా మార్చాలని నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగా రూపొందించిన రోడ్ మ్యాప్ మేరకు (రహదారి విస్తరణ పటం రేఖాచిత్రం) గుంతకల్లు పట్టణం నుంచి ఆలూరు వెళ్లే మార్గంలో పట్టణ ప్రముఖ చిల్డ్రన్స్ స్పెషలిస్టు డాక్టర్ విరేష్ కుమార్ క్లినిక్ ప్రక్కన గల స్టాండర్డ్ బిల్డింగ్ నీడ్స్ హార్డ్‌వేర్‌షాపు నుంచి, గేట్ అవతలి భాగంలో టిబి బంగ్లా వెళ్లే మార్గంలో గుడ్ హెల్త్ కేర్ క్లినిక్ వరకు ఆర్‌యుబి నిర్మించేందుకు రైల్వే, మున్సిపల్ అధికారులు నిర్ణయించి తమ ఆమోదాన్ని రోడ్ మ్యాప్‌పై సంతకాలు చేసి మార్కింగ్‌లు సైతం చేశారు. ఇదిలా ఉండగా, ఈ మార్గం మొత్తం నిడివి 60 అడుగులు, వీటిలో ఆర్‌యుబి కోసం కేటాయించింది. రైలు మార్గం ప్రాంతంలో ఇరువైపులా రెండేసి మార్గాలను (టూవే) 20ప్లస్ 20 అడుగులతో కలిపి మొత్తం 40 అడుగులతో రద్దు నిర్మిస్తుండగా, రోడ్డుకు ఇరువైపులా పదేసి అడుగుల చొప్పున వెరసి 20 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం కలిపి 60 అడుగులతో ధర్మవరం గేట్‌ను ఆర్‌యుబి మార్చాలని నిర్ణయించారు. దీంతో ఈ ప్రాంతంలో దాదాపుగా నివసించే 80కిపైగా కుటుంబాల తమ తమ నివాస స్థలాలను ప్రభుత్వానికి త్యాగం చేయాల్సిన తప్పని సరి పరిస్థితి. ఇందుకుగాను మార్కెట్‌లో ప్రభుత్వ నిర్ణీత ధర మేరకు రైల్వే శాఖ నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తోంది.

ముంబై-చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలో, గుంతకల్లు-తిమ్మణ్ణచెర్ల రైల్వేస్టేషన్‌ల మధ్య గుంతకల్లు-పత్తికొండ-కోడుమూరు-కర్నూలు రోడ్డు మార్గంలోని కసాపురం రైల్వే వంతెన విస్తరణ పనులకై రైల్వే, మున్సిపల్ అధికారులు, సంయుక్తంగా మంగళవారం సర్వే నిర్వహించారు. రాబోయే రోజుల్లో ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే ఇంజినీరింగ్, మున్సిప్ టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనల మేరకు రెండు ఆధార స్తంభాలతో (స్పాన్‌లతో) కసాపురం వంతెన విస్తరణ పనులను చేపట్టేందుకు ఈ సర్వేను నిర్వహించారు.

# గుంతకల్లు-రాయచూర్ పాసింజర్ రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 18 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో జరుగుతున్న నాన్ ఇంటర్‌లాకింగ్‌సాంకేతిక పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పాసింజర్ రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

గుంతకల్లు నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07799 ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 19, 20 తేదీల్లోను, అలాగే రాయచూరు నుంచి గుంతకల్లు రావలసిన ప్రత్యేక ప్యాసింజర్ నెంబర్ 07800 రైలు సర్వీసులను ఈ నెల 20, 21 తేదీల్లో రద్దు చేశారు.

# జగన్‌పాలనలో అవినీతికి తావులేదు: ఎంపి విజయసాయిరెడ్డి

**అమరావతి, జూలై 18, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగేళ్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ కూడ రాలేదని రాజ్యసభసభ్యుడు, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన సోషల్‌మీడియాలో పలు అంశాలపై స్పందించారు.. జగన్ పాలనలో నిధులు అత్యంత పారదర్శకంగా వినియోగం జరుగుతోందని అన్నారు.. ఎక్కడా ఎటువంటి ఆరోపణలకు ఆస్కారం లేకుండా సాగుతోందని అన్నారు. రైతులు ఎన్నడూ లేనంత ధీమాగా మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, ఆసరాలేని వారంతా జగన్ ఎప్పటికీ సిఎం గానే ఉండాలని కోరుకుంటున్నారని చెప్పారు. ప్రతిపక్షం ప్రజలకోసం, ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఉద్యమిస్తాయని ,నిబద్ధతతో నిలబడే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. ఆంధ్ర టిడిపిలో మాత్రం విచిత్రమైన వాతావరణ కన్పిస్తోందని అన్నారు.. విఫలనేత చంద్రబాబు కోసం అంతా పోగవుతారని, ఆయన ఊ అనగానే ఉత్తుత్తి ఉద్యమాలు, హాస్యాస్పదన ప్రదర్శనలు చేస్తారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ని లాబీయింగ్‌లు చేసినా ఎన్డీయే కూటమి సమావేశానికి టిడిపికి ఆహ్వానం రాలేదన్నారు..

ఈ విషయంలో బిజెపిలోకి పంపించిన కోవర్టులు శతవిధాలా ప్రయత్నించి భంగపడ్డారని చెప్పారు. చంద్రబాబు తాను ఏ గట్టున ఉన్నాడో తెలియని పరిస్థితిలో కుమిలిపోతున్నారనిఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అవకాశవాద రాజకీయాలకు ఎప్పటికైనా మూల్యం చెల్లించక తప్పదని చెప్పారు.

# ఆటో బోల్తా పడి ఇద్దరు మృతి పలువురికి గాయాలు

**పెద్ద అడిశర్లపల్లి, జూన్ 18, ప్రభాతవార్త:** ప్రమాదావశాస్తు ఆటో అదుపుతప్పి బోల్తా పడి ఇద్దరు మృతి పలువురికి గాయలు ఆయన సంఘటన మండలంలోని అజ్మాపురం గ్రామ శివార్లులో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది, గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొండమల్లేపల్లి నుండి అజ్మాపురం వస్తున్న ఆటో అజ్మాపురం గ్రామ సమీపంలో రోడ్డు వెంబడి ఫైబర్ చాంబర్ ఏర్పాటు కోసం త్రవ్వగా మిలిగిన మట్టిని దిబ్బను చదును చేయకపోవడంతో ఆటో డ్రైవర్ వేగంగా మట్టి కుప్పను ఎక్కడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో ఆటో ఉన్న కోట్టాలగడ్డతండాకు చెందిన జటవత్ గాసియా 60సం, అజ్మాపురం గ్రామాన్నికి చెందిన మంగిలిపల్లి మంగమ్మ 55సం, అక్కడిఅక్కడే ఇద్దరు మృతి చెందారు, ఆటోలో ఆరుగురు ప్రయాణీకులు ఉండగా మరో నలుగురికి స్వల్పగాయాలు అయ్యాయి,

మృతి చెందిన గాస్య పడమటి తండా వద్ద కిరిణం షాపు నిర్వహిస్తుండగా మంగమ్మ భర్త గత ఏదు సందత్సరాల క్రితమే మృతి చెందాడు, ఈటో వ్యక్తి మితిమిరిన వేగంతో పాటు అజాగ్రత్త నడపండతో అదుపుతప్పి ఐదు పల్టీలు కొట్టడంతో ప్రమాద తీవ్రత పెరిగిన్నట్లు భావిస్తున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ శ్రీనివాస్ ఎస్ఐ ర ంజిత్‌రెడ్డి పరిశీలించారు మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్! రంజిత్‌రెడ్డి తెలిపారు.



లాజ్‌ఏంజిల్స్‌లోజరిగిన కార్యక్రమంలో ఎన్నారైలతోపాటు టిడిపి నేత పరిటాల శ్రీరామ్ తదితరులు

# హైదరాబాద్‌లో ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహం ఏర్పాటు

## - లాస్‌ఏంజిల్స్‌లోఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ వెల్లడి

**అమరావతి, జూలై 18, ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌లో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహాన్నిఏర్పాటు చేసే మహత్ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీచైర్మన్ టిడి జనార్ధన్ వెల్లడించారు. ఈమేరకు ఆయన లాస్ ఏంజిల్స్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహనిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.. ఎన్టీఆర్ కీర్తి ఆ చంద్రతారార్కం ఉండాలనే ఉద్దేశ్యంతోనే కమిటీ నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు.. ఎన్టీఆర్ ప్రసంగాలను రెండు సంపుటాలుగా, ఎన్టీఆర్ వ్యక్తిత్వంపై శకపురుషుడు ప్రత్యేక సంచిక వెలువరించామని తెలిపారు. ఎన్టీఆర్ సినిమా జీవితం రోజుల్లోనే ప్రజల కష్టాలు, కన్నీళ్లు తుడిచారని, ప్రజా సేవే పరమార్థంగా భావించారని అన్నారు.. ఆ సేవాగుణమే ఆయన్ని రాజకీయాల్లోకి వచ్చేలాచేసిందన్నారు. లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో బాలబాలికల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వెయ్యి మంది సామర్థ్యం ఉన్న ఆడిటోరియంకు సుమారు 1350 తెలుగు కుటుంబాలు, ఎన్టీఆర్ అభిమానులు తరలిరావటం ఆనందంగా ఉందన్నారు. తొలుత శరత్‌కామినేని నివాసంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడి జనార్ధన్, అట్లూరి అశ్విన్ పాల్గొన్నారు.

# కుటుంబ రాజకీయాలే విపక్ష కూటమి : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జులై 18:** దేశంలోని విపక్షాలన్నీ కూడా కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని, వారి ఫోకస్ అంతా ఒకే కుటుంబంపై ఉంటుందని, దేశంపై ఎంతమాత్రం ఉండదని, వారికంటూ ముందు కుటుంబం ఆతర్వాతనే దేశం అని ప్రధానిమోడీధ్వజమెత్తారు. అవినీతి వారి లక్ష్యమని, అతిపెద్ద కుంభకోణం, భారీ అవినీతి వ్యక్తి, అలాంటివారే ఉన్నతపదవులకోసం తహతహలాడుతున్నారని ఆయన అన్నారు. అండమాన్‌న్ నికోబార్ దీవుల్లోని వీర్‌సావర్కార్ ఎయిర్‌పోర్టులో కొత్త టెర్మినల్‌ను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యం అంటేనే ప్రజలకోసం, ప్రజలచేత, ప్రజలమనుగడకోసమని అయితే విపక్షాల మంత్రం మాత్రం కుటుంబంకోసం, కుటుంబంచేత, కుటుంబప్రయోజనాలకోసం అని అర్థం వస్తుందని ఎద్దేవాచేసారు. 26 విపక్షాలు బెంగళూరులోనిర్వహించిన సమావేశాన్ని పరిగణనలోనికి తీసుకుని మోడీ పైవ్యాఖ్యలుచేసారు. ప్రస్తుతం నిర్వహించిన విపక్ష కూటమి సమావేశం అంటే కరుడుగట్టిన అవినీతిపరుల సమావేశం అని ఎద్దేవాచేసారు. వీరి కలయిక అంతాకూడా అవినీతిని ప్రోత్సహించేందుకేనని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు డిఎంకెకు క్లీన్‌చిట్ ఇచ్చాయని, తమిళనాడులో అవినీతికేసులున్నా ఆపార్టీకి క్లీన్‌చిట్ ఇచ్చారన్నారు. వామపక్షాలు, కాంగ్రెస్‌కూడా పశ్చిమబెంగాల్ ఎన్నికల హింసపై మౌనంగా ఉన్నాయని, వారి కేడర్‌పై దాడులుచేసినా మౌనంగా ఉన్నాయన్నారు. దేశంలో నిరుపేదల సంక్షేమం, చిన్నారుల సంక్షేమం వారికి పట్టదన్నారు. వారి కనీస ఉమ్మడిప్రణాళిక మొత్తం కుటుంబ అవినీతికోసమేనని, ఆయన అన్నారు. ఈ వంశపారంపర్య రాజకీయాలు కొనసాగిస్తున్న పార్టీలు 'కుటుంబ'మంత్రంతోనే ముందుకుపోతున్నాయన్నారు. వారందరికీ కుటుంబమే ప్రాధాన్యమని దేశంపట్టదని మోడీ ఎద్దేవాచేసారు. పోర్టుబ్లయర్‌లో 710 కోట్లతోనిర్మించిన టెర్మినల్‌తో ద్వీపకల్ప రాష్ట్రం ఇతర దేశంలోని నగరాలకు లింక్ ఏర్పాటుతుందన్నారు. మొత్తం 40,800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో టెర్మినల్‌భవనంనిర్మించారు. సాలీనాసుమారు 50 లక్షల ప్రయాణీకులు రాకపోకలకు అనువుగా ఈ టెర్మినల్ ఉంటుంది. మొత్తం టెర్మినల్ 100శాతం లైటింగ్ 12 గంటలపాటు అందిస్తుందని, స్కైలైట్లు ఏర్పాటుచేసినట్లు వివరించారు.

# సీనియర్ అసిస్టెంట్ పోస్టులు విఆర్వోలతో భర్తీ చేయాలి

**విజయవాడ, జులై 18, ప్రభాతువార్త' :** ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో వన్‌టైమ్ సెటిల్మెంట్‌గా (విఆర్‌వో) విలేజి రెవెన్యూ ఆఫీసర్లతో భర్తీ చేయాలని, గత రేషియోను 70శాతానికి పెంచాలని సిఎం వైఎస్ జగనో మ్రహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విజ్ఞప్తి చేసింది. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్‌ను సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎం.అప్పలనాయుడు, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటికే సిఎం ఆదేశాలతో విఆర్వోల సీనియర్ అసిస్టెంట్ పదోన్నతి, సర్వీస్ రూల్స్ అమెండ్‌మెంట్, కారుణ్య నియామకాలు, గ్రేడ్-2 నుండి గ్రేడ్-1 ప్రమోషన్, జాబ్ చార్ట్ తదితర అంశాలపై అనేక ఉత్తర్వుల్ని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి విజయం సాధించారు. ఆ మేరకు సిఎంను కలిసి ధన్యవాదాలు తెలిపి, శాలువతో సత్కరించారు. ఆ క్రమంలో రెండో విడత అధ్యక్షులుగా ఎన్నికైన భూపతిరాజు రవీంద్ర రాజును, ప్రదాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడును సిఎం అభినందించారు. కార్యక్రమంలో వీరితో పాటు రెవెన్యూ జెఎసి చైర్మన్ వాసా దివాకర్ పాల్గొన్నారు.

# సిఎం జగన్‌తో కె.రహేజా గ్రూపు ప్రెసిడెంట్ నీల్ రహేజా భేటీ

**విజయవాడ,జూలై18,ప్రభాతవార్త ప్రతినిధి:** కె.రహేజా గ్రూపు ప్రెసిడెంట్ నీల్ రహేజా మంగళవారం సీఎం జగన్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. తాడేపల్లి సీఎం వ్యక్తగత కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌తో కె.రహేజా గ్రూపు ప్రెసిడెంట్ నీల్ రహేజా కొద్దిద సేపు ముచ్చటించారు. విశాఖలో రూ.6లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇనార్బిట్ మాల్ నిర్మించనున్నారు. మూడేళ్ళలో కె.రహేజా గ్రూపు ప్రతినిధులు ఇనారి ్బల్ మాల్స్ సీఈవో రజనీష్ మహజన్, కె,రహేజా గ్రూప్ ఆంధ్రా, తెలంగాణా చీఫ్ ఆపరేటింగ్ గోనె శ్రావణ్‌కుమార్ తదితర అధికారులతో చర్చించారు. పరిశ్రమల పెట్టుబడికి ఏపీ ప్రభుత్వం అందించే సహకారం రాయితీల గురించి సీఎం జగన్ కె.రహేజా గ్రూపు ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు. ఏపీ ప్రభుత్వ విధానాలు నచ్చిందునే ఇక్కడ పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చిన కె.రహేజా గ్రూపు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాద్, ఏపీఐఐసీ ఎండీ ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు. కె.రహేజా గ్రూపు ప్రెసిడెంట్ నీల్ రహేజాను సీఎం జగన్ ఉచిత రీతిన సత్కరించి, వెంటేశ్వరరస్వామి ప్రతిమను అందించారు.



# దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలి విపక్ష కూటమి 'ఇండియా' సంయుక్త తీర్మానం




**బెంగళూరు, జులై 18:** ఇండియాపేరిట ఆవిర్భవించిన విపక్ష పార్టీల ఐక్యకూటమి దేశవ్యాప్తంగా కులగణన జరగాలని డిమాండ్‌చేసింది. మైనార్టీలపై జరుగుతున్న దాడులు, మతవిద్వేషాలను రెచ్చగొట్టేధోరణులను ఆమూలాగ్రం అరి కట్టాలని తీర్మానించింది. మహిళలు, దళితులు, గిరిజనులు, కాశ్మీరీ పండిట్లపై జరుగుతున్న దాడులను ఇండియా నేతలు ఖండించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని గద్దెదించడమే లక్ష్యంగా జరుగుతున్న ఇండియా కూటమి భవిష్యత్ కార్యాచరణకోసం 11 మంద ఇసభ్యులతోకూడిన కమిటీని నియమించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రకటించారు. భారత రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు ఐక్యకూటమి సంయుక్తంగా తీర్మానించింది. భారత గణతంత్ర వ్యవస్థను వ్యూహాత్మకంగా బిజెపి దెబ్బతీస్తోందని నేతలు పేర్కొన్నారు. లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, లౌకికవాదం నాలుగు రాజ్యాంగానికి మూల స్తంభాలని వాటిని బిజెపి కూల్చివేస్తోందని నేతలు ఆందోళన వ్యక్తంచేసారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులపై జరుగుతున్న దాడులను ఖండించింది.

బిజెపి ఒక వ్యవస్థీకృత నేరవిభాగంగా తయారయిందని, అణిచివేత కుట్రలను సంయుక్తంగా ఎదుర్కోనాలని, ప్రతిఘటించి ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని తీర్మానించింది. సంప్రదింపులు, ప్రజాస్వామ్య విలువలు, భాగస్వామ్యయుతమైన వైఖరితోనే సుపరిపాలన సాధ్యం అవుతుందని ఇండియా కూటమి తీర్మానించింది.

# సంగమేశ్వరం ప్రాజెక్టు మేమే పూర్తిచేస్తాం

## - యువగళం పాదయాత్రలో నారా లోకేష్

### - లోకేష్‌ను కలిసి సమస్యల వినతులు అందించిన పొన్నలూరు మండల ప్రజలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** సంగమేశ్వరం ప్రాజెక్టు మేమే పూర్తిచేస్తామని నారా లోకేష్ పాదయాత్రలో వెల్లడించారు. ప్రకాశం జిల్లాలో రెండో రోజు సాగిన యువగళంలో కొండపి నియోజకవర్గ ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం కె అగ్రహారం బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం టిడిపి కంచుకోటన్నారు. కొండపి రూపురేఖలు మార్చిన గొప్పనేత దామచర్ల ఆంజనేయులు అన్నారు. కొండపిలో పొగాకు బోర్డును నాడు స్వర్గీయ ఎన్టీఆర్ ఏర్పాటుచేశారన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు జగన్ చేసింది ఏమిలేదన్నారు. వెలుగొండ పూర్తిచేస్తామని మాటలు చెప్పారే తప్ప నేటికి పూర్తిచేయలేదన్నారు. ఇప్పటికి 6సార్లు తేదీలు మార్చారన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టును నాశనం చేశారన్నారు. కొండపిని అభివృద్ధిని చేసింది టిడిపినేనన్నారు. ప్రశాంతంగా ఉన్న కొండపిని అరాచకాలకు అడ్డాగా వైకాపా నాయకులు మార్చారన్నారు. కొండపిలో వైకాపాకు ఇంచార్జిలను మారుస్తూ ఒకటి, రెండు, త్వరలో మూడో వ్యక్తిని నిమమించే పరిస్థితి ఏర్పడిందన్నారు. దళిత ఎమ్మెల్యే స్వామి నియోజకవర్గ అభివృద్ధికి పోరాడుతుంటే అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో స్వామిని భారీ మెజారిటీ గెలిపించాలని ప్రజలను కోరారు. కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండలం బాలిరెడ్డిపాలెం, కోటపాడు, కల్లూరివారిపాలెం, జెడ్‌మేకపాడు, ఒరుగంటివారిపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో సంగమేశ్వరం ప్రాజెక్టు మా ప్రాంతానికి మంజూరు చేశారని, మా గ్రామాలు ముంపు ప్రాంతంలో ఉండటంతో బ్రిడ్జి కూడా మంజూరు చేశారని, 15 ఏళ్ల గడుస్తున్నా ప్రాజెక్టు, బ్రిడ్జి రెండు నిర్మించలేదని అన్నారు. మా గ్రామస్తులంతా బ్రిడ్జి దాటి ఓవి రోడ్డుకు రావాలని, బ్రిడ్జి ప్రాజెక్టుతో ముడిపడి ఉన్నందున మాకు చాలా సమస్యగా ఉందని అన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక ఓవి రోడ్డు వెళ్లడానికి ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసి మా సమస్యలను పరిష్కరించాలని అన్నారు.



లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై 68.294 కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక నాలుగో వంతు కూడా ఖర్చు చేయలేదని అన్నారు. టీటీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సంగమేశ్వరం ప్రాజెక్టు, బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అన్నారు. ఓవి రోడ్డుకు వెళ్లడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా చెరువుకొమ్ముపాలెంలో లోకేష్‌ను పొగాకు రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. మెట్ట ప్రాంతాల్లో పొగాకు, కంది, మినుము వంటి మెట్ట పంటలపైనే ఆధారపడిన మా సమస్యలు పరిష్కరించాలని కోరారు. 20 ఏళ్ళుగా పొగాకు బ్యారన్లకు కొత్తగా లైసెన్సులు మంజూరు చేయడంలేదని, మంజూరుకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య, దామచర్ల జనార్ధన్, గొట్టిపాటి రవికుమార్, నూకసాని బాలాజీ తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

# డిఎస్సీ ప్రకటించకపోతే ప్రగతిభవన్ ముట్టడి

## టీచర్ల నియామకంలో నిర్లక్ష్యం వహించిన సర్కార్

### సిఎం కెసిఆర్‌కు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** డిఎస్సీ నోటిఫికేషన్ వారం రోజులలో ప్రకటించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. నీళ్ళు, నిధులు, నియామకాలు నినాదంతో సాగిన ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చడంలో ప్రాధన్యత చూపడంలేదని తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు బహిరంగలేఖ రాస్తు భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అసహనంను వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ హయాంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులను అక్కడే వదిలేశారు. మిగులు రాష్ట్రంను అప్పుల కుప్పగా మార్చారు.అనవసర ఆర్భాటాలకు పోయి ప్రజాధనం వృథా చేస్తున్నారు. తొమ్మిదేళ్ళలో ఇచ్చిన నోటిఫికేషన్లు ఎన్ని? భర్తీ చేసిన ఉద్యోగాలు ఎన్ని ? ఇదిగో అదిగో అంటూ నిరుద్యోగుల్ని ఊరించి వారిని నిండా ముంచారు ముఖ్యంగా టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేశారని సిఎంను లేఖలో కొమటిరెడ్డి నిందించారు. 2016, 2017,2020లో మూడుసార్లు మాత్రమే టెట్ నిర్వహించగా లక్షలాది మంది అర్హత పొంది నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో వేలసంఖ్యలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

2020లో డిసెంబర్‌లో డిఎస్‌సి నోటిఫికేషన్ వేస్తానని ప్రకటించారు ఇప్పటికి నోచుకో లేదు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ హయాంలో ఆరునెలకు ఒక టెట్, రెండేళ్ళకు ఒక డిఎస్‌సి నోటిఫికేషన్ వేసేవారమని చరిత్రను తన లేఖలో ఆవిష్కరించారు. మీ హయాంలో నిరుద్యోగం పెరిగిపోయింది. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ధర్నాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

## భార్యను గొంతు నులిమి చంపాడు

**మిరుదొడ్డి, జులై 18, ప్రభాతవార్త :** కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు.. భార్యను గొంతు నులిమి హత్య చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మండలం చల్మెడకు చెందిన రేణుక, తిరుమలయ్య కుమార్తె భవాని(23)ని మిరుదొడ్డికి చెందిన పూస కనకరాజుతో సంవత్సరం క్రితం పెళ్లి చేశారు. అయితే కొద్దిరోజులుగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండడంతో వారం క్రితం కులపెద్దల సమక్షంలో పంచాయితీ చేశాక తల్లిదండ్రులు భవానిని కాపురానికి పంపించినట్లు తెలిపారు.

మంగళవారం భవానిని గొంతు నులిమి హత్య చేసిన భర్త కనకరాజు పరారైనట్లు తెలిపారు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ భవాని కుటుంబీకులు, బంధువులు మిరుదొడ్డి గజ్వేల్ రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకొని బాధితులను శాంతింపచేశారు.

## అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర వన్యప్రాణి బోర్డు అనుమతులు మంజూరు

### రహదారుల విస్తరణ, విద్యుత్ లైన్ల ప్రతిపాదనలకూ ఆమోదం

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** తెలంగాణకు సంబంధించిన పలు కారణాలతో పెండింగ్‌లో ఉన్న 23 అభివృద్ధి పనులకు కేంద్ర వన్య ప్రాణి బోర్డు ఆమోదం తెలిపింది. ఢిల్లీలో జరిగిన నేషనల్ వైల్డ్ బోర్డు సమావేశంలో ఈమేరకు చర్చించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టుపై నిర్మించ తలపెట్టిన లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్(ఖానాపూర్ పరిధి) పథకానికి వైల్డ్‌లైఫ్ బోర్డు అనుమతి ఇచ్చింది.

సాగునీటి శాఖ ప్రతిపాదనలకు అటవీశాఖ నిబంధనల మేరకు వైల్డ్ లైఫ్ బోర్డు ద్వారా అనుమతులు సాధించింది. 3.17 హెక్టార్ల అటవీ భూమిని ఈ ప్రాజెక్టు కోసం మళ్లించేందుకు కేంద్రం అంగీకారం తెలిపినట్లు సమావేశానికి హాజరైన అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం.డోబ్రియాల్ తెలిపారు. దీంతో పాటు తీవ్ర వాద ప్రభావిత జిల్లాల్లో రహదారుల నిర్మాణ, వెడల్పుకు సంబంధించి 11 ప్రతిపాదనలకు ఐదు పంచాయతీరాజ్ రహదారులకు, కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ డివిజన్‌లో విద్యుత్ లైన్ ప్రతిపాదనలకు నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు ఆమోదం తెలిపింది.

## జిహెచ్ఎంసిలో భారీగా డిప్యూటీ కమిషనర్ల బదిలీలు

### ఒకేసారి 26 మంది బదిలీ

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసి పరిధిలో డిప్యూటీ కమిషనర్‌లను బదిలీ చేస్తూ కమిషనర్ రోనోల్డ్ రోస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ఒకేసారి 26 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో బదిలీలు జరగలేదు. మంగళవారం ఒక్కసారే భారీగా డిప్యూటీ కమిషనర్ల బదిలీలు జరిగాయి. ఇటీవల వివిధ జిల్లాల నుంచి వచ్చిన వారికి పోస్టింగ్ ఇవ్వగా, జిహెచ్ఎంసిలో విధులు నిర్వహించే ముగ్గురికి మాత్రం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయానికి రిపోర్టు చేయాలంటూ ఆదేశాలు జారీ అయ్యాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బదిలీలు జరిగాయి. సంవత్సరాల తరబడి అక్కడ ఉన్నవారిని కదిలిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

| సం. పేరు | సర్కిల్‌ప్రస్తుతం | సర్కిల్‌బదిలీ స్థానం |
|---|---|---|
| 1. ఎన్.శంకర్ | 1-కాప్రా | 30-బేగంపేట |
| 2. పి.ముఖుంద్‌రెడ్డి | 30-బేగంపేట | 21-చందానగర్ |
| 3. అరుణకుమారిచరాన్ | 2-ఉప్పల్ | 5-సరూర్‌నగర్ |
| 4. హెచ్.కృష్ణయ్య | 5-సరూర్‌నగర్ | 24-కుకట్‌పల్లి |
| 5. మారుతి దివాకర్ | 3-హయత్‌నగర్ | 16-అంబర్‌పేట |
| 6. కె.వి.వేణుగోపాల్ | 16-అంబర్‌పేట | జిహెచ్ఎంసి ప్రధానకార్యాలయం |
| 7. ఎస్.ఎన్.సూర్యనారాయణ | 9-చార్మినార్ | 27-అల్వాల్ |
| 8. నాగమణి | 27-అల్వాల్ | జిహెచ్ఎంసి కార్యాలయం |
| 9. డి.జగన్ | 11-రాజేంద్రనగర్ | 12-మెహదిపట్నం |
| 10. ఎంకెఐ అలీ | 12-మెహదిపట్నం | జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం |
| 11. బి.శ్రీనివాసులు | 13-కార్వాన్ | 2-ఉప్పల్ |
| 12. జి.రజినికాంత్‌రెడ్డి | 18-జుబ్లిహిల్స్ | 20-శేరిలింగంపల్లి |
| 13. ఎ.రమేష్ | 19-యూసుఫ్‌గూడ | 23- మూసాపేట |
| 14. కె.రవికుమార్ | 23-మూసాపేట | 11-రాజేంద్రనగర్ |
| 15. ఎ.సుదాన్స్ | 21-చంద్రానగర్ | 29-సికింద్రాబాద్ |
| 16. టి.దశరథ్ | 29-సికింద్రాబాద్ | 4-ఎల్‌బినగర్ |
| 17. డి.బాలయ్య | 22-ఆర్‌సిపురం | 14-గోషామహల్ |
| 18. డి.దక్కునాయక్ | 14-గోషామల్ | 9-చార్మినార్ |
| 19. పి.రవీంద్రకుమార్ | 24-కుకట్‌పల్లి | 3-హయత్‌నగర్ |
| 20. వి.ప్రశాంతి | 26-గాజులరామారం | 18-జుబ్లీహిల్స్ |
| 21. ఎల్‌పి మలయ్య | జెసి శేరిలింగంపల్లి | 26-గాజులరామారం |
| 22.ఎ.సురేష్ | అసిస్టెంట్‌మున్సిపల్‌కమిషనర్ | 22-ఆర్‌సి పురం |
| 23 మహ్మద్‌యూసుఫ్ | ఎంసి ఇబ్రహింపట్నం | 13- కార్వాన్ |
| 24. చంద్రశేఖర్ | ఎంసి సంగారెడ్డి | 19-యూసుఫ్‌గూడ |
| 25. సత్యబాబు | ఎంసి నార్సింగ్ | 25-కుత్బుల్లాపూర్ |
| 26. మంగతాయారు | 25-కుత్బుల్లాపూర్ | జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం |

# రేవంత్‌తో తీగల కృష్ణారెడ్డి భేటీ

- కాంగ్రెస్‌లో చేరేందుకు పలువురు నేతల ఆసక్తి
- నేడు హస్తినకు రేవంత్, ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే
- 20న ఖర్గే సమక్షంలో పలువురు నేతల చేరిక

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు పలువురు నేతలు ఆసక్తి చూపుతున్నారు. కర్ణాటక ఫలితాల తరువాత ఊపు మీదున్న హస్తం పార్టీలో చేరికలు మొదలయ్యాయి. మొన్నటి వరకు ఆషాడమాసం కావడంతో చాలా మంది ఆసక్తి చూపలేదు. అధిక శ్రావణమాసం కావడంతో నేతలు పార్టీలో చేరేందుకు మొదలు పెట్టారు. బిజెపి, బిఆర్ఎస్‌ల నుంచి పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తిచూపుతున్నారు. గురువారం(ఈనెల 20) ఏఐసిసి చీఫ్ మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో చేరేందుకు పలువురు నేతలు సిద్ధమయ్యారు. అందులో భాగంగానే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే బుధవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారు.

**మళ్లీ కాంగ్రెస్‌లోకి తీగల**

హైదరాబాద్ మాజీ మేయర్, మహేశ్వరం మాజీ ఎమ్మెలేయ తీగల కృష్ణారెడ్డి, ఆయన కోడలు, రంగారెడ్డి జెడ్‌పి చైర్‌పర్సన్ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. వారు ఇప్పటికే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర వ్యవహారాలం ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రేలతో సమావేశం అయినట్లు సమాచారం. మహేశ్వరం స్థానం నుంచి పోటీచేసి ఓడిపోయిన తరువాత తీగల బిఆర్ఎస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించలేదు. అదే సెగ్మెంట్ నుంచి గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డిని పార్టీలో చేర్చుకోవడంతో ఆయన పార్టీకి దూరం అయ్యారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్‌కు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నది వీరేనా?**

బిజెపి మాజీ నేత యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కపిలవాయి దిలీప్‌కుమార్, ముథోల్‌కు చెందిన రామారావు పటేల్, కోదాకు చెందిన శశిధర్‌రెడ్డి, బిఆర్ఎస్ నుంచి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, సిద్దిపేట జిల్లాకు చెందిన గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్, గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్‌పర్సన్, బిఎస్‌పి నుంచి పోటీ చేసిన ముత్యాల సునీల్‌రెడ్డిలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

**కాంగ్రెస్‌లో చేరిన పలువురు నేతలు**

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన సూర్యపేటకు



చెందిన పలువురు నేతలు ఉన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల మధు, మార్కెట్ కమిటీ డైరక్టర్ రాంబాబులు ఉన్నారు. జుబ్లిహిల్స్‌లోని నివాసంలోని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కెసిఆర్ మాటలకు, చేతలకు ఎంతో వైరుధ్యం

- మరో పోరాటానికి కలం వీరులు సిద్ధం కావాలి
- జర్నలిస్టుల మహాధర్నాలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 18, ప్రభాతవార్త:** కెసిఆర్ మాటలు పేదల కోసం, చేతలు పెద్దల కోసం ఉంటాయని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ విమర్శించారు. మంగళవారం ఇందిరాపార్కు వద్ద సుప్రీంకోర్టు తీర్పు మేరకు పేట్‌బషీరాబాద్‌లోని 38 ఎకరాలను జేఎన్‌జే హౌసింగ్ సొసైటీకి కేటాయించాలని కోరుతూ జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రజలకు



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

కష్టాలు వస్తే ప్రపంచం దృష్టికి తీసుకువెళ్లే జర్నలిస్టులే ధర్నా చేయాల్సి రావటం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ వ్యతిరేకులను ఉక్కిరి బిక్కిరి చేసి ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు సొంత ఇల్లు, పిల్లల చదువు, కుటుంబ ఆరోగ్యం కోసం ప్రభుత్వం సహాయం చేస్తుందని ఎదురు చూస్తున్నారు కానీ నేటి వరకు వారికి ఏమీ దక్క లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు స్థలాలు ఇవ్వమని తీర్పు ఇచ్చిన తరువాత కూడా ఎందుకు జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో వేల ఎకరాల భూములు మాయం చేశారు, ఐటీ కంపెనీలకు జాగాలు ఇచ్చారు, రియల్ ఎస్టేట్‌కు భూములు అమ్ముకున్నారు కానీ జర్నలిస్టులకు మాత్రం రెండు వందల గజాల జాగా ఇవ్వటం లేదని ధ్వజమెత్తారు. వరంగల్ పోయి హైదరాబాద్ జర్నలిస్టులు అసూయపడేలా ఇల్లు కట్టిస్త అని చెప్పాడు కానీ చేయలేదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కొనసాగితే మంచిది కాదని ప్రజలందరూ అనుకుంటున్నారని, కేసీఆర్ ప్రభుత్వం కూలటం ఖాయమని హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వం కాదు కదా మీ భూములు ఎవరూ ఆపలేరని, మీ భూమి మీకు వచ్చే వరకు మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మల్లు రవి, పీఓడబ్ల్యూ సంధ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతా మూర్తి, ఇందిరా శోభన్ తదితరులు హాజరై సమ్మె చేస్తే, ధర్నా చేస్తే కవర్ చేయాల్సిన జర్నలిస్టులు ఇదే ధర్నాచౌక్‌లో ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు తక్షణమే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# గంజాయి మత్తులో తల్లిని చంపిన కిరాతకుడికి జీవిత ఖైదు

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న యువకులు ఎన్ని ఘోరాలకు పాల్పడుతున్నారో తేటతెల్లం చేసే ఉదంతమిది. గంజాయి మత్తులో వున్న ఓ యువకుడు తనకు డబ్బులు కావాలని తల్లిని కోరగా, అందుకు ఆమె నిరాకరించడంతో వంట గదిలోని కత్తితో హత్య చేసిన తనయుడి కిరాతకమిది. ఈ ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించి, స్వల్ప వ్యవధిలో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయగా తల్లిని చంపిన రాక్షసుడికి న్యాయమూర్తి జీవిత ఖైదు శిక్షతో పాటు పది వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలను సంజీవ రెడ్డి నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు మంగళవారం మీడియాకు వెల్లడించారు. 2021 జనవరి తొమ్మిదవ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో సంజీవ రెడ్డి నగర్ పరిధి లోని బల్కంపేట్‌లో బెకండ సంతు అలియాస్ బంజాల్ సంతు ఊరఫ్ బంటి (22) అనే యువకుడు గంజాయి మత్తులో ఇంటికి వచ్చి తల్లి సంగీత (50)ను డబ్బుల కోసం వేధించాడు. అప్పటికే చాలా కాలంగా గంజాయి అలవాటు వున్న ఈ యువకుడు ఆ రోజున విచక్షణ కోల్పోయి తల్లిని డబ్బుల కోసం వేధించగా ఆమె తన వద్ద డబ్బులు లేవని ఖరాకండిగా చెప్పేసింది. దీంతో సంతు ఇంటి తలుపులను మూసివేసి వంట గదిలోని కత్తిని తీసుకుని తల్లి కడుపులో అదేపనిగా పలుమార్లు పొడిచి చంపేశాడు. అనంతరం దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే సంజీవ రెడ్డి నగర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని తల్లిని హత్య చేసిన సంతును అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. దీని తరువాత స్వల్ప వ్యవధిలోనే నాంపల్లి ఒకటవ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి అప్పటి నుంచి ఏడాదిన్నర పాటు వాదోపవాదాలు జరిగాయి. ఈ కేసుకు సంబంధించి న్యాయమూర్తి డి. రమాకాంత్ మంగళవారం తీర్పు చెబుతూ తల్లిని చంపిన సంతుకు జీవిత ఖైదు శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి వుంటుంది. కాగా ఈ కేసులో దర్యాప్తు అధికారిగా సంజీవ రెడ్డి నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు వ్యవహరించగా అదనపు పిపిగా ముకుంద రెడ్డి వ్యవహరించారు. పోలీసు స్టేషన్ నుంచి సహాయ కులుగా కానిస్టేబుళ్లు వేణుగోపాల్ రావు, బలరాం వ్యవహరించారు.



జీవిత ఖైదు శిక్ష పడిన సంతు (ఫైల్)

# పెండింగ్‌లో ఉన్న రైల్వే స్టాప్ రిక్వెస్ట్‌లకు గ్రీన్‌సిగ్నల్

### చొరవ తీసుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** సుదూర ప్రాంతాలకు వెళ్లే పలు ముఖ్యమైన రైళ్లను తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ముఖ్యమైన స్టేషన్‌లలో ఆపాలంటూ దీర్ఘకాలంగా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ విషయాలను కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కొంతకాలం క్రితం కలిసి వివరించారు. ఆయా స్టేషన్‌లలో వివిధ ముఖ్యమైన రైళ్లను ఆపడం ద్వారా ప్రజలకు కలిగే సౌకర్యం గురించి వివరించారు. దీనిపై అధికారులతో మాట్లాడిన రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్ తాజా ఈ డిమాండ్‌ను అంగీకరిస్తూ ఆయా రైల్వే స్టేషన్‌లలో వివిధ ప్రధానమైన రైళ్లను ఆపనున్నట్లు కేంద్ర మంత్రి అధికారికంగా ప్రకటించారు.

తెలంగాణలో: బెల్లంపల్లి, సిర్పూర్-కాగజ్‌నగర్, మహబూబ్‌నగర్, షాద్‌నగర్ రైల్వేస్టేషన్లు

ఎపిలో : పిడుగురాళ్ల, నడికుడి, సత్తెనపల్లి, డోర్నకల్, బొబ్బిలి, దువ్వాడ, పీలేరులు ఉన్నాయి.

# మూడు పంటలు అబద్ధం.. 24 గంటల కరెంటు పచ్చిఅబద్ధం

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మూడు పంటలు అబద్ధం, 24గంటల కరెంటు పచ్చి అబద్ధం అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈమేరకు ట్వీట్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాల మాగాణికి నీళ్లిచ్చామని దొర చెప్తుంటే, సాగుకు చుక్క నీరు లేక, కాలువల వెంటే బోర్లు వేసుకునే దుస్థితి రైతులది అన్నారు. మండుటెండల్లో మత్తడి పారుతుందని కెసిఆర్ దొంగ పండగలు చేస్తున్నారననఖనరు. నారుమడికైనా కాసిని నీళ్లు లేవనేది రైతుల వాదన అన్నారు. తొమ్మిది సంవత్సరాలలో బోర్లకు అదనంగా 15లక్షల కొత్త బోర్లు పడ్డాయంటే దొరగారి డ్రీమ్స్ ప్రాజెక్టు పనితీరు చెప్పనక్కర్లేదన్నారు. మసిపూసి మారేడు కాయ చేసినట్లు, కెసిఆర్ కట్టిన కాళేశ్వరం, గోదారి నీళ్లను గోదారిలో ఎత్తిపోయడానికే అన్నారు. రూ.38వేల కోట్లతో మహానేత కట్టాలనుకున్న తెలంగాణ జీవధార అన్నారు. ప్రాణహిత-చేవెళ్లను రీ డిజైనింగ్ చేసి కల్వకుంట్ల కుటుంబానికి కమిషన్ల దారగామార్చాడన్నారు. కోటి ఎకరాల పేరుతో కోటి భ్రమలే తప్ప లక్ష ఎకరాలకు దిక్కులేదన్నారు. 1.51లక్షల కోట్లతో ప్రపంచం గర్వించదగిన ప్రాజెక్టు కట్టి, ఫాంహౌజ్‌కి తప్ప తెలంగాణ మాగానికి పారింది లేదన్నారు. బోరు ఉంటే సాగు, లేకుంటే పడావులా ఉంది తెలంగాణ వ్యవసాయం అన్నారు. పనికిరాని ప్రాజెక్టులకు వేల కోట్ల కరెంటు బిల్లు కట్టే దొరగారు, రైతులకు సరిపడా కరెంటు మాత్రం ఇవ్వడం లేదన్నారు. పంటల్ని ఎండబెట్టి, రైతుల్ని రోడ్లపైకి ఈడ్చి పట్టుమని 8గంటలు ఇయ్యలేనోళ్లు, 24గంటలు ఇస్తుంటే అంటుంటే దయ్యాలు వేదాలు పలికినట్లు ఉందన్నారు. 24గంటల ఉచిత విద్యత్ అబద్ధం అనడానికి ట్రాన్స్ కో, జెన్‌కో సిఎండిలు చేసిన వ్యాఖ్యలే నిదర్శనం అన్నారు.



మద్యం మత్తులో దుకాణదారుడిపై దాడిచేసిన కేసులో జైలుశిక్ష పడిన నలుగురు యువకులు

### కూల్‌డ్రింక్ దుకాణదారుడిపై దాడి కేసులో

# నలుగురికి 18 రోజుల జైలుశిక్ష

**హైదరాబాద్, జులై 18, ప్రభాతవార్త:** మద్యపాన సేవనం వల్ల జరిగే అనార్థల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ క్రమంలో తప్పతాగిన నలుగురు యువకులు ఓ దుకాణదారుడిపై దాడిచేయడంతో పాటు నానా రభస చేయగా వారికి 18 రోజుల జైలు శిక్ష విధిస్తూ పదవ మెట్రోపాలిటన్ కోర్టు తీర్పు చెప్పింది. దీనికి సంబంధించిన వివరాలను సంజీవ రెడ్డి నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఈ నెల 16వ తేదీన సంజీవ రెడ్డి నగర్‌లోని బాపునగర్‌లో సాయంత్రం వేళ బేగంపేట్‌కు చెందిన రాకి పిలిప్స్ (20), మహమ్మద్ అర్బాజ్ (20), సనత్ నగర్‌కు చెందిన మహమ్మద్ మాజ్ ఖాన్ (20), మహమ్మద్ తైమూర్ (20) అనే యువకులు తప్పతాగిన స్థితిలో ఓ కూల్ డ్రింక్ దుకాణం వద్దకు వెళ్లారు. అనంతరం అక్కడ కూల్ డ్రింక్ సీసాలు తీసుకుని డబ్బులు ఇవ్వలేదు. దీనిపై దుకాణ దారుడు డబ్బులు అడగగా నలుగురు యువకులు అతనిపై దాడిచేసి కొట్టడంతో పాటు రభస సృష్టించారు. దీంతో దుకాణదారుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే రంగంలో దిగిన పోలీసులు నలుగురు యువకులను అరెస్టు చేసి పెట్టి కేసు నమోదు చేశారు. ఈ నలుగురిని మంగళవారం నాడు నాంపల్లిలోని పదవ మెట్రోపాలిటన్ కోర్టులో హాజరు పరిచారు.

ఈ కేసును విచారించిన న్యాయమూర్తి లక్ష్మణ్ రావు మద్యం మత్తులో అకారణంగా దుకాణదారుడిపై దాడిచేసిన నలుగురు యువకులకు 18 రోజుల జైలు శిక్ష విధించారు. అనంతరం నలుగురు నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# వరుస చైన్‌స్నాచింగ్‌ల ముఠా అరెస్టు

### ఒకేరోజు నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 18, ప్రభాతవార్త:** ఒకేరోజు వరుస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడి పోలీసులకు సవాల్ విసిరిన నిందితుల ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఒకేరోజు గంటల వ్యవధిలో నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస చైన్‌స్నాచింగ్‌లు చేసి మహారాష్ట్రకు పారిపోయిన నిందితులను సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వలపన్ని పట్టుకున్నారు. నలుగురు నిందితుల ముఠాలో ముగ్గురు నిందితులు పాతనేరస్థులు కావడం విశేషం. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం గచ్చిబౌలిలోని డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాపూర్ డిసిపి శిల్పావల్లి వెల్లడించారు... మహారాష్ట్రలోని ముంబయి నగరానికి చెందిన తన్వీర్‌ఖాన్(36) సంగారెడ్డికి వలస వచ్చి ఓ ఎంబ్రాయిడరీ దుకాణంలో పనిచేస్తున్నాడు. గతంలో అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకున్న ఓ కేసులో నిందితుడిగా ఉన్న తన్వీర్‌ఖాన్ సులభంగా డబ్బు సంపాదించడం కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈమేరకు మహారాష్ట్రలోని ముంబయిలో ఉండే తన స్నేహితులైన ఆటోడ్రైవర్ అమ్జద్ ఇక్బాల్ షేక్(36), స్విగ్గి డెలివరీ బాయ్ నూరేన్ షౌఖత్ హుస్సేన్‌ఖాన్(34), థానేలో ఉండే విజయ్ కమల్‌కాంత్ యాదవ్(37)లతో కలిసి ఓ ముఠాగా ఏర్పడి చైన్‌స్నాచింగ్‌లు చేయాలని నిర్ణయించుకున్నారు.

తన్వీర్ సంగారెడ్డిలో ఉంటుండడంతో అతను ఇచ్చిన సమాచారం ఆధారంగా అమ్జద్, నూరేన్‌లు వచ్చి స్నాచింగ్‌లు చేయాలని నిర్ణయించుకున్నారు. తమ పథకంలో భాగంగా ముంబయి నుంచి వచ్చిన అమ్జద్, నూరేన్‌లను జూలై 13వ తేదీన తన్వీర్ సంగారెడ్డి నుంచి తన హోండా యాక్టివా వాహనం మీద ఆర్‌సి పురం తీసుకువచ్చి వదిలిపెట్టాడు. అనంతరం అమ్జద్, నూరేన్‌లు 13వ తేదీ ఉదయం 11.30 గంటల ప్రాంతంలో ఆర్‌సి పురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటిముందు నిలిపి ఉంచిన ఓ పల్సర్ ద్విచక్రవాహనం (టిఎస్08 హెచ్‌సి5483)ని చోరీ చేశారు. చోరీ చేసిన వాహనం మీద నూరేన్ వాహనం నడుపుతుండగా, అమ్జద్ వెనుక కూర్చొని మియాపూర్‌కు వచ్చారు. మియాపూర్‌లోని దీప్తిశ్రీనగర్‌లో 12.30 గంటలకు గుడినుంచి ఇంటికి వెళ్తున్న మహిళ మెడలో గొలుసు స్నాచింగ్ చేసేందుకు యత్నించి విఫలమయ్యారు. అక్కడి నుంచి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్‌కు చేరుకున్న నిందితులు 1.15గంటలకు స్కూల్ నుంచి తన మనుమడు, మనుమరాలిని తీసుకువస్తున్న వృద్ధురాలి మెడలో 5 తులాల బంగారు పుస్తెల తాడును స్నాచింగ్ చేసి పారిపోయారు.

అక్కడి నుంచి అదే ద్విచక్రవాహనం మీద నేరుగా సంగారెడ్డి వెళ్లిన నిందితులు సాయంత్రం 6 గంటల ప్రాంతంలో సంగారెడ్డి పట్టణంలో ఓ మహిళ మెడలో చైన్‌స్నాచింగ్ చేశారు. అప్పటి వరకు వీరు ధరించిన దుస్తులను మార్చుకొని తిరిగి మియాపూర్‌కు వచ్చిన నిందితులు రాత్రి 7.30 గంటల ప్రాంతంలో మియాపూర్ డిమార్ట్ వద్ద ఓ మహిళ మెడలో చైన్‌ను స్నాచింగ్ చేసి పారిపోయారు. ఈ విధంగా చోరీచేసిన వాహనంతో ఒకేరోజు గంటల వ్యవధిలో మూడు స్నాచింగ్‌లకు పాల్పడి ముంబయికి తీరిగి




సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి శిల్పావల్లి

వెళ్లిపోయారు. అక్కడ వీరి స్నేహితుడు విజయ్‌కమల్ కాంత్‌కు చోరీ చేసిన సొత్తును అమ్మేందుకు ఇచ్చారు. కాగా గంటల వ్యవధిలో చోటుచేసుకున్న చైన్‌స్నాచింగ్‌ల మీద మియాపూర్, చందానగర్, సంగారెడ్డి, ఆర్‌సిపురం పోలీసులు కేసులు నమోదు చేసుకొని ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. ఈమేరకు నిందితులు అమ్జద్, నూరేన్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు వారు ఇచ్చిన సమాచారంతో తన్వీర్‌ఖాన్, విజయ్ యాదవ్‌లను సైతం అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 5లక్షల విలువైన 8తులాల బంగారు ఆభరణాలు, ద్విచక్రవాహాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో అమ్జద్ షేక్ గతంలో 14కేసుల్లో నిందితుడని, నూరేన్ షౌఖత్ సైతం సైదాబాద్ పరిధిలో ఓ కేసులో, విజయ్ యాదవ్‌తో కలిసి ముంబయిలో ఓ హత్య కేసులో నిందితులని పోలీసులు తెలిపారు. ఈమేరకు నిందితుల మీద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త


# ఉమ్మడి పశ్చిమ లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చోరీ నిందితులు అరెస్ట్ : డీఎస్పీ శ్రీనివాసులు
## -48 కేసుల్లో 108 ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురైనట్లు నిర్ధారణ

**ప్రభాతవార్త-ఏలూరు :** వ్యవసాయ పొలాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చాకచక్యంగా చోరీ చేస్తున్న నలుగురు సభ్యులతో కూడిన ముఠాను ఎట్టకేలకు చేబ్రోలు పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిపై అంతర్ జిల్లాల్లో 48 కేసులు నమోదయి ఉండగా 108 ట్రాన్స్ఫార్మర్లను చోరీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఏలూరు నగరంలోని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ ఈ.శ్రీనివాసులు కేసు వివరాలను వెల్లడించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలలో గత కొంతకాలంగా పొలాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు అపహరణకు గురవుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. గత కొద్ది రోజుల క్రితం నారాయణపురం చెందిన తలారి వేణు తన పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అపహరణకు గురైందని ఫిర్యాదు చేశారు. దీంతో చేబ్రోలు ఎస్సై స్వామి, నిడమర్రు ఎస్ఐ ఆర్ శ్రీనులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నలుగురు నిందితులను అదుపులకు తీసుకున్నారు. అనంతరం వీరిని



విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన బొక్కా గోపి, అదే మండలానికి చెందిన కడలి గణేష్ అలియాస్ నాని, కాగితపు దిలీప్ కుమార్, పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామానికి చెందిన బొక్క మధు ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ పనులు చేస్తూ ఉంటారని తెలిపారు. వీరిపై గతంలో ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, నల్లజర్ల, ద్వారకాతిరుమల, నూజివీడు మండలాల్లో మొత్తం 48 కేసులు నమోదు కాగా వాటిలో 108 ట్రాన్స్ఫార్మర్లు చోరీ చేసినట్లు నిర్ధారణ అయిందన్నారు. దొంగిలించిన ట్రాన్స్ఫార్మర్ల నుండి రాగిని వేరు చేసి వాటిని విక్రయించగా వచ్చిన సొమ్ముతో జల్సాలు చేసుకునే వారన్నారు. విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి వీరు దొంగతనాల బాట పట్టారని ఆయన తెలిపారు. వీరిని అరెస్టు చేసిన తర్వాత వీరి వద్ద నుండి 25 కేజీల రాగి వైరును స్వాధీనం చేసుకున్నమని దీని విలువ రూ.1.20 లక్షలు ఉంటుందని వివరించారు. వీటితో పాటు నిందితులు దొంగతనాలకు వినియోగించే ఒక కారును, పనిముట్లను స్వాధీనం చేసుకుందామని తెలియజేశారు. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపి నిందితులను అరెస్టు చేసిన ఎస్ఐలు స్వామి, ఆర్.శ్రీనులను డి.ఎస్.పి శ్రీనివాసులు అభినందించారు. ఈ సమావేశంలో చేబ్రోలు, నిడమర్రు పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమంలో దళారీ వ్యవస్థ అరికట్టిన ఘనత జగన్దే
## ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు




నరసాపురం: ప్రభాతవార్త : పేద కుటుంబాలలో ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిచేందుకు జగనన్న సంక్షేమ పథకాలు దోహదపడతాయి. దళారీ వ్యవస్థను అరికట్టి అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగారాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు మంగళవారం నరసాపురం మండలం తూర్పుతాళ్ళు 1, 2 సచివాలయం, పట్టణం పరిధిలో 14,15 వార్డులకు సంభందించిన సచివాలయాల వద్ద జరిగిన "జగనన్న సురక్ష" కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో సుమారుగా 65 వేల కుటుంబాలు ఉన్నాయి, ప్రతి కుటుంబానికి సగటున సుమారు 2 లక్షల 20 వేలు రూపాయలు ప్రభుత్వం నుండి వివిధ పథకాల ద్వారా లబ్ది చేకూరిందన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుతో అభివృద్ధి జరిగి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ఆయన అన్నారు. తూర్పుతాళ్ళు గ్రామానికి సంభందించి సుమారు 3 వేలు, పట్టణంలో 14,15 వార్డులకు సంభందించి 900 జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచిత ధ్రువపత్రాలు అందజేస్తున్నమని, గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం నిర్వహించలేదన్నారు. దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పుట్టిన బిడ్డ నుండి వ్యక్తి మరణం తరువాత కూడా ప్రభుత్వం నుండి ధృవీకరణ పత్రం అవసరమని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వివిధ సమయాలలో ముఖ్యమైన ధ్రువపత్రాలు కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి ప్రజలు ఇబ్బందులు పడి సమయాన్నీ వృదా చేసుకోకుండా, ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి 11 రకాల ప్రభుత్వ ధ్రువపత్రాలు అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. సుమారు 550 సేవలు ఈ సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్నాయని, భవిషత్తు రోజులలో రిజిస్ట్రేషన్ సేవలు, ట్రైన్, బస్సు టికెట్స్ సేవలు కూడా ఇక్కడే లభిస్తాయని ఆయన తెలిపారు. పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా వాటి అమలు పై గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రత్యేక శ్రద్ధ ముఖ్యమంత్రి చూపిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగ రాయుడు, జడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫజిల్, ఎంపిడిఓ వై ఎన్ శివ ప్రసాద్ యాదవ్, దొంగ మురళీకృష్ణ, కడలి రాంబాబు, బుసరపు జయప్రకాష్, బర్రి శంకర్, కావలి నాని, మోకా రాజు, మోకా అశ్విని తేజ, తోట తాతాజీ, ఎం డి భాషి, భాషా ఖాన్, సిరిగినీడి వెంకన్న, ప్రజాప్రతినిధులు, నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు




# అధోగతిలో ఆక్వా
## - చేపకు రేటులేదు - రొయ్యకు కొనే దిక్కులేదు
## - విజృంభిస్తున్న వైరస్







నరసాపురం, నరసాపురం రూరల్, పెనుమంట్ర- ప్రభాతవార్త : డెల్టాలో వరి తరువాత ప్రధానమైన సాగు ఆక్వా. నీలి విప్లవం నుంచి డెల్టా ఆక్వాకు కూడా ప్రధాన కేంద్రంగా మారింది. ముందు చేపల చెరువుల నుండి ఆ తరువాత గాజు రొయ్య తరువాత కాలంలో వనామి సాగు విస్తృతంగా పెరిగాయి. వరితోపాటు సమానంగా లేకపోయినా వాణిజ్యపరమైన పంట కావడం వల్ల అత్యధికంగా వరికన్నా అధిక ఆదాయాన్ని తేవడంలో ఆక్వా ప్రధాన భూమిక పోషిస్తోంది. మత్స్య సంపదలో ఆంధ్రప్రదేశ్లో డెల్టా ప్రాంతం ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాల్లో కైకలూరి ఏరియా నుండి బియ్యపుతిప్ప అటు తాడేపల్లిగూడెం వరకు చేపలు రొయ్యల సాగు విస్తృతంగా పెరిగి గణాంకాలలో రూ.2.50 లక్షల ఎకరాలను దాటింది. అయితే కాలక్రమంలో పెరుగుతున్న మేతల ధరలు సీడ్ ధరలు చెరువు లీజులు కరెంటు డీజిల్ ఖర్చులు విపరీతంగా పెరగడం దిగుబడి విషయంలో రేటు విషయంలో కూడా పొంతనలేకపోవడం ఆక్వాసాగు ఇప్పుడు వరికన్నా దయనీయంగా మారింది. ముఖ్యంగా వనామిసాగు పూర్తిగా నష్టాలబాట పట్టింది. నాలుగు రూపాయలు మిగిలే వేసవి సీజన్ రైతుకు కష్టాలనేమిగిల్చింది. వంద కౌంట్ రొయ్య వేసిన సీడ్ వేసినట్లు కాస్తే టన్నుకు 2.45 లక్షలు పైగా ఖర్చుఅవుతుంది. అయితే ప్రస్తుత ధరవరలను బట్టి టన్నుకు రూ.1.80 లక్షలు మాత్రమే రైతు చేతికొస్తుంది. కానీ పెట్టుబడి మాత్రం పొంతన లేకుండా అవుతోంది. వనామి రొయ్య మేత రేటు మాత్రం ఏ నెలలోనూ స్తిరంగావుండడంలేదు. రెండుమూడు వ్యాపారసంస్థల మేత వాడుతున్నారు. ఏ కంపెనీ కూడా మేత ధరలను స్థిరంగా ఉంచడంలేదు. ఎప్పటికప్పుడు 25 కేజీల బస్తాకు వంద నుండి 150 రూపాయలు పెంచుతున్నారు. ఈ పరిస్థితిలో రొయ్యసాగు పూర్తిగా డైనమాలో పడింది. ఆరోగ్యవంతమైన రొయ్యకే రేటు లేకపోవడంతో రైతులు దిగాలుపడ్డారు. ఇబ్రూ, వైట్కట్ వైరస్ వంటి తెగుళ్ల సోకిన రొయ్యకు రైతుకు పూర్తిగా నష్టాలేవస్తున్నాయి. పెట్టుబడిలో 25 శాతం కూడా రావడంలేదు. చేపలసాగు వ్యధ కూడా ఇందుకు భిన్నంగాలేదు. రైతుకు కిలో రూ.110 లు ఇవ్వడం గగనంగా ఉంటోంది. అది కూడా కట్ల 2 కిలోలు, రాహు కిలో ఉంటే ఖర్చులు రైతు పెట్టుకునే సందర్భంలో టన్ను రూ.1.10 లక్షలు వస్తోంది. గతంలో ఎంతో లాభదాయకంగా సాగిన రూప్చంద్ చేప కిలో రూ.90 లకు కొనడం అబ్బురంగావుంది. ఈ సీజన్లో అత్యధికంగా రూప్చంద్ రకాన్ని రైతులు సాగుచేసి దిబ్బయిపోయారు. రైతు వద్ద తక్కువకు కొని మార్కెట్లో కిలో రూ.160 లుకు అమ్ముతున్నారు. కట్ల కిలో రూ.200లకు పైగా అమ్ముకుంటున్నారు. రైతుకు మాత్రం అతి తక్కువ ధరకు అడుగుతున్నారు. మద్యలో కమీషన్ దారులు వ్యాపారస్తులు పూర్తిగా రైతును దోచేస్తున్నారు. ఈ పరిస్థితిలో ఆక్వాసాగు పూర్తిగా నష్టాలబాట పట్టింది. జూన్, జూలై నెలల్లో ధరలు ఇంత పతనమైతే వర్షాలు తిరిగి శీతకట్టు తిరిగితే మరింతగా మార్కెట్ పతనమయ్యే పరిస్థితిలేకపోలేదంటున్నారు. కరోనా సమయంలో కూడా ఇంతటి దారుణమైన ధరలు లేవని రైతులు వాపోతున్నారు. చేపల చెరువుల్లో వనామి సాగుచేయడం ద్వారా కొంతమేర ఉత్పత్తి పెరిగింది. మరోవైపు ఈక్విడార్ దేశంలో రొయ్యసాగు గణనీయంగా పెరిగింది. అక్కడ గతం కన్నా 88 శాతం అధికంగా రొయ్యను పెంచుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. గతంలో కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నులు పండించే ఈక్విడార్ ప్రస్తుతం 13 లక్షల టన్నులకు పైగా దేశీయంగానూ చైనాకు అమెరికాకు తక్కువ ధరకు నరఫరాచేయడంతో వనామి పరిస్థితి ఇంతటి దయనీయంగావుందని చెబుతున్నారు. ఈ మద్యలో వ్యాపారస్తులు కమీషన్దారులు దోచుకుంటున్న తీరు రైతును కుదేలు చేస్తోంది.



ప్రభుత్వపరంగా డీజిల్ కరెంటు విక్రయాల్లో కూడా ఎలాంటి రాయితీలు ఇవ్వడంలేదు. కరెంటు కోతలు పెరగడం ధరలు పెరగడం అనేక రకాల నిబంధనలు ఆక్వారైతును పరోక్షంగా ఊచకోతపెడుతున్నాయి. ప్రభుత్వం చెప్పే గిట్టుబాటు ధరలు కానీ రాయితీలు కానీ ఆక్వా క్షేత్రాల్లో కానరావడంలేదు. అన్నీ రంగుల అట్టలపై మాత్రమే చూపిస్తున్నారు. చేపల విక్రయ కేంద్రాలు విక్రేత వాహనాలు క్షేత్రస్థాయిలో అమలుజరగడం లేదు. అంతా మత్స్యకార దినోత్సవాల రోజున ముచ్చట తప్ప ఎక్కడా అమలుకు నోచుకోవడంలేదు. ఈ దుస్థితిలో ఆక్వాసాగు ఇంకెంతోకాలం మనుగడ సాగించకపోవచ్చునని ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. ప్రధానమైన వాణిజ్యపంటకు నష్టాల తెగులురావడం రైతులు తట్టుకోలేకపోతున్నారు.

# నేడు గూడెంలో టిడిపి "భవిష్యత్తుకు గ్యారంటీ"
## బస్సు యాత్ర టిడ్కో గృహాలలో పల్లె నిద్ర

తాడేపల్లిగూడెం,జూలై18,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ బస్సు యాత్ర ఈ నెల 19వ తేదీ బుధవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం చేరుకోనుంది. ఉదయం 9.30 గంటల నుండి ఈ యాత్ర నియోజకవర్గంలో ప్రారంభమవుతుంది. పెంటపాడు మండలం కస్పాపెంటపాడు శ్రీశ్రీ వేణుగోపాల స్వామి ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి బస్సు యాత్ర, బైక్ ర్యాలీ ప్రారంభమవుతాయి. పెంటపాడు గేటు సెంటర్, అంబేద్కర్ సెంటర్లు మీదుగా పట్టణంలోని శ్రీ గొర్రెల సూరన్న కళ్యాణ మండపం వద్దకు చేరుకుంటుంది. అక్కడ మహిళలు హారతులిస్తారు. అనంతరం శేషమహల్ సెంటర్ ఎన్టీఆర్ చౌక్ వద్ద 50 ఆటోలతో మహిళల ర్యాలీ యాత్రలో విలీనమవుతుంది. అక్కడ నుంచి ఆర్టీసీ బస్టాండ్, గొల్లగూడెం, హౌసింగ్ బోర్డు సెంటర్లు మీదుగా రూరల్ మండలం లోని పెదతాడేపల్లి చేరుకుంటుంది. 11 గంటలకు అక్కడ బహిరంగ సభ జరుగుతుంది. నియోజకవర్గ ఇన్ఛార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో జరిగే ఈ ర్యాలీ, యాత్ర ముగింపు సభలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేసారు. టిడ్కో గృహాలలో పల్లె నిద్ర : తెలుగుదేశం పార్టీ



నాయకులు బుధవారం రాత్రి తాడేపల్లిగూడెంలోని టిడ్కో గృహాలలో పల్లె నిద్ర చేయనున్నారు. ఈ ప్రాంతాన్ని మంగళవారం పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి వలవల బాబ్జి తదితర నాయకులు పరిశీలించారు. టిడ్కో గృహాలు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా నేటికీ లబ్దిదారులకు ఇవ్వకుండా వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ టిడిపి నాయకులు పల్లె నిద్ర చేస్తారని వలవల బాబ్జి ఈ సందర్భంగా తెలియజేసారు. పరిశీలించిన వారిలో బాబ్జితో పాటు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్, వాడపల్లి సుబ్బరాజు, గంధం సతీష్, పట్నాల రాంపండు, పరిమి రవికుమార్ తదితరులు పాల్గన్నారు.

# చిరు వ్యాపారులకు అండగా జగనన్న తోడు : కలెక్టర్ వెంకటేష్
## -7వ విడతలో 21,048 మంది లబ్దిదారులకు రూ.22.66 కోట్లు వడ్డీలేని రుణాలు



**ప్రభాతవార్త-ఏలూరు :** చిరువ్యాపారులు, సాంప్రదాయ వృత్తులవారి ఉపాధికి ఊతంగా జగనన్న తోడు నిలుస్తోందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. మంగళవారం జగనన్న తోడు పథకం 7వ విడతలో భాగంగా చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు, జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది సకాలంలో చెల్లించిన వారికి సంబంధించిన వడ్డీ రాయితీని నేరుగా లబ్దిదారుల ఖాతాలకు జమచేసే కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ పి.లావణ్య వేణి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు, మెప్మా పిడి ఇమ్మనియల్, పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ చిరువ్యాపారులు, సాంప్రదాయ వృత్తులవారికి జగనన్న తోడు అపన్న హస్తంగా నిలుస్తోందన్నారు. జగనన్న తోడు పథకం 7వ విడత కింద ఏలూరు జిల్లాలో 21,048 మంది లబ్దిదారులకు రూ.22.66 కోట్లు లబ్దిదారులకు జమచేయడం జరిగిందన్నారు. అదే విధంగా జగనన్న తోడు పథకం కింద రుణాలు పొంది సకాలంలో చెల్లించిన 19,627 మంది లబ్దిదారులకు రూ.42 లక్షలు వడ్డీ రీయింబర్స్ మెంట్ కింద లబ్దిదారులకు జమచేయడం జరిగిందన్నారు. చిరు వ్యాపారాలు చేసుకొనే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం కింద అండగా నిలుస్తోందన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే వడ్డీ రాయితీతో పాటు తిరిగి



వడ్డీలేని రుణాలు పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో ఈ విడతలో అత్యధికంగా గ్రామీణ ప్రాంతాల్లో చిరువ్యాపారాలు చేసుకునే 16,448 మందికి వడ్డీలేని రుణాలు మంజూరు అయ్యాయన్నారు. అదే విధంగా పట్టణ ప్రాంతంలో 4,600 మందికి ఈ పథకం ద్వారా ఎటువంటి పూచీకత్తులేకుండా లబ్దిదారులకు రుణాలు అందిస్తున్నదన్నారు. చిరు వ్యాపారులకు జగనన్న తోడు వారీ జీవితాల్లో మార్పు తీసుకు వస్తుందన్నారు.

# కలెక్టర్ వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మహిళా సమైక్య నూతన కార్యవర్గం



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లా మహిళా సమైక్య సభ్యులు నూతన పాలకవర్గం మంగళవారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. మహిళా సమాఖ్య సభ్యులు జిల్లాలో మహిళా సంఘాలు చేస్తున్న అభివృద్ధి పనులను హౌసింగ్ లబ్దిదారులకు సంఘాల ద్వారా అదనపు లోన్ లు ఇప్పించడం, చేయూత, మహిళా మార్ట్, జగనన్న తోడు వంటి ప్రభుత్వ పథకాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్.విజయరాజు, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా సమాఖ్య పాలకవర్గ అధ్యక్షురాలు డి.పద్మావతి, ఉపాధ్యక్షురాలు జి.జ్యోతి, కార్యదర్శి ఎస్.గొల్లమ్మ, సహాయ కార్యదర్శి సి హెచ్.వెంకటలక్ష్మి, కోశాధికారి కె.నవతలతో కూడిన నూతన పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జగనన్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : అర్హులందరికీ అన్ని సంక్షేమ పథకాలను సీఎంజగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెంలోని ఆరవ సచివాలయం పరిధి వార్డు ప్రజలకు మంగళవారం స్థానిక లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈస ందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ కమిషనర్ పి.భవానీప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్‌పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన మిగిలిన వారికి కూడా పథకాలు అందజేస్తున్నామని, రాబోయే ఎన్నికల్లో తిరిగి వైసీపీనే గెలిపించి, సీఎంగాజగన్మోహన్‌రెడ్డి పరిపాలిస్తారన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ కంచర్ల వాసవీరత్నం మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణ వైసీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. కౌన్సిలర్ కాసర తులసీరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో 175 అసెంబ్లీ సీట్లు గెలుపొంది, ప్రతిపక్షాలను దెబ్బతీయాలన్నారు. పట్టణ సచివాలయాల కన్వీనర్ చనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ వలంటీర్ల ఆవశ్యకతను వివరిస్తూ ప్రతిపక్షాల విమర్శలను ఖండించారు. టీడీపీ కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు,



వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి), కౌన్సిలర్లు మానవత రమణమూర్తి, తడికమళ్ల మురళీ తదితరులు ప్రసంగించారు. తహసీల్దార్ స్లీవ జోజి మాట్లాడుతూ సచివాలయాల ద్వారా అర్హులందరికీ సకాలంలో సర్టిఫికెట్లు అందుతున్నాయన్నారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. తొలుత వైస్‌చైర్‌పర్సన్ కంచర్ల వాసవీరత్నం సీఎం జగన్మోహన్‌రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం మున్సిపల్ వైస్‌చైర్మన్ కంచర్ల వాసవీరత్నం ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, కమిషనర్ భవానీప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలంతా టీడీపీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : టీడీపీ ఆదేశాల ప్రకారం బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు విధిగా ఓటరు వెరిఫికేషన్ చేయాలని పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణ టీడపీ కార్యాలయంలో మగళవారం కార్యకర్తలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రావూరి కృష్ణ మాట్లాడుతూ అధికార పార్టీ వైసీపీ 2024 ఎన్నికల్లో మరలా అధికారమే లక్ష్యంగా ఒక్కొక్క డోర్ నెంబర్‌పై 700 నుంచి 800 వరకు దొంగ ఓట్లు చేర్పిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులు ఓట్లు తీసివేస్తున్నారన్నారు. అధికార పార్టీని ధీటుగా ఎదుర్కోవడానికి ఓట్లు పోకుండా ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షుడు బోడ అనిష్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రతీ ఒక్కరూ మన టీడీపీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని, ఈ టీడీపీ యాప్ నుంచి జగన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో కార్యకర్తలపై చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని 2024లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు.




ఇంటిగ్రేటెడ్ శిక్షకులు విజయ్ ఓటరు వెరిఫికేషన్ ఎలా చేయాలని, అందులో ఉన్న లోటుపాట్లను వివరిస్తూ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కంచర్ల గణేష్, బేతాళ మురళీ, కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు, యూనిట్ ఇన్‌ఛార్జీలు పాకనాటి కాశీదుర్గారావు, శీలం గోపీ, శివారెడ్డి, హరికృష్ణ, చిలంకూరి బాబి, బూత్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# మద్దిని దర్శించుకున్న నైమిశారణ్యం పీఠాధిపతి




జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : మండలంలో గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానానికి మంగళవారం నైమిశారణ్యం పీఠాధిపతి బాలబ్రహ్మానంద సరస్వతి స్వామిజీ విచ్చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామిజీ సుందరకాండలో హనుమ రహస్యం ప్రవచన కార్యక్రమం జరిగింది. ఏలూరు జిల్లా కాత్రేనపాడుకు చెందిన కోదండ రామభజన మండలి వారిచే హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించబడింది. ఇటీవల సర్వీసు కమిషన్ ద్వారా ఎంపికైన తృతీయ శ్రేణి కార్యనిర్వహణాధికారులు ఆలయానికి విచ్చేసి అన్ని విభాగాలలో వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మధ్యాహ్నం 1.30 గంటల వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా రూ.89,091లు సమకూరింది. సుమారు 500మంది భక్తులు నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావుల పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు కీనరి నరితా విజయభాస్కర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

# జూలై 20వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నాలు

లింగపాలెం(చింతలపూడి) ప్రభాతవార్త జులై 18.....జూలై 20 తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమానికి జులై 20 తేది నుండి నిరాహార దీక్షలు ధర్నాలు కార్యాలయాల ముట్టడి, కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేపడతామని చింతలపూడి నగర పంచాయతీ కార్మికులు వి. పద్మ, కమల కుమారి, జి నాగరాజు, కే. నాగరాజు మరియు సిఐటియు మండల అధ్యక్షుడు నత్తా వెంకటేశ్వర్ రావ్ మున్సిపల్ అకౌంటెంట్కు మెమోరాండం సమర్పించడం జరిగింది. స్థానిక నగర పంచాయతీలో కార్మిక సమస్యల పరిష్కారం కాక అనేక సంవత్సరాల నుండి కార్మికుల ఆర్థికంగా నష్టపోతున్నారని సోదర సంఘాలతోటి కూడా చర్చించి ఆగస్టు ఒకటో తేదీ



నుండి చింతలపూడి నగర పంచాయతీ కార్మికుల సమస్యలపై ఆందోళన పోరాటాలు చేస్తామని సిఐటియు మండల అధ్యక్షుడు నత్త వెంకటేశ్వరావు తెలియపరిచారు.

# పాస్టర్ బి.ఎజ్రాశాస్త్రి కి మండల యుపిఎఫ్. సేవకులు ఘన సన్మానం

జీలుగుమిల్లి, జూలై–18, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు పాస్టర్ బి. ఎజ్రాశాస్త్రిని మండల యు పి ఎఫ్ సభ్యులు మంగళవారం స్థానిక గ్రేస్ మందిరంలో ఘనంగా సత్కరించారు. యేసయ్య సువార్త పరిచర్య నిమిత్తము కువైట్ లో గల షారోన్ ప్రార్ధన మందిరం పాస్టర్ షారోన్ ప్రసాద్ మరియు సంఘ పెద్దలు యవ్వనస్తులు ఆహ్వానముతో ఆ దేశం వెళ్లి తిరిగి వచ్చారు. అక్కడ అనేక మందిర వార్షికోత్సవల్లో పాల్గొన్నారు. కువైట్ ఉన్న సంఘాలలో బలమైన దేవుని వాక్యాన్ని అక్కడి ప్రజలకు బోధించి అనేకులను సన్మార్గములోకి నడిపించి సుదీర్ఘమైన పరిచర్యను కొనసాగించారు. తిరిగి స్వదేశానికి వచ్చిన యుపిఎఫ్ అధ్యక్షులు పాస్టర్ బి. ఎజ్రా శాస్త్రి ని యుపిఎఫ్ సేవకులు ఒక సదస్సును ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యుపిఎఫ్ ప్రెసిడెంట్ సురేష్ మాట్లాడుతూ ఈ మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుండి విదేశాలకు వెళ్లి యేసయ్య సువార్తను ప్రకటించడం యుపిఎఫ్



సేవకులు అందరికీ చాలా ఉజ్జీవాన్ని ఉత్సాహాన్ని కలిగించిందని అన్నారు. పాస్టర్ బి. ఎజ్రా శాస్త్రి ఈ ప్రాంతంలోనే మాదిరి కలిగిన సేవకుడని ఈయన నేతృత్వంలో తమంత నడవడం ఎంతో భాగ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కె. అబ్రహం, డి.మోజెష్, టి. సురేష్, ఎమ్. జ్యోతి బాబు, కె. శామ్యూల్ ప్రసాద్, కె.జాన్ ప్రసాద్, ఎన్. శ్రీను, ఎమ్. పేతురు, సేవ ప్రేమ్ కుమార్, సేవకులు పాల్గొన్నారు.

# కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలి

పెనుమంట్ర, జులై–18 ప్రభాతవార్త: కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యనందిస్తానన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీని పూర్తిగా విస్మరించి, విద్యార్థులకు తీరని ద్రోహం చేశారని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల ధనుష్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర మంగళవారం ఉదయం మండలంలోని పొలమూరు గ్రామం చేరుకుంది. గ్రామంలో స్థానిక హైస్కూల్ లో ఎస్ఎఫ్ఐ బృందం పర్యవేక్షణ చేసింది . ఈ సైకిల్ యాత్రకు ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడ ఉపాధ్యాయులు లేకపోవడం తో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. కావున తక్షణమే ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టులను మెగా డిఎస్సీ ద్వారా భర్తీ చేసి నిరుద్యోగులకు, విద్యార్థులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ బృందం విద్యార్థుల దగరకి వెళ్లి వారి సమస్యలను



తెలుసుకుని స్కూల్ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కేతా ప్రమోద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి వాసు, నాయకులు నాగేంద్ర, జాన్, నవీన్, శాంతి, సూరజ్, శ్రీను, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి ఆర్థిక సహాయం అందజేత



టి.నర్సాపురం, జూలై–18, ప్రభాతవార్త: మండలంలోని వెలగపాడుకు చెందిన నరదల కీర్తి కావ్యశ్రీ ఇటీవల విద్యుత్ షాక్ కు గురైంది. ఆస్పత్రి వైద్య ఖర్చులు నిమిత్తం ఇబ్బంది పడుతున్న విషయాన్ని కామవరపుకోట సోషల్ వర్కర్స్ టీం దృష్టికి తీసుకెళ్లగా దాతలు నుంచి సేకరించిన రూ.12300/– నగదును కీర్తి తండ్రి మురళికి అందజేశారు. ఈ సందర్భంగా మురళి తన కుమార్తె వైద్య ఖర్చుల నిమిత్తం సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు వీరమళ్ళ మధు, పెద్దింటి చంటి తదితరులు పాల్గొన్నారు.

## జూలై 20వ తేదీ నుండి నిరాహార దీక్షలు



లింగపాలెం (చింతలపూడి )ప్రభాతవార్త జూలై 18: జూలై 20 తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమానికి జులై 20 తేది నుండి నిరాహార దీక్షలు ధర్నాలు కార్యాలయాల ముట్టడి, కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేపడతామని చింతలపూడి నగర పంచాయతీ కార్మికులు . పద్మ, కమల కుమారి, జి నాగరాజు, కే. నాగరాజు మరియు సిఐటియు మండల అధ్యక్షుడు నత్తా వెంకటేశ్వర్ రావ్ మున్సిపల్ అకౌంటెంట్కు మెమోరాండం సమర్పించడం జరిగింది. స్థానిక నగర పంచాయతీలో కార్మిక సమస్యల పరిష్కారం కాక అనేక సంవత్సరాల నుండి కార్మికుల ఆర్థికంగా నష్టపోతున్నారని సోదర సంఘాలతోటి కూడా చర్చించి ఆగస్టు ఒకటో తేదీ నుండి చింతలపూడి నగర పంచాయతీ కార్మికుల సమస్యలపై ఆందోళన పోరాటాలు చేస్తామని సిఐటియు మండల అధ్యక్షుడు నత్త వెంకటేశ్వరావు తెలియపరిచారు.

# కారంచేడు మృత వీరులకు ఘన నివాళి



నిడదవోలు జూలై 18 (ప్రభాతవార్త) : కారంచేడు మృతవీరుల సంస్మరణ దినం సందర్భంగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో బ్లాక్ డే సందర్భంగా నిడదవోలు సంత మార్కెట్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జువ్వాల రాంబాబు ఘనంగా నివాళులర్పించారు. ప్రకాశం జిల్లా కారంచేడులో పెత్తందారులు దళితుల అభివృద్ధిని సహించలేక ఆరుగురు దళితులను అతి కిరాతకంగా నరికి చంపారని రాష్ట్రంలో దళితులు ఆత్మగౌరవ పోరాటాలు కారంచేడు మానవ హోమం నుండి ప్రారంభమై దేశమంతా వ్యాప్తి చెందాయని అని అన్నారు. అయినా దళితులపై దాడులు ఆగలేదని దళితులు గిరిజనులపై నిరంతరం దాడులు జరుగుతూనే ఉన్నాయని ప్రతిఘటన చైతన్యం కోసం నిరంతరం పోరాడుతూ ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టి నాని దాకే కృష్ణ లెనిన్ భరత్ రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

**కే ఎన్ పి ఎస్ ఆధ్వర్యంలో**

కేవీపీఎస్ ఆధ్వర్యంలో కారంచేడు దళిత మతవీరులకు ఘనంగా నివాళులర్పించిన ఉమ్మడి గోదావరి జిల్లాల కార్యదర్శి గడ్డం రవీంద్రబాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిన కారంచేడు ఘటన దళిత ఉద్యమాలకు దళితుల సంఘటితశక్తికి మార్గదర్శకంగా నిలిచిందని అయినా నేటికీ దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆయన అన్నారు. దళిత పీడిత కులాల ఈ దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ముప్పిడి కుమార్ సతీష్ శరత్ బాబు ఉండ్రాజవరపు లెబిన్ సిహెచ్ శశి సురేష్ మహేష్ శిర్ర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కంటికి వెలుగు....




లింగపాలెం ప్రభాతవార్త జూలై 18....కంటి వెలుగు కార్యక్రమం ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపే అవకాశం కలిగిందని ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్.కె అబ్రార్ హుస్సేన్ పేర్కొన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారికి గ్రామాల్లో దృష్టిలోపాలను పరీక్షించి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. మంగళవారం మండలంలోని తిమ్మిరెడ్డి పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఇప్పటివరకు ప్రగడవరంలో 460 మందిని తిమ్మిరెడ్డి పల్లి లో 50 మంది వెలగలపల్లిలో 160 మంది ని పరీక్షించినట్లు ఆప్తాలమిక్ అసిస్టెంట్ ఆశాజ్యోతి పేర్కొన్నా కార్యక్రమంలో రమ్య, ఆరోగ్య కార్యకర్త కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి ..ఎస్సై గంగాధరావువిజ్ఞప్తి...

ఉండి . జులై 18. ప్రభాత వార్త :ఎస్పీ రవి ప్రకాష్ ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీన హెల్మెట్ డ్రైవ్ ఉంటుందని స్థానిక ఎస్సై కే .గంగాధర్ రావు తెలిపారు . బుధవారం ఉదయం 6 గంటల నుండి రాత్రి పది గంటల వరకు హెల్మెట్ డ్రైవ్ ఉంటుందన్నారు .వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్టప్పనిసరిగా ధరించాలని విజ్ఞప్తి చేశారు . హెల్మెట్ ధరించలేని వారికి జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు .

# ఓటర్ల పరిశీలనలో చురుగ్గా పాల్గొనాలి

నిడమర్రు, జులై 18, ప్రభాతవార్త : ఓటర్ల పరిశీలన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలని టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అన్నారు. మంగళవారం నిడమర్రు మండలం పెదనింద్రకొలను, చానమిల్లి గ్రామాల్లో క్లస్టర్ల వారీగా టీడీపీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఆగస్టు 21వ తేది వరకు ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలు ఉన్నాయని, ఒకే ఇంటి నెంబరుతో 30 నుంచి 40 ఓట్లు ఉన్నాయని, దొంగ ఓట్లు చేర్చడం జరిగిందన్నారు. కార్యకర్తలు నెల రోజులు జాగ్రత్తగా వాటిని పరిశీలించి తప్పులు వచ్చిన వాటిని అధికారులకు తెలియజేయాలన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 20వేల బోగస్ ఓట్లను చేర్చడం వల్లే టీడీపీ పరాజయం పొందిందన్నారు. కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు ముత్యాల స్వామి, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు ఆదిరెడ్డి రామచంద్రరావు, అడ్డాడ రఘు, పసుపులేటి సతీష్, సత్తినీడి నాని, సంబంగి రంగారావు, ఎండీ గఫార్ ఖాన్,



అంబళ్ళ విజయ భాస్కర్, అంబళ్ళ నాని, సారికి లెనిన్‌బాబు, దిగమర్తి విజయ్, గణసల ఆదినారాయణ, పత్తేపురం కొండరాజు, పత్తేపురం నెహ్రూ, పొట్నూరి సింహాచలం, ఉదిసేరామ్మూర్తి, కందులపాటి వెంకట్రావు, పాపోలు మురళీ, సంకు శ్రీను, వేముల బాలశంకర్, బొబ్బిలి వెంకటస్వామి, బొబ్బిలి రాంబాబు, యర్రంశెట్టి కృష్ణ, పాపోలు నాగేశ్వరరావు, పుప్పాల కరుణాకర్, ఓగిరాల బాబూరావు, మంగమూరి రవికుమార్, కాకులపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి

మొగల్తూరు జూలై 18 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అర్హులు అయినా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నీ ముఖ్యమంత్రి ధేయ్యం అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ అన్నారు మంగళవారం మండలంలోని రామన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధి ఒకటోవ సచివాలయం లో కాళీపట్నం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్ని మాట్లాడారు పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా అర్హులైన ప్రతి లబ్ది దారుణానికి అందే విధంగా ముఖ్యమంత్రి వాలంట్రీల ద్వారా పథకాలను నేరుగా అందిస్తున్నాం అన్నారు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయం అన్నారు అనంతరం ప్రభుత్వ ఆఫీసుల్లో అవసరం పడే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల జారీతో పాటు సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారు ఒక్కరూ మిగిలి పోకూడదన్న లక్ష్యంగా ప్రభుత్వమే వలంటీర్ల ద్వారా ఇంటింటా జల్లెడపడుతూ సర్వే నిర్వహించి, వారికి సంబంధించిన వినతుల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అని ఆయన అన్నారు. కాళీపట్నం ఈస్ట్ గ్రామానికి సంభందించి 330, రామన్నపాలె%శీ% గ్రామానికి సంభందించి 1042 జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచిత ధ్రువపత్రాలు అందజేస్తున్నమని, గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం నిర్వహించలేదన్నారు. దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పుట్టిన బిడ్డ నుండి వ్యక్తి మరణం తరువాత కూడా ప్రభుత్వం నుండి ధృవీకరణ పత్రం అవసరమని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వివిధ సమయాలలో ముఖ్యమైన ధ్రువపత్రాలు కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి ప్రజలు ఇబ్బందులు పడి సమయాన్నీ వృదా చేసుకోకుండా, ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి 11 రకాల ప్రభుత్వ ధ్రువపత్రాలు





అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. సుమారు 550 సేవలు ఈ సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్నాయని, భవిషత్తు రోజులలో రిజిస్ట్రేషన్ సేవలు, ట్రైన్, బస్సు టికెట్స్ సేవలు కూడా ఇక్కడే లభిస్తాయని ఆయన తెలిపారు. పథకాలు ప్రవేశ పెట్టడమే కాకుండా వాటి అమలు పై గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రత్యేక శ్రద్ధ ముఖ్యమంత్రి చూపిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఆయన కోరారు. ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకున్న మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన పిప్పళ్ళ భారతి వెంకటలక్ష్మి సీఎం సహాయనిది నుండి మంజూరైన 90000 రూ విలువైన చెక్కును రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు స్వయంగా లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డ్వామా ఏపీడి విజయ కుమారి, తహసిల్దార్ అనిత, ఎంపీడీఓ బి బాబ్జీ రాజు, డిప్యూటీ తహసిల్దార్ జి నరేష్ కుమార్, ఈవోపీఆర్డి నవీన్ కుమార్, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీలు ఐతం ధనలక్ష్మి, ఆకన దుర్గా దొరబాబు, ఆనంద సుబ్రహ్మణ్యం, కర్రీ ఏసు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల రక్ష జగనన్న సురక్ష- శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలేజా

లింగపాలెం ప్రభాతవార్త జూలై 18... రాష్ట్రంలో జగన్ అన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజల రక్షగా నిలుస్తుందని... అర్హులైన ప్రతి ఒక్కరికి100 శాతం సంక్షేమం అందుతుందని ఎమ్మెల్యే ఎలిజా తెలిపారు మంగళవారం మండల కేంద్రమైన లింగపాలెం సచివాలయం లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ధ్రువీకరణ పత్రాల కోసం ఒక్క రూపాయి ఖర్చు లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రజలకు అవసరమైన ధ్రువ పత్రాలను ఇంటి వద్దకే వెళ్లి అడిగి తెలుసుకుని అందిస్తున్నామని నిరంతర ప్రక్రియగా 550 రకాల సేవలను అందించడానికి సచివాలయలో అధికారులు అందుబాటులో ఉంటారన్నారు అలాగే ఒక ప్రభుత్వానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కు వ్యత్యాసన్ని గమనించాలన్నారు అర్హులైన ధ్రువపత్రాలను ఎలిజా చేతుల మీదుగా అందజేశారు వద్ద అందజేశారు ఈ కార్యక్రమంలో జగన్ శిక్ష ప్రత్యేక అధికారి గంగాధరరావు తాసిల్దార్ మురళి కృష్ణ మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు



సాయిబాబు తాంత్రిక సర్పంచ్ తగరం హేమలత ఎంపీటీసీ భీమిరెడ్డి స్వరూప మండల సచివాలయాల కన్వీనర్ అన్నపనేని శాంతారావు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా సురేష్ వైసిపి నాయకులు భీమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొత్త పరిషత్ శివాలయం కన్వీనర్ పొనగంటి గణేష్ పలు శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష ధ్యేయం

ఉండి . జులై 18. ప్రభాతవార్త : గ్రామాలలో ప్రజాసమస్యలు పరిష్కారమే ధ్యేయంగా జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అడబాల వెంకట అప్పారావు ,ఇంచార్జ్ తహసిల్దార్ వీరస్వామి నాయుడు అన్నారు . మండల పరిధిలోని వాంద్రం పెదపుల్లేరు గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు దాసరి వెంకటకృష్ణ ,కరణం పార్వతి సభకు అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమంలో వెంకట అప్పారావు వీరస్వామి నాయుడు మాట్లాడుతూ ప్రజా సంస్థల పరిష్కారానికి జగనన్న సురక్ష చక్కటి వేదిక అన్నారు . ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో నెలకొన్న అనేక సమస్యలను సత్వరం పరిష్కరించడం జరుగుతుందన్నారు . వివిధ రకాల ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు ,తో పాటుగా ఒకరోజులో పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు ,కౌలు రైతు కార్డులు ,ఉపాధి హామీ కార్డులు ,తాగునీటి సమస్య ప్రజలు అందించిన సమస్యలపై స్పందించి వాటి పరిష్కారాన్ని చదివి చేపట్టామన్నారు . ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు ఆంజనేయరాజు ,రావులమ్మ ,గ్రామ రెవెన్యూ అధికారులు,సచివాలయ కార్యదర్శి జివిటి నాయుడు ,డిజిటల్ అసిస్టెంట్లు ,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# చిరు వ్యాపారులకు వడ్డీలేని ఋణం వెన్నుదన్ను

భీమవరం జూలై 18 ప్రభాతవార్త :చిరు వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మంగళవారం జగనన్న తోడు వడ్డీ లేని రుణాలను, వరుసగా నాలుగో ఏడాది మొదటి విడత వడ్డీ రియంబర్స్ మెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి వర్చువల్ గా తిలకించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిరు వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి జగనన్న తోడు ఎంతో సహాయంగా ఉందన్నారు. ప్రభుత్వం జగనన్న తోడు ద్వారా చిరు వ్యాపారులకు ఆర్థిక భరోసా ఇచ్చే క్రమంలో అండగా నిలవడమే కాకుండా, సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ రియంబర్స్ మెంట్ నేరుగా జమచేయడం జరిగిందన్నారు. చిరువ్యాపారులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిరు వ్యాపారులు, సాంప్రదాయ చేతి వృత్తుల వారు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి వడ్డీ రియంబర్స్ మెంట్ పొందాలన్నారు. తొలి విడత లో అందించిన రూ.10 వేలను క్రమంగా పెంచుతూ నేడు 11 వేల నుంచి 13 వేల వరకు తీసుకోవడం



ద్వారా పేద కుటుంబాలు చెందిన వారు ఆర్థిక సాధికారికత దిశగా అడుగులు వేయడం స్ఫూర్తి కలిగిస్తోందని అన్నారు. అర్హులైన వారు వడ్డీ లేని రుణాలు దరఖాస్తు చేసుకోవాలంటే గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో వడ్డీ లేని రుణం పొందిన 22,604 మంది చిరు వ్యాపారుల ఖాతాల్లో నేడు వడ్డీ రియంబర్స్ మెంట్ క్రింద రూ. 51,46,271/– లు జమ చేయడం జరిగింది. అలాగే 7వ విడతలో 18 వేల 779 మందికి రూ. 20.23 కోట్లు రుణాలు పంపిణీ చేయడం సంతోషదాయకం అన్నారు. చివరిగా నమూనా చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి కె.కృష్ణవేణి, డిఆర్ డిఎ పి.డి ఎమ్ఎస్ఎస్ వేణుగోపాల్, డి.ఎల్ డి.ఓ కెసిహెచ్ అప్పారావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఎ. నాగేంద్ర ప్రసాద్, మెప్మా పిడి గ్రంధి పార్వతి, మెప్మా, డిఆర్డిఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో లబ్ధిదారులకు రుణాలు మంజూరు జాప్యం కూడదు

భీమవరంజూలై 18 ప్రభాతవార్త : టిడ్కో లబ్ధిదారులకు రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు మున్సిపల్ కమిషనర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులతో సమావేశమై టిడ్కో లబ్ధిదారులకు రుణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 75 శాతం నిర్మాణాలు పూర్తయిన వాటికి లోను రిలీజ్ చేయాలని కోరారు. ఇప్పటికే 80% రుణాలను మంజూరు చేయడం జరిగిందని, మిగతా 20% రుణాలు కూడా జులై 28 లోపుగా మంజూరు పూర్తి చేయాలని బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులు నుండి ఏమైనా డాక్యుమెంట్లు అవసరం అయితే సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని బ్యాంకర్లకు తెలిపారు. ఆగస్టు నాటికి లబ్ధిదారులకు గృహాలను అప్పగించేందుకు సిద్ధం చేయడం జరుగుచున్నదని తెలిపారు. తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లు టిడ్కో గృహాల సముదాయంలో ఎస్.టి.పి.ల నిర్మాణం వెంటనే చేపట్టాలని మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. అలాగే అవసరమైన చోట్ల హైమాస్ట్ హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు, పదాల తొలగింపు తదితర పనులను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి ఏ నాగేంద్రప్రసాద్, భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు మున్సిపల్ కమిషనర్లు కె.టి సుధాకర్, డా.ఎ.శామ్యూల్, బి.అర్.ఎస్ శేషాద్రి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

గణపవరం జూలై 18 ప్రభాతవార్త. : గణపవరం మండలం కేశవరం గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు సర్టిఫికెట్ లు పంపిణీ చేసిన ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ అర్హత వుండి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకొనేటట్లు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం నెల రోజుల పాటు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుంది అని అన్నారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్య మంత్రిగా చేసుకోవాలని అప్పుడే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరుతాయి అని చెప్పారు. నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# 195 మందికి వైద్య పరీక్షలు

గణపవరం జూలై 18 ప్రభాతవార్త: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 3 సచివాలయంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పి హెచ్ ఆర్ ఎస్ సంతోష్ నాయుడు, పి కిరణ్మయిలు 195 మంది రోగులకు వైద్య పరీక్షిలుచేసి మందులు ఉచితంగా ఇచ్చినట్లు డాక్టర్ తెలిపారు. డెంగ్యూ మాస ఉత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి జే విల్సన్ బాబు, నున్న పాప, ఏఎన్ఎం ప్రేమలీల, ఆరోగ్య కార్యకర్తలు ఎం ఎస్ యోహన్, ఏ కృష్ణ, జి శ్రీనివాస్, 104 సిబ్బంది సాల్మన్, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**..... గణపవరంలో ఫీవర్ సర్వే**

50 వ విడత ఫీవర్ సర్వే సందర్భముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గణపవరం పరిధిలోని అన్నీ సచివాలయంలో ఆశా కార్యకర్తలు వాలంటరీలు ఫీవర్ సర్వే చేస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పి హెచ్ ఆర్ ఎస్ సంతోష్ తెలియజేశారు ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గణపరమునకు మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి లక్ష్మణరావు ఫీవర్ సర్వేలో పాల్గొని సర్వే ఏ విధంగా జరుగుతున్నది అని ఇంటింట సర్వే చేస్తున్న ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలను ఫీల్డ్ లో అడిగి తెలుసుకున్నారు ఈ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై అవగాహన కలిగి వుండాలి జ్వరము వస్తే రక్త పరీక్ష చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జే విల్సన్ బాబు ఆరోగ్య కార్యకర్తలు నున్నా పాప ఆశా కార్యకర్తలు ఏఎన్ఎమ్స్ పాల్గొనినారు



# అటవీ ఉన్నతాధికారిగా ఆశాకిరణ్

భీమవరం జూలై 18 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారిగా డి. ఆశ కిరణ్ నియామకం. మంగళవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి డి. ఆశ కిరణ్ మర్యాదపూర్వక కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంలో భీమవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జె శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు వున్నారు. వీరు చిత్తూరు జిల్లా పీలేరు డి.ఎఫ్.ఓగా పనిచేస్తూ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారిగా పదోన్నతిపై పశ్చిమగోదావరి జిల్లా భీమవరం అటవీ శాఖ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలను స్వీకరించారు.



## జగనన్న ప్రభుత్వం దేశానికే ఆదర్శం : జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ
### -సంక్షేమ పథకాలలో మహిళలకు ప్రాధాన్యత :



ప్రభాతవార్త–ఏలూరు : సమాజంలో మహిళలకు గుర్తింపు ఉండేలా ఎన్నో పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ చెప్పారు. ఏలూరులో మంగళవారం జరిగిన జగనన్న తోడు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పాత్రికేయులతో జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మహిళలు సమాజంలో గౌరవంగా జీవించేందుకు ఒక గుర్తింపు ఉండేలా ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమానికి విన్నూత్నమైన రీతిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, వాటిని మహిళల పేరు మీదే మంజూరు చేస్తున్నారన్నారు. ప్రతి మహిళకు లబ్ధి చేకూరే విధంగా అమ్మ ఒడి, ఆసరా, చేయూత, జగనన్న తోడు, ఈబీసీ, కాపు నేస్తం వంటి ఎన్నో పథకాలను మహిళల పేరిటే అమలు చేస్తుందన్నారు. దేశంలోనే అత్యధికంగా వడ్డీ లేని రుణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతీ పేద కుటుంబం జీవన ప్రమాణాల స్థాయి మెరుగుపడిందన్నారు. నిరుపేదలైన చిరు వ్యాపారులు హస్త కళాకారులు సాంప్రదాయ చేతివృత్తుల వారిని వారి కాళ్ళ మీద వారిని నిలబెడుతూ ఒక్కొక్కరికి ఏటా రూ.10,000 సున్నా వడ్డీకే రుణం అందిస్తూ జగనన్న తోడు కార్యక్రమం చిరు వ్యాపారులకు ఉపాధికి ఊతనంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో జగనన్న తోడు ఏడో విడతలో 5.10 లక్షల మంది చిరు వ్యాపారులకు 549.70 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు, రూ. 11.03 కోట్ల వడ్డీ రీయంబర్స్మెంట్ కలిపి మొత్తం రూ 560.73 కోట్లను అందిస్తున్నారన్నారు. సకాలంలో రుణాలు చెల్లించిన వారికి వారి తరపున వడ్డీని జగనన్న ప్రభుత్వమే భరిస్తుందన్నారు. తాము గడపగడపకు కార్యక్రమంలో పాల్గొనే సమయంలో చిరు వ్యాపారాలు చేసుకునే ఎంతోమంది చిరువ్యాపారులు జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి ఎంతో గొప్పగా చెబుతున్నారని ఆమె చెప్పారు.

# సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి -జేసీ



తణుకు, అత్తిలి ప్రభాత వార్త: సచివాలయాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సంతృప్తి కరమైన సేవలు అందించాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి అన్నారు. తణుకు పురపాలక సంఘం పరిధిలో ఆరవ వార్డు సచివాలయాన్ని జిల్లా జాయింటు కలెక్టరు అకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించా లని, సచివాలయ సిబ్బంది సమన్వ యంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. వార్డు సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, సంక్షేమ పథకాల క్యాలెండరు, తదితర రిజిస్టర్లును అయన పరిశీలించారు. సంబంధిత అర్హుల జాబితాను ప్రతినెల సచి వాలయంలో అందరికీ కనబడేలా ప్రదర్శించాలన్నారు. ప్రజలకు సేవలను ఇంటి వద్దనే అందించేందుకు సచివాలయ వ్యవస్థ ఎంతో కీలకమని, ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు. సచివాల యంలో ఆలస్యం లేకుండా ప్రజలకు పౌరసేవలు అందాలని, అవి కూడా ప్రజలు సంతృప్తి చెందే విధంగా నిర్దిష్ట సమయంలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సచివాలయ వ్యవస్థ ప్రజలు మెచ్చే విధంగా పని చేయాలని, ఎక్కడా ఎటువంటి పిర్యాదులు రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

**అంగనవాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ.**

తణుకు పురపాలక సంఘం పరిధిలో 8వ వార్డు ఇంద్రాయన్న నగర్ లో అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా జాయింటు కలెక్టరు అస్మిక తనిఖీ చేశారు. చిన్నారులు ఎంత మంది రావాలి, ఈ రోజు ఎంత మంది వచ్చారని ఆయన అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం చిన్నారులకు పౌష్టికాహారం తదితర వాటిని అందజేస్తున్నారా అని జాయింటు కలెక్టరు ఆరా తీశారు. చిన్నారులకు వండిన పదార్థాలను జాయింటు కలెక్టరు రుచి చూశారు. చిన్నారులకు పంపిణీ చేసే స్టాకు రిజిస్టర్లను, స్టాకును ఆయన పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి పిర్యాదు రాకుండా చిన్నారులను స్వంత బిడ్డల్లాగా చూసుకుని విద్యాబుద్దులు నేర్పించాలని జిల్లా జాయింటు కలెక్టరు అన్నారు.

**దేవాలయ భూములు పరిశీలన.:**

తణుకు పురపాలక పరిధిలో ఉమెన్స్ కాలేజీ దగ్గరలో 15 ఎకరాల దేవాలయ భూములను జిల్లా జాయింటు కలెక్టరు పరిశీలించారు. పర్యాటక రంగం అభివృద్ధికి మూడు ఎకరాలు భూమిని పరిశీలన చేశారు. ఇందుకు సంబంధించిన మ్యాపులను,పూర్తి వివరాలను అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట తహశీల్దారు పియన్ డి.ప్రసాదు, సంబంధిత అధికారులు, మండల సర్వేయరు, సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోండి : సిఐ శివాజీకి కలెక్టర్ సూచన



ప్రభాతవార్త–ఏలూరు : శాంతిభద్రతల పటిష్ట చర్యలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ త్రీ టౌన్ సీఐ కోమాకుల శివాజీకి సూచించారు. మచిలీపట్నంలో డిసిఆర్బి మరియు ఎస్బి రేంజ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తూ బదిలీపై ఏలూరు త్రీ టౌన్ సిఐగా గత రెండు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించిన కోమాకుల శివాజీ మంగళవారం ఏలూరు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. శివాజీ గతంలో ఏలూరులో సిసిఎస్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పోలీస్ స్టేషన్లో ఎస్సైగా కూడా పనిచేశారు.

## పురందరేశ్వరి కి అభినందనలు



ఆగిరిపల్లి జూలై 18 ప్రభాతవార్త : బిజెపి రాష్ట్రపార్టీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి ని రాష్ట్రపార్టీకార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు త్వరలో జిల్లాలో పర్యటించనున్నానని ఆ సమయంలో తప్పకుండా నూజివీడు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మండల అధ్యక్షులు కొవ్వలి బాబురావు, నూజివీడు మండల బిజెపి అధ్యక్షుడు గోగినేని శ్రీనివాస కుమార్ అప్పారావు, నాయకులు లావు కుటుంబరావు చౌదరి, అనుమాల నాగేశ్వరరావు లు పాల్గొని ఆమెకు సన్మానం చేశారు.

## ప్రధానోపాధ్యాయులకు లీడర్షిప్ పై వర్క్ షాప్

ఆగిరిపల్లి జూలై 18 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండలం తోటపల్లి లోని హీల్ స్కూల్ లో స్టాల్ ప్రోగ్రాంలో భాగంగా ఏలూరు కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు లీడర్షిప్ లక్షణాలపై మంగళవారం నుండి ఆదివారం వరకు వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. మంగళవారం ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి శ్యామసుందర్రావు వర్క్ షాపు సెంటర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కే సర్వేశ్వరరావు, కె.ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ అడివి



కైకలూరు జులై 18 (ప్రభాతవార్త) ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరైన నిధులతో మండలంలోని దొడ్డిపట్ల గ్రామంలో పలు రోడ్డులకు ఎంపిపి అడవి కృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు ఆదేశాల మేరకు పలు సిసి రోడ్లు కు శంకుస్థాపన చేసామన్నారు. అదేవిధంగా గ్రామాల్లో తగిన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకువాడ బలరామరాజు, ఎంపీటీసి కరణంశ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బత్రాజు శివాజి తదితరులు పాల్గొన్నారు.

## అత్తిలి టీడీపీ కార్యాలయం వద్ద అన్నదానం

అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద కొనసాగుతున్న అన్న కాంటీన్ 308 వ రోజుకు చేరుకుంది. బల్లిపాడు గ్రామానికి చెందిన కాళ్ళ రాంబాబు మనుమడు కాళ్ళ కార్తికేయ రేయాన్ష్ పుట్టినరోజు సందర్భంగాపేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలిశెట్టి చంటి,ఆనాల ఆధినారాయణరావు,ఆల్తి సత్యనారాయణ, పోలిశెట్టి రంగారావు,షేక్ మస్తాన్,చేకూరి రవి, మేడపాటి కృష్ణకుమారి, పూతినిడి శ్రీనివాస్,మన్యం దానయ్య,కాసా వీరభద్రుదు,ఆకుల మహేష్, గారపాటి బాబ్జి,తలారి భద్రరావు,కాళ్ళ గోవిందు,కాళ్ళ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ ఏ ల ఉద్యమ కార్యాచరణ 20 నుండి

అత్తిలి – ప్రభాత వార్త :పశ్చిమ గోదావరి జిల్లా జిల్లా అధ్యక్షుడు బుంగా గణేష్ రావు పిలుపు మేరకు అత్తిలి మండల వీఆర్ఏలు అందరూ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు జులై 20 నుండి చేపట్టే ఉద్యమ కార్యాచరణలో పాల్గొనాలని మండల అధ్యక్షులు లంకపల్లి శ్రీకాంత్ కోరారు. భీమవరం డివిజన్ అధ్యక్షుడు బి వి ఏవి పండు , మండల వైస్ ప్రెసిడెంట్ రాపాక యేసు రత్నం, లక్ష్మి దుర్గ, రాఘవులు, సూర్య నారాయణ, నతానేలు వీఆర్ఏలు . పాల్గొన్నారు

# రైతాంగ సమస్యల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి దారుణం

**-చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయాలి**
**-పట్టిసీమ ద్వారా రైతులకు సాగు నీరు అందించాలి**
**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సమావేశం పిలుపు**




ప్రభాతవార్త–ఏలూరు : రైతాంగ సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ఏలూరు పవర్ పేటలోని అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. జిల్లాలోని రైతాంగ సమస్యలను చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు తక్షణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకంలో భూములు కోల్పోతున్న రైతాంగానికి న్యాయమైన పరిహారం అందించాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని కోరారు. ఖరీఫ్ సాగుకు సక్రమంగా సాగునీరు అందని ఈ పరిస్థితులలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా, గోదావరి డెల్టాల్లోని శివారు ప్రాంత భూములకు, జిల్లా మెట్ట ప్రాంత భూములకు సాగునీరు అందించాలని కోరారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ద్వారకాతిరుమల, దెందులూరు మండలాల్లోని రైతులకు సాగునీరు అందించాలన్నారు. ఆయిల్ పామ్ టన్ను గెలలకు రూ.18 వేలు ధర ప్రకటించి అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల పరిధిలో గెలలు ఏరివేత ఫలితంగా రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా ఫ్యాక్టరీల పరిధిలో ఆయిల్ పామ్ రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ఆధునికరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని కౌలు రైతులందరికీ పంట సాగు దారు హక్కు పత్రాలు అందించి వడ్డీ లేని పంట రుణాలు ఇవ్వాలన్నారు. రబీ ధాన్యం కొనుగోలు సందర్భంగా రైతులకు ఇవ్వాల్సిన హమాలీ చార్జీలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. రైతులకు వెంటనే హమాలీ చార్జీలు చెల్లించాలని కోరారు. రైతాంగ సమస్యలు పరిష్కారానికి ఈ నెల 22 నుండి 30 వరకు రైతు భరోసా కేంద్రాల వద్ద ధర్నాల నిర్వహించాలని సమావేశం నిర్ణయించిందని చెప్పారు. రైతాంగ సమస్యలపై జరుగుతున్న ఈ ఆందోళనల్లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు కట్టా భాస్కరరావు, బొడ్డు రాంబాబు, సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా కమిటీ సభ్యులు సున్నా వెంకటరావు, బొప్పూడి రాంబాబు, వాడవల్లి రామారావు, గుండపనేని సురేష్, సిహెచ్ శ్రీనివాసరావు వివిధ మండలాల నుంచి వచ్చిన రైతు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తా : ఎస్పీ ప్రశాంతి
### -జాహ్నవికి డిపిఓలో జేఏగా కారుణ్య నియామక పత్రం అందజేత

**ప్రభాతవార్త–ఏలూరు :** జిల్లాలోని పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి స్పష్టం చేశారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఉంటూ వివిధ కారణాలతో మృతి చెందిన సిబ్బంది కుటుంబీకులు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది అంకితభావంతో పనిచేసే మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మంగళవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఒక మహిళకు కారుణ్య నియామక పత్రాన్ని ఎస్పీ ప్రశాంతి చేతుల మీదుగా అందజేశారు. పోలీస్ శాఖలో ఏఆర్ ఎస్ఐగా (934) పనిచేస్తున్న లోయే నాగేశ్వరరావు విధి నిర్వహణలో మృతి చెందగా ఆయన కుమార్తె అయిన జాహ్నవి దుర్గకు ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా నియమక ఉత్తర్వులను ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ ఉద్యోగం పొందిన జాహ్నవి దుర్గ ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసి పోలీస్ శాఖకు పేరు తీసుకురావాలని ఏ పనినైనా చిత్తశుద్ధితో చేసి అధికారులకు మన్ననలు పొందాలని సూచించారు. అలాగే త్వరితగతిన ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని రాయితీలు అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.



అనంతరం హెూమ్ గార్డ్ (124) ఎన్అర్డి.ప్రసాద్ అనారోగ్య కారణాలతో ది 11.04.2022 వ తేదిన మృతిచెందగా ప్రసాద్ సతీమణి రాధా కుమారికి మంగళవారం జిల్లా ఎస్పీ ప్రశాంతి రూ.5 లక్షల 53 వేల 90 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి.భాస్కర రావు, ఆర్ఐ పవన్ కుమార్, హెూం గార్డ్ అర్ఎస్ఐ భాస్కర రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, డిసిఆర్బి ఎస్ఐ సాధిక్, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సాల్మన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్.సి.యమ్ చర్చి నిర్మాణానికి పూల రాజీ రూ 10 వేలు విరాళం

కైకలూరు జులై 18 (ప్రభాతవార్త) మండలంలోని రాచపట్నం (చింతలచెరువు) లో నిర్మిస్తున్న ఆర్.సి.యమ్ చర్చికి రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజీ) రూ 10 వేలు విరాళం సంఘపెద్దలకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, సదర్ల సువర్ణరాజు(సూరి), ఈదా వెంకటస్వామి,వరహపట్నం గ్రామ టిడిపి అధ్యక్షులు పళ్ళెం తాతారావు,పూల రవికుమార్,పూల రమేష్, రాచపట్నం గ్రామ టిడిపి మాజీ అధ్యక్షులు దత్తాడ రామకృష్ణ,అవినాష్ మరియు సంఘపెద్దలు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## అర్హులకు జనన, మరణ ధ్రువపత్రాలు ఇవ్వండి : కలెక్టర్ ప్రశాంతి


అత్తిలి – ప్రభాత వార్త : జగనన్న సురక్ష ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి జనన , మరణ ధ్రువ పత్రాలు అందించాలని జిల్లా కలెక్టర్ పి .ప్రశాంతి అన్నారు .అత్తిలి మండలం స్కినెరపురం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు .ఆధార్ లేనివారి కి వెంటనే నమోదు చేయించాలని , ఆధార్ పొంది పది సంవత్సరాలు పూర్తియిన వారి ఆధార్ ను నవీనీకరించాలని కోరారు .తాత్కాలికంగా వలస వెళ్లినవారికి సంక్షేమ పథకాలు అందినది లేనిది పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. దేవస్థానం భూమి పక్కన చెరువులు త్రవ్వటంవల్ల సాగుకు ఇబ్బంది కరంగా మారిందని ఒక రైతు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. విద్యుత్ సమస్య అధికంగా ఉందని పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలో డ్రైనేజ్ లను నిర్మించాలని కోరారు. పెన్షన్ కావాలని సదరం సర్టిఫికేట్ కావాలని కోరారు. అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు కోసం సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టినట్లు చెప్పారు.జెడ్పిటిసి అడ్డాల జానకి జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , మండల ప్రత్యేకాధికారి మురళి కృష్ణ, మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ ,అడ్డాల భాను లలిత మహాలక్ష్మి, పెన్మెత్స రామరాజు, తమ్మబత్తుల సత్యనారాయణ ,
అత్తిలి ఎంపిడిఓ వివి ఎస్ .రామారావు , ఎంపిటిసి కూరాకుల లక్ష్మి పాల్గొన్నారు .

బల్లిపాడులో .................................

బల్లిపాడులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం లో అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు , జెడ్పిటిసి జానకి , జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ , వైసీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ సర్పంచ్ బాలాజీ , ధనుమూరి తాతాజీ , తలారి శ్రీనివాస్ , తాసిల్దార్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు .లబ్ధి దారులకు ధ్రువీకరణ పత్రాలు అందచేశారు .

## చింతలపూడి స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మద్యం బాటిల్స్ స్వాధీనం.

లింగపాలెం ప్రభాకర్ జులై 18..... దాడులు స్టేషన్ పరిధిలో చింతలపూడి సెబ్ సిబ్బంది చింతలపూడి మండలం మరియు లింగపాలెం మండలాలలో దాడులు జరిపి, చింతలపూడి మండలము చింతలపూడి గ్రామం టి. నర్సాపురం రోడ్ లో తొమ్మంద్రు వెంకటేశ్వర రావు సన్ ఆఫ్ సీమోను అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 183 మద్యం బాటిల్స్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని ఇతనికి ఈ బాటిల్స్ రవాణాకి సహకరించిన టి. నర్సాపురం గ్రామానికీ చెందిన నర్లపాటి ప్రసాద్ అనే వ్యక్తి మీద కూడా కేసు నమోదుచేయడం అయినది.మరియు లింగపాలెం మండలము వేములపల్లి గ్రామానికీ చెందిన దంపనబోయిన నరసింహారావు అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 10 లీటర్ల నాటు సారా ను స్వాదీనం చేసుకొని ఇతనికి చెందిన 300 లీటర్ల బెల్లపు వూట ను నేరస్తలం నందు ధ్వంసం చేయడం అయినది. ఈ దాడులలో చింతలపూడి సెబ్ ఇన్స్పెక్టర్ సుంకర సాయి స్వరూప్ గారి ఆధ్వర్యంలో దుర్గా ప్రసాద్, బాలాజీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## పిజి సెట్ పరీక్షలలో ఎస్కెఎస్డీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

తణుకు , ప్రభాత వార్త : తణుకు ఎస్కెఎస్డీ మహిళా కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఎపి పిజి సెట్ పరీక్షలలో 100 లోపు ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ తెలిపారు . ఈ .సమన్విత ఇంగ్లీష్ లో 15 వ ర్యాంకు ఎం .లక్ష్మి సువర్ణ గణితంలో 27 వ ర్యాంకు , స్టాటిస్టిక్స్ లో ఎన్ .సుభాషిణి 36 ర్యాంకు ఆర్ .నేహా మాధురి 78 వ ర్యాంకు ఆర్ .గాయత్రీ సాత్విక 80 వ ర్యాంకు ఎన్. నవ్యశ్రీ 91 వ ర్యాంకు కేవిఎల్ ఎన్ డి ప్రశాంతి 97 వ ర్యాంకు సాధించారు . సైకాలజీలో ఎం .అలేఖ్య 93 వ ర్యాంకు పొందింది. విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి వైస్ ప్రిన్సిపాల్ యూ .లక్ష్మి సుందరి భాయ్ తదితరులు అభినందించారు.

## గ్రామ గ్రామాన దిశ ప్రొటెక్షన్ : రాష్ట్ర కోశాధికారి కొల్ల విజయలక్ష్మి

తాడేపల్లిగూడెం,జూలై18,ప్రభాతవార్త : మహిళల సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర కోశాధికారి కొల్ల విజయలక్ష్మి వెల్లడించారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం వెంకట్రావుపాలెం గ్రామంలో దిశ సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం మహిళలే సభ్యులుగా గ్రామ గ్రామాన దిశ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యల పరిష్కారానికి దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. మహిళల సమస్యలను మహిళలే పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. దిశ ప్రొటెక్షన్ ద్వారా మహిళల సమస్యల పరిష్కారానికి తమకు సహాయ సహకారాలు అందిస్తున్న స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ కు ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపాలెం గ్రామ సర్పంచ్, నవాబ్ పాలెం కమిటీ వైజయంతి, దిశ ప్రొటెక్షన్ సభ్యులు పాల్గన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు.

# ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు: వైసీపీ కన్వీనర్ పీవీఎల్ నరసింహారాజు

కాళ్ల జూలై 18 (ప్రభాతవార్త) జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే ప్రజలు,రైతులకు అవసరమయ్యే పత్రాలన్నీ అందుబాటులోకి వస్తున్నాయని డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు తెలిపారు. మండలంలోని ఏలూరుపాడు, బోండాడ పేటల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సంక్షేమ పథకాలు అందించాలని ఆలోచనతో వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. వాలంటీర్స్ ద్వారా గత ప్రభుత్వ హయాంలో లాగా కాకుండా లబ్ధిదారుల చెంతకే వెళ్లి ఒకటో తేదీన పెన్షన్ అందిస్తున్నారన్నారు. టిడిపి పాలనలో పింఛన్ లు పొందాలంటే కార్యాలయాలు చుట్టు తిరిగిల్సి వచ్చేదన్నారు .నిస్వార్థంగా సేవలందిస్తున్న వాలెంటీర్ వ్యవస్థ పై జనసేన వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ దుర్మార్గంగా మాట్లాడటం దారుణమని దుయ్యబట్టారు. వాలంటీర్ పనితీరును సమావేశంలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంత గొప్ప పరిపాలన గతంలో ఏ నాయకుడు చేయలేదని కితాబులు ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందించడంలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఏ సంక్షేమ పథకమైన మహిళల పేర ఇస్తే ఆకుటుంబం ఆర్థికంగా ముందుకు వెళుతుందనే ఆలోచనతో ఎన్నో సంక్షేమ పథకాలు మహిళ ఖాతాలకు అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్ర రాష్ట్రం ప్రతి ఇంటికి సంక్షేమం అందిస్తున్నారన్నారు. నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారని చెప్పారు.ఏ విద్యార్థి ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆగకూడదని ఆలోచన బృహత్తర సంక్షేమ పథకం విద్యార్థుల తల్లుల పేరా అందిస్తున్నారని స్పష్టం చేశారు.అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రతిపక్షాలు మాత్రం చూసి ఓర్వలేకపోతున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అర్హత ప్రామాణికమని అర్హత ఉంటే ఏ సంక్షేమ పథకం ఆగదన్నారు.

